RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



07 ఫిబ్రవరి 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:212

# ఏకగ్రీవాలకు ప్రాధన్యం ఇవ్వండి - సీఎం రేవంత్

హైదరాబాద్, ఫిబ్రవరి 6, స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ పక్కా వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం అయ్యారు. కులగణనతో పాటు పలు పథకాలు అమలు చేస్తున్నందున అన్నింటినీ ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. రెండు వారాల్లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున అందులో ప్రజల్లోనే.. గ్రామాల్లో ఉండాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధికం ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి సూచించారు.గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ఉంటే సీసీరోడ్లు, ఆలయాలు , ఇతర పనులకు సంబంధించి నిధుల కోసం సంబంధిత మంత్రుల్ని కలవాలని సూచించారు. కులగణన చట్టబద్దం అయినా అవకపోయినా. నియోజకవర్గ స్థాయిలో నలభై రెండు శాతం పదవులు బీసీలకు కేటాయించేలా బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో కలిసి పని చేయాలని.. సమన్వయం తెచ్చుకోవాలని సూచించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణను ఆయా వర్గాల్లో విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఓ భారీ బహిరంగసభను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తున్నాయి. కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అనుకున్నారు. అయితే రాజ్యాంగపరమైన చిక్కులు ఉండటం వల్ల కులగణన ఆధారంగా రిజర్వేషన్ల చట్టం చేయడం సాధ్యం కాదు. అందుకే రేవంత్ రెడ్డి రాజకీయంగా రిజర్వేషన్లు ఇద్దామని సవాల్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర పార్టీలు ఇంకా స్పందించలేదు. ఖచ్చితంగా రిజర్వేషన్లు ఇస్తామన్నారు కాబట్టి చట్టబద్దంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ కూడా పూర్తి చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చేయడంతో.. ఇక వర్గీకరణ ఆధారంగా ఉద్యోగ ప్రకటనలిస్తామని ప్రభుత్వం చెబుతోంది. మొత్తం గా స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించేలా అటు కుల సమీకరణాలు.ఇటు రాజకీయ సమీకరణాలను కూడా చూసుకుని రేవంత్ రెడ్డి రంగంలోకి దిగుతున్నారు. అసంతృప్తి ఉన్న ఎమ్మెల్యేలను కూడా బహిరంగంగా మాట్లాడకుండా ట్యూన్ చేసుకుంటున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన వారంతా పూర్తిగా ఎన్నికల మూడ్ లోనే ఉండనున్నారు. ఈ నెలలోనే ప్రాదేశిక, స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేసే అవకాశం ఉంది.



పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశమైంది. సీఎం, ఎమ్మెల్యేల ముఖాముఖిగా జరుగుతోన్న ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీప దాస్‌మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ భేటీలో పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రాబోయే ఎన్నికల్లో కార్యాచరణపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ అంతర్గత వ్యవహారాలతో పాటు బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపైనా చర్చిస్తున్నారు.ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేస్తున్నారు. బడ్జెట్ ప్రాధాన్యాలు, పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపైనా కూడా చర్చ జరగనుంది. ఎస్సీ వర్గీకరణ అమలు, స్థానిక సంస్థల్లో 42శాతం సీట్లు ఇస్తామనే హామీపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై సీఎం సహా పార్టీ పెద్దలు దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది.రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సమావేశాలు పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ సభలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇప్పటికే వీటిపై ఫిబ్రవరి 1న సీఎం, పలువురు మంత్రులతో సమావేశమై అనేక అంశాలపై చర్చించారు.మధ్య కాలంలో కొందరు ఎమ్మెల్యేలు మంత్రుల శైలి చర్చనీయాంశమవుతోంది. నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాల్సిన సమస్యలు బయటికి రావడం నష్టం చేకూరుస్తుందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ పరిణామాలతో అందరినీ ఏకతాటిపైకి తెచ్చేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా సమావేశం అయ్యారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. జిల్లాల వారీగా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రులతో మాట్లాడి సమన్వయం పెరిగేలా సీఎం దిశానిర్దేశం చేస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలు సైతం తాజా సీఎల్పీ సమావేశానికి హాజరు కావాలని అధికారులు ఆహ్వానం పంపారు. అయినప్పటికీ వారు చివరి నిమిషంలోనూ భేటీకి హాజరు కాలేదు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఇంకా విచారణలోనే ఉండడంతోనే వారు గైర్హాజరైనట్టు తెలుస్తోంది. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. ఇది అత్యంత కీలకమైన శాసనసభాపక్ష సమావేశమని చెప్పారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై సీఎం కీలక సూచనలు చేస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యేలకే బాధ్యతలు ఇచ్చారని చెప్పారు.


### ఢిల్లీకి వెళ్లనున్న సీఎం

సీఎల్పీ మీటింగ్ తర్వాత సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీకి వెళ్లారు. వీరితో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెళ్లనున్నారు. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో సమావేశంకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ, కులగణనపై అధిష్టానానికి వివరించనున్నారు. వీటితోపాటు కాంగ్రెస్ ప్లాన్ చేసిన రెండు భారీ సభలకు ఆయన్ని ఆహ్వానించనున్నట్టు సమాచారం. బీసీ జనసభ, ఎస్సీ జనసభ అనే పేర్లతో ఈ 2 భేటీలను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇకపోతే 2 రోజులపాటు ఢిల్లీలోనే ఉండనున్న సీఎం.. పలు కీలక అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## ప్రజల కళ్లకు గంతలు కట్టి తమ అధికారాన్ని కాపాడుకున్నారు

### బుజ్జగింపు రాజకీయాలకే కాంగ్రెస్ నాయకులు ప్రాధాన్యం ఇచ్చారు

### కాంగ్రెస్ పై మండిపడ్డ ప్రధాని మోడీ




హైదరాబాద్ ఫిబ్రవరి 6సుదీర్ఘ కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్.. ప్రజల కళ్లకు గంతలు కట్టి తమ అధికారాన్ని కాపాడుకున్నారని ప్రధాని మోడీ అన్నారు. ఆ కాలంలో మరో విధానం గురించి ఆలోచించిన పరిస్థితి లేదని.. బుజ్జగింపు రాజకీయాలకే కాంగ్రెస్ నాయకులు ప్రాధాన్యం ఇచ్చారని మండిపడ్డారు. గురువారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా రాజ్యసభలో ప్రధాని ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్‌లో కాంగ్రెస్‌కు ఇబ్బంది ఏంటో అర్థంకావడం లేదన్నారు. దేశ ప్రజలందరికి సేవ చేసేందుకు మనం ఇక్కడున్నామని.. కానీ, ఫ్యామిలీ ఫస్ట్ అన్నదే కాంగ్రెస్ విధానమని.. నేషన్ ఫస్ట్ అనేది మా విధానమని చెప్పారు."మూడోసారి దేశ ప్రజలు మాకు అవకాశం ఇచ్చారు. ఇంతపెద్ద దేశంలో మాకు మూడోసారి అవకశం దక్కిందంటే మా అభివృద్ధిని ప్రజలు అర్థం చేసుకున్నారు. మా డెవలప్‌మెంట్ మోడల్‌ను సమర్థించారు. మా హయాంలో సమయమంతా దేశ ప్రజల ప్రగతి కోసం వినియోగిస్తున్నాం.కేవలం అర్హులకే లబ్ధి చేకూరేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాం. పదేళ్లలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మార్పును గమనిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు. మేం వచ్చాక ఓబీసీల డిమాండ్‌ను నెరవేర్చాం. దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నాం. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం. ట్రాన్స్‌జండర్స్ గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నాం" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సద్గురు జగ్గీ వాసుదేవ్

## ఏకకాలంలో రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

**సర్పంచులకు పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి**

**లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్ : రైతు భరోసా నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏకకాలంలో రైతు భరోసా నిధులు అన్నిటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సర్పంచులకు పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురువారం రోజున పలువురు తాజా మాజీ సర్పంచులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రైతాంగం పడుతున్న కష్టాలపై, పెండింగ్ బిల్లులు విడుదల కాక పడుతున్న ఇబ్బందుల గురించి కవిత దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... రైతు భరోసా విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తుందని ధ్వజమెత్తారు. కెసిఆర్ హయాంలో రైతుబంధు నిధులు టంగుటంగు మని రైతుల ఖాతాలో పడేవని, కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం దశలవారీగా నామమాత్రపు నిధులను మాత్రమే విడుదల చేస్తూ రైతులను ఇబ్బందులపాలు చేస్తుందని విమర్శించారు. రైతులు పంట వేసి చాలా కాలం అవుతున్నప్పటికీ ఇంకా పూర్తిస్థాయి నిధులు విడుదల చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది రైతులకు ద్రోహం చేయడమేనని స్పష్టం చేశారు. రైతులను మోసం చేయాలని ప్రయత్నం చేస్తే తాము రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇక సర్పంచులకు పెండింగ్ బిల్లులపై స్పందిస్తూ... సర్పంచుల పదవీకాలం పూర్తయి ఏడాది అయినా ఇంకా నిధులు విడుదల చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తున్నదని మండిపడ్డారు. ప్రజలకు సేవ చేసిన గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే సర్పంచులకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఎడ్‌సెట్ షెడ్యూల్ విడుదల.. జూన్ 1న ఈ పరీక్ష

హైదరాబాద్ ఫెబ్రవరి 6 : తెలంగాణ ఎడ్‌సెట్ షెడ్యూల్ విడుదల అయ్యింది. గురువారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఎడ్?సెట్ షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 10న ఎడ్‌సెట్ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది.ఇక, మార్చి 12 నుంచి మే 13వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి ఎడ్‌సెట్ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపింది. జూన్ 1న ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో ఎడ్‌సెట్ పరీక్ష జరగనున్నట్లు ఉన్నత విద్యా మండలి తెలిపింది.

పీఈ సెట్ షెడ్యూల్:

ఎడ్‌సెట్ షెడ్యూల్ తోపాటు పీఈ సెట్ షెడ్యూల్ కూడా విడుదల చేసింది రాష్ట్ర ఉన్నత విద్యా మండలి. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనుంది. మార్చి 15 నుంచి మే 24 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపింది. లేట్ ఫీజుతో మే 30 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. జూన్ 11 నుంచి 14 వరకు పీఈ సెట్ పరీక్షలు జరగనున్నాయి.

**తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా**

**కీలక నిర్ణయాలు తీసుకున్న ఫిల్మ్ చాంబర్**

వార్తా 2 లో

ప్రజాబలం

07 ఫిబ్రవరి 2025 శుక్రవారం

# సామాజిక న్యాయానికి ముందడుగు

భారత దేశం అనాదిగా నిచ్చెనమెట్ల కులవ్యవస్థలో కూరుకుపోయినది. ఇందులో షెడ్యూల్డ్ కులాలను అట్టడుగు స్థాయిలో ఉంచారు. వీరంతా వేల సంవత్సరాలనుంచి సామాజిక హక్కులు నిరాకరించబడి అస్పృశ్యత, అంటరానితనాన్ని అనుభవించారు. వీరి ఉన్నతకై డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆనాడు రాజ్యాంగంలో15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. షెడ్యూల్డ్ కులాల్లో (ఎస్సి)59 ఉపకులాలు ఉన్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న కులాలు మాదిగ, మాలలు. వీరిలో జనాభాపరంగా అత్యధికంగా ఉండి వెనుకబడ్డ కులం మాదిగ వర్గం. మాదిగ కులాన్ని వివిధ రాష్ట్రాల్లో పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మాలలతో పోలిస్తే మాదిగ జనాభా అధికం. మెజారిటీ జనాభా గల మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే దీనికి కారణంగా చెప్పవచ్చు. ఈ విషయాన్నీ పలు కమిషన్లు కూడా చెప్పాయి. వీరి మధ్య అసమానతల నేపథ్యంలో మాల, మాదిగల మధ్య వైరుధ్యం పెరిగింది. మంద కృష్ణ మాదిగ, కొందరు మాదిగ మేధావుల నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో అనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్రరాజు కమిషన్ నియమించారు. ఈ కమిషన్ షెడ్యూల్డ్ కులాల్ని వెనకబాటుతనం ఆధారంగా ఎ, బి, సి, డిలుగా వర్గీకరణ చేయాలనీ సిఫార్సు చేసింది. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింపచేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 నుంచి అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సి ఉప వర్గీకరణను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో 2004లో కొట్టివేశారు. దీంతో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు.ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కి చెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళు దాటవేశారు. ఇటీవల స్టేట్ ఆఫ్ పంజాబ్ అండ్ అదర్స్ %జం% దేవీందర్ సింగ్ కేసులో గతంలోని తీర్పును పునః సమీక్షించి ఆగస్టు 1, 2024న ఎస్సి వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పునిచ్చింది. ఈ తీర్పు 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్సి కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయని చెప్పింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలు సేకరించి, వాటి ఆధారంగా ఉపవర్గీకరణ చేయాలనీ స్పష్టం చేసింది. వాస్తవంగా మాలలు ఎక్కువ ఆంధ్రలో ఉన్నారు. చారిత్రకంగా బ్రిటిష్ పరిపాలనలో ఉన్న ఆంధ్రలో వీరు విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచుకున్నారు. నైజాం పరిపాలనలో ఉన్న మాదిగలు మాత్రం చర్మకార వృత్తికే పరిమితమై వెనుకబడ్డారు. ఇప్పటికీ వీరు గ్రామాల్లో పారిశుద్ధ్య వృత్తిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మాదిగలు కన్నా తక్కువ ఉన్న మాలల రిజర్వేషన్‌లలో మెజారిటీ వాటాను కోరుకోవడం ఎంత వరకు సబబు? సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సైతం అసెంబ్లీలో వర్గీకరణను అమలు చేస్తామనీ ప్రకటించారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అధ్యయనం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని నియమించింది. ఈ కమిటీ వర్గీకరణ కోసం ఏకసభ్య కమిషన్‌ను నియమించాలని సూచించడంతో ఎస్సి వర్గీకరణపై సమగ్ర అధ్యయనం కోసం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఈ నివేదికను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. దీన్ని కేబినెట్ ఆమోదించడంతో అసెంబ్లీలో చర్చ జరిగింది. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సిలు 52.5 లక్షలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇందులో మాదిగలు 33 లక్షల కాగా, మాలలు 19 లక్షలు ఉన్నట్లు తెలుస్తుంది. కానీ వీరు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో వెనుకబడ్డారు. ప్రస్తుతం ఎస్సిలోని జనాభా ప్రాతిపదికన మాదిగలకు 10%, మాలలకు 4%, మిగతా ఉప కులాలకు ఒక శాతం కేటాయించాలని మాదిగ ఉపకులాలు ప్రతిపాదించాయి. ఎస్సి వర్గీకరణ కమిషన్ ఎస్సిలను మూడు గ్రూపులుగా విభజించారు. గ్రూపు -1 లో మొత్తం కులాలు 15 వీరికి రిజర్వేషన్ 1 శాతం, గ్రూపు- 2 లో మొత్తం కులాలు 18 వీరికి రిజర్వేషన్ 9 శాతం, గ్రూపు- 3 లో మొత్తం కులాలు 26 వీరికి రిజర్వేషన్ 5 శాతం కేటాయించారు. గ్రూపు -1 లో సంచార జాతులు, గ్రూపు- 2 లో మాదిగ ఉపకులాలు, గ్రూపు- 3 లో మాల ఉపకులాలు ఉన్నట్టు కమిషన్ తెలుస్తోంది. ఆ దిశగా వర్గీకరణను అమలు చేయడం ఆహ్వానించదగ్గ విషయం. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణతోనే దళితుల్లో సామాజిక న్యాయం సాధ్యం కాదు. దీన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి. అన్ని రంగాలలో వీరిని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఎస్సి వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా వీరికి ప్రాధాన్యం దక్కాలి. ప్రభుత్వ పథకాలలో, కార్పొరేషన్ లోన్లలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. జనాభా దామాషా, వెనుకబాటు ఆధారంగా జరుగుతున్న ఈ ఎస్సి వర్గీకరణను రాజకీయాల్లో కూడా దక్కాలి.అప్పుడే సామాజిక న్యాయం చేకూరుతుంది. ప్రైవేటీకరణ పేరుతో రిజర్వేషన్లకు రోజురోజుకు గండిపడుతుంది. ఈ క్రమంలో రిజర్వేషన్ ఈ ఉపయోగం కూడా తగ్గిపోతా వున్నది. ఈ క్రమంలో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఎస్సిలకు రిజర్వేషన్ శాతాన్ని కూడా పెంచాలి. అప్పుడే వారి సాధికారిక చర్యలు జరుగుతాయి. మరోవైపు వర్గీకరణ పోరుతో రాష్ట్రం లో మాల, మాదిగల మధ్య విమర్శలు కూడా తీవ్ర స్థాయికి చేరాయి. దీంతో ఈ రెండు కులాల మధ్య వైషమ్యాలు మరింత పెరిగిపోయాయి. రాజకీయ చైతన్యం కలిగి, రాజకీయాల్ని ప్రభావితం చేయగలిగే స్థాయిలో ఉన్న ఈ కులాలు విమర్శలు చేసుకోవడం ప్రమాదకరం.

# తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్న ఫిల్మ్ ఛాంబర్



ఫిబ్రవరి 6.. తెలుగు సినిమా పుట్టిన రోజుగా చేయాలని నిర్ణయించింది తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్. ఇకపై ప్రతి యేడాది ఈ రోజును తెలుగు సినిమా పుట్టిన రోజుగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం అందించే అవార్డులతో పాటు, ఛాంబర్ తరపు నుంచి వివిధ కేటగిరీల్లో అవార్డులు కూడా అందించాలనే నిర్ణయం జరిగింది. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలని నిర్ణయం జరిగింది. ఈ జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించింది ఫిల్మ్ ఛాంబర్. తొలి తెలుగు టాకీ సినిమాకు సంబంధించి వివరాలను ఎంతో రీసెర్చ్ చేసి భక్త ప్రహ్లాద గురించి తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ కృషిని గుర్తు చేసుకుంటూ.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్ ఆధ్వర్యంలో ఇదే వేదికపై ఆయన రచించిన 'మన సినిమా ఫస్ట్ రీల్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఇక తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా సీనియర్ రైటర్ పరుచూరు గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ..

"తెలుగు ఫిల్మ్ ఛాంబర్ తరపున తెలుగు సినిమా దినోత్సవం మొదటిసారి చేయడం జరుగుతుంది. అంతకు ముందు కొన్ని సంస్థలు చేశాయి. ఈయేడాది నుంచి ఛాంబర్ తరఫు నుంచి చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమా అనేది మా అందరికీ తల్లి లాంటిది. తెలుగు సినిమా ఛాంబర్ మదర్ బాడీ ఇక నుంచి ప్రతి సంవత్సరం చేయాలని డిసైడ్ చేశాం. మొదటి యేడాది కాబట్టి ఈ సారి నార్మల్ గా చేస్తున్నాం. నెక్స్ట్ ఇయర్ నుంచి గ్రాండ్ గా నిర్వహించబోతున్నాం. పాత తరం కళాకారులకు మరిన్ని సన్మానాలు చేస్తాం. సినిమా హిస్టరీ గురించి చెబితే.. సినిమా అనేది ఫస్ట్. బర్త్ ఆఫ్ సినిమా ముఖ్యం. చాలామంది ఎన్నో చరిత్రలు క్రియేట్ చేశారు. కానీ బర్త్ ఆఫ్ సినిమా అనేది ముఖ్యం. రాబోయే తరాలు కూడా ఇది గుర్తుంచుకోవాలి. జనాలు వస్తుంటారు పోతుంటారు. కానీ పుట్టుక అనేది చాలా ఇంపార్టెంట్. ప్రతి ఒక్కరూ ఇది గుర్తుంచుకోవాలి. ఇక ఈ రోజును గురించి పాతికేళ్ల పాటు రీసెర్చ్ చేసి మొదటి తెలుగు టాకీ సినిమా డేట్ ను ఖచ్చితంగా గుర్తించి ప్రపంచానికి తెలియజేసిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నాను " అన్నారు.

ఛాంబర్ సెక్రెటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ..

"ఇవాళ సినిమా పుట్టిన రోజు. ఫస్ట్ టాకీ ఫిల్మ్ భక్త ప్రహ్లాద. ఈచిత్రానికి హెచ్‌ఎమ్ రెడ్డి దర్శకుడు. ఈ చిత్రానికి ముందు వేరే వేరే డేట్ అనుకునేవాళ్లం. రెంటాల జయదేవ్ గారు పరిశీలించి ఈ రోజు అని చెప్పడంతో సెలబ్రేట్ చేసుకుంటున్నాం. భక్త ప్రహ్లాద కంటే ముందే కాళిదాసు అనే సినిమా 1931లో వచ్చింది. కాళిదాసు చిత్రంలో నాలుగు రీళ్లు తెలుగులోనే పాటలు, డైలాగులు ఉండి.. తెలుగు దర్శకుడు హెచ్‌ఎమ్ రెడ్డి దర్శకుడు.. తెలుగువాడైన గంగాధర్ హీరోగా నటించారు. తర్వాత మూడు రీళ్లు తమిళ్ లో ఉండటం కనిపిస్తుంది. ఈ కారణంగా కాళిదాసును తమిళ్ వాళ్లు వాళ్ల సినిమాగా చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవంగా కాళిదాసు మన తెలుగు సినిమా. ఫస్ట్ హిందీ టాకీ మూవీ ఆలం ఆరా లో మన ఎల్వీ ప్రసాద్ గారు నటించారు. తెలుగు ఫస్ట్ టాకీ భక్త ప్రహ్లాద, తెలుగు, తమిళ్ ఫస్ట్ టాకీ కాళిదాసు.. ఈ మూడు చిత్రాల్లోనూ ఎల్వీ ప్రసాద్ గారు నటించారు. ఆయన ఆ రోజుల్లో మూకీ నుంచి టాకీ వరకూ యాక్ట్ చేసి.. చాలా కష్టపడి.. ఏడు రోజులు భోజనం లేకుండా బ్రతికి ఈ రోజు ఇంత స్థాయికి వచ్చిన గొప్ప వ్యక్తి ఎల్వీ ప్రసాద్. ఆయనే ఎన్టీ రామారావుగారిని పరిచయం చేశారు. ఇవాళ ప్యాన్ ఇండియా అంటున్నాం. కానీ ఆ రోజుల్లో పాతాళ భైరవి ఎన్టీఆర్ నటించిన 6వ సినిమా. ఇది ఆ రోజుల్లోనే తెలుగు, తమిళ, హిందీ భాషల్లోనూ సూపర్ హిట్ అయ్యి ప్యాన్ ఇండియా సినిమా అనిపించుకుంది. మొదటి తరాల్లో సన్నగా ఉన్నవారికే అవకాశాలు అనుకున్నారు. కానీ తర్వాత ఎన్టీఆర్ లాంటి భారీ మనుషులు, నాగేశ్వరరావు లాంటి వ్యక్తులు వచ్చినప్పుడూ కొన్ని విమర్శలు వచ్చినా.. తర్వాత ఆ ఇద్దరూ తెలుగు సినిమాకు రెండు కళ్లుగా మారడం అనే చరిత్ర చూశాం. ఇక రాజకీయాల్లో ఎన్టీఆర్ సృష్టించిన చరిత్ర గొప్పదే. ఎలా చూసినా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమా గొప్పదనం వ్యాపించి ఉన్న విషయాన్ని మనం గర్వంగా చెప్పుకుందాం.. " అన్నారు.సీనియర్ నటులు, నిర్మాత మురళీ మోహన్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ఇవాళ సంతోషకరమైన దినం. ఎప్పటి నుంచో చేసుకోవాల్సిన పండగ. ఇప్పటికైనా నిర్వహిస్తున్నందుకు సంతోషం. మనమంతా ఇండస్ట్రీ మీద బ్రతుకుతున్నవాళ్లం. ఒకప్పుడు నాగేశ్వరరావుగారు ఒక మాట అన్నారు. మేం వచ్చినప్పుడు చాలా పెద్ద పోటీ ఉండేది. మాకు సంస్కృతం మాట్లాడటం రాదు.. అప్పుడు వాళు పాటలు కూడా పాడుకున్నారు. మాకు అవేవీ రాకున్నా.. ఎంతో హార్డ్ వర్క్ చేసి తర్వాత తరాలకు ఓ రోడ్ వేశాం. దానిపై మీరంతా హ్యాపీగా వెళుతున్నారు అన్నారు. అది నిజం. అలాంటి మహనీయులు చేసిన కృషే ఇది. మనం గర్వంగా చెప్పుకోదగ్గ వ్యక్తుల్లో ఎల్వీ ప్రసాద్ గారు ఆద్యుడు అని చెప్పాలి. ఆయనతో పాటు ఎందరున్నా.. ఎల్వీ ప్రసాద్ గారు హిందీ, బెంగాలీ చిత్రాల్లోనూ నటించి దర్శకుడుగానూ రాణించి సినిమా స్థాయిని పెంచారు. ఇవాళ రాజకీయ నాయకులకంటే సినిమా వాళ్లకే ప్రజల్లో ఆదరణ ఎక్కువ. రాజకీయ నాయకుడు పదవికాలం పూర్తయ్యాక ప్రజల్లో ఆదరణ ఉండదు. క్రీడాకారులకు కూడా ఆదరణ అంతంత మాత్రమే. సినీ నటులు మాత్రం ఎప్పుడు ప్రేక్షకుల హృదయాల్లో ఉంటారు. ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉంది. మద్రాసులో ఉన్నప్పుడు మేం సినిమా కులమని గర్వంగా చెప్పుకునేవాళ్లం. అలాంటి సినిమాకు సంబంధించి ప్రతి సంవత్సంర పండగ చేసుకోవాలి. ఇప్పటికైనా చేస్తున్నందుకు అందరినీ అభినందిస్తున్నాను. సినిమా పరిశ్రమలో అన్ని విభాగాల వాళ్లు సమన్వయం చేసుకుని నిర్వహిస్తే ఇంకా బావుంటుంది. తెలుగు సినిమాకు సంబంధించి భక్త ప్రహ్లాద ఫైనల్. ఫిబ్రవరి 6 అనే డేట్ బావుంది. మనమంతా సినిమా ప్రపంచంలో ఉన్నాం అని చెప్పుకోవడానికి గర్వపడాలి. ఎంతోమంది నిర్మాతల కృషి వల్లే మనమంతా ఈ స్థాయిలో ఉన్నాం. వచ్చే యేడాది ఈ పండగను గ్రాండ్ గా నిర్వహించుకుందాం.. " అన్నారు.

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ఒక మనిషి పుట్టిన రోజునే గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటారు. సిల్వర్ జూబ్లీ అని గోల్డెన్ జూబ్లీ అని. అలాంటిది ఒక పెద్ద పరిశ్రమ.. సినిమా పుట్టిన రోజు. మొట్టమొదటిసారిగా ఒక తెలుగు సినిమా థియేటర్ లో విడుదలైన రోజు. భక్త ప్రహ్లాద రిలీజ్ అయిన రోజు అంటే ఫిబ్రవరి 6న తెలుగు సినిమా పుట్టిన రోజుగా జరుపుకోవాలని నిర్ణయించడం గొప్ప విషయం. నాటి నుంచి నేటి వరకూ ఎందరో గొప్ప నటులు వచ్చారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇండస్ట్రీ రెండు కళ్లు అని చెప్పుకుంటాం. వీరిలాంటి ఎందరో మహా నటులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, గాయకులు.. మొత్తం 24 క్రాఫ్ట్ లో లెజెండ్స్ తో నిండిపోయింది. తెలుగు సినిమా ఇవాళ దశదిశలా వ్యాపించింది. తెలుగు సినిమా ఇప్పుడు ప్రపంచ సినిమా అయింది. అందుకు కారణం గొప్ప టెక్నీషియన్స్, దర్శకుల వల్లే అయింది. ఒకప్పుడు మనల్ని మదరాసీలు అనేవాళ్లు. అలాంటిది మన సినిమా వైపు యావత్ ప్రపంచ చూస్తోంది. ఈ ఖ్యాతిని పెంచడానికి ఎన్టీఆర్ కాలంనాటి నుంచి ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి. తెలుగు సినిమా ఈ వందేళ్లో రంజింప చేయడమే కాదు.. ఆలోచింప చేయడంతో పాటు చైతన్యం తీసుకు వచ్చే ప్రయత్నమూ చేసింది. సమాజం మార్పు సినిమా వల్ల తెలుస్తుంది. ఇలాంటి ఎన్నో గొప్ప అంశాలతో ముడిపడి ఉన్న తెలుగు సినిమా పుట్టిన రోజును అన్ని సంఘాలూ కలిసి గ్రాండ్ గా నిర్వహించుకోవాలని.. ఈ పుట్టిన రోజు సందర్భంగా మా మా అసోసియేషన్ నుంచి అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.." అన్నారు.

దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర శంకర్ మాట్లాడుతూ.. "మన తెలుగు టాకీ సినిమా పుట్టిన రోజు శుభాకాంక్షలు. థియేటర్స్ లోని గేట్ కీపర్స్ నుంచి మేకర్స్ వరకూ అందరికీ ఇది పెద్ద పండగ. ఈ యేడాది ఛాంబర్ ఈ పండగను నిర్వహించాలని నిర్ణయించడం గొప్ప విషయం. మన దేశం నుంచి ఆగస్ట్ 15 ను ఎంత గొప్పగా జరుపుకుంటామో.. అలా తెలుగు సినిమా పుట్టిన రోజును కూడా జరుపుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే వచ్చే యేడాది గ్రాండ్ గా నిర్వహించాలని నిర్ణయించిన సందర్భంగా మా దర్శకుల సంఘంకి ఎలాంటి బాధ్యత ఇచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ రోజును వెలికి తీసే పరిశోధన చేసిన రెంటాల జయదేవ్ గారికి కృతజ్ఞతలు. కాళిదాసును తెలుగు సినిమా అని చెప్పుకోవడంలో కొంత వెనకబడ్డాం అనే చెప్పాలి. మొదటిసారిగా తెలుగు డైలాగులు స్క్రీన్ పైన వినిపించిన చిత్రం కాళిదాస్ కాబట్టి ఆ చిత్రాన్ని కూడా మనం ఓన్ చేసుకోవాలి. తెలుగు సినిమాకు పితామహుడైన హెచ్‌ఎమ్ రెడ్డి ఆ రోజున చేసిన ప్రయత్నమే ఈ పండగకు ఆద్యం. సినిమా చాలా శక్తివంతమైనది. ఒకప్పుడు రైతుబిడ్డ అనే చిత్రాన్ని చల్లపల్లి రాజా వారు నిర్మించారు. ఆ సినిమా చూసిన జనం రాజా వారిపైనే తిరుగుబాటు చేశారు. సినిమాకు అంత శక్తి ఉంది. క్రైమ్ సినిమాకు ముందు తర్వాత ఉంది. సినిమాల వల్ల క్రైమ్ పెరగడం లేదు. మనుషుల్లో ఉన్న నేర ప్రవృతినే సినిమాల ద్వారా చూపిస్తున్నాం. సినిమాలు సమాజాన్ని చెడగొట్టవు. సినిమా వాళ్ల గురించి తక్కువగా మాట్లాడే వారిపై ఫిల్మ్ ఛాంబర్ , నిర్మాతల మండలి కఠినంగా వ్యవహారించాలని కోరుకుంటున్నా" అన్నారు.

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి అనుపమ్ రెడ్డి మాట్లాడుతూ.. "అందరికీ తెలుగు సినిమా పుట్టిన రోజు శుభాకాంక్షలు. ఇది సాధారణంగా నిర్వహించాం. ఇవాళ బీజం వేశాం. రాబోయే రోజుల్లో మహా వృక్షంగా మారి అందరికీ తెలుగు సినిమా గొప్పదనం తెలిసేలా నిర్వహిస్తాం. ఈ సందర్భంగా రెంటాల జయదేవ్ గారికి ధన్యవాదాలు" అన్నారు.సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్, రచయిత రెంటాల జయదేవ మాట్లాడుతూ.. "ఈ ప్రయాణంలో నాకు తోడ్పాటు అందించిన సినిమా పరిశ్రమకు ఎంతో రుణపడి ఉన్నాను. చెన్నైలో పనిచేస్తున్నప్పుడు రీసెర్చ్ మొదలుపెట్టాను. ఆ కృషి వల్లే ఈ పుస్తకం వచ్చింది. ఒక తమిళ మిత్రుడు మన తొలి టాకీ సినిమాకు డేట్ లేదు అని నన్ను కిండల్ చేసినప్పుడు మొదలైంది ఈ ఆలోచన. అంతకు ముందు ఉన్న తేదీలు నిజం కాదని తెలుసుకున్నాను. 1932 ఫిబ్రవరి 6న భక్త ప్రహ్లాద విడుదలైంది అని 2011లో నిరూపించగలిగాను. ఇప్పటికీ మన చరిత్రలు లోపాలు అలాగే ఉండిపోయాయి. మనం భక్త ప్రహ్లాద గురించి మాట్లాడుతున్నాం కానీ.. దీనికంటే మూడున్నర నెలల ముందు విడుదలైన కాళిదాసు గురించి మాట్లాడుకోం. ఈ చిత్రాన్ని తమిళ్ వాళ్లు మా సినిమా అని ఓన్ చేసుకున్నారు. కానీ కాళిదాసును డైరెక్ట్ చేసిన హెచ్‌ఎమ్ రెడ్డిగారు, హీరో విఆర్ గంగాధర్, నటించిన ఎల్వీ ప్రసాద్ తెలుగువాళ్లు. ఇది తెలుగు సినిమా అనేందుకు అనేక సాక్ష్యాధారాలున్నాయి. కాళిదాసు తెలుగు సినిమా అనే రైట్ ను మనం క్లైయిమ్ చేసుకోవాలి. సినిమా పెద్దలను ఒకటి కోరుతున్నాను. తెలుగు సినిమా నిర్మాణం అనే పేరుతో ఒక నిధిని ఏర్పాటు చేసి ఇలాంటి పుస్తకాలను తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని మనవి చేసుకుంటున్నాను.. " అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, ముత్యాల రాందాస్, నిర్మాత ఆచంట గోపీనాథ్, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, పద్మజ, సీనియర్ ప్రొడ్యూసర్ వేమూడు సత్యనారాయణ, నిర్మాత సాంబశివరావు, ఫైటర్స్ యూనియన్ సెక్రటరీ అలెక్స్, శ్రీనివాస్, బి. బాపిరాజు, కే అమ్మిరాజు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయికి బానిస కావద్దు

### కోరుట్ల ఎస్సై రామచంద్రం

కోరుట్ల, యువత గంజాయికి బానిస కావద్దని కోరుట్ల ఎస్సై రామచంద్రం అన్నారు.గురువారం మండలంలోని కల్లూరు గ్రామంలో చెడు వ్యసనాల పై యువతి కు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎస్సై రామచంద్రం మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ ,మద్యానికి యువత బానిసలు కావద్దని అన్నారు. గ్రామ ప్రజల సహాయ సహకారాలు పోలీస్ శాఖ వారికి అందించాలన్నారు.డ్రగ్స్, గంజాయి,సిగరేట్, గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నతమైన స్థానాలకు ఎదగాలన్నారు. కొందరు విద్యార్థులు వ్యసనాలకు బానిస అవుతున్నారని అలాంటి వారిని తల్లిదండ్రులు గుర్తించి మానిపించాలి అన్నారు. గంజాయి గుట్కా వినియోగిస్తున్న సరఫరా చేస్తున్న వారి వివరాలు పోలీసు వారికి తెలపాలన్నారు.ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే దొంగతనాలు దోపిడీలు జరిగినప్పుడు వెంటనే నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గ్రామ ప్రజలు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మాజీ సర్పంచ్ అంజయ్య, రాగుల పరుశురాం, మహిపాల్, పంచరి ప్రవీణ్, రాజేందర్,ప్రజలకు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# కోరిన కోర్కెలు తీర్చే నారసింహుడు

శ్రీ నరసింహస్వామి లక్ష్మీ సమేతుడై కొలువు దీరిన తూర్పు గోదావరి జిల్లా అంతర్వేదిలో ప్రతి సంవత్సరం మాఘశుద్ధ సప్తమి నుండి మాఘ బహుళ పాడ్యమి వరకు నవాహ్నికంగా స్వామి వారిక వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా మాఘశుద్ధ దశమి నాడు స్వామి వారికి కల్యాణోత్సవం వైభవంగా జరిపిస్తారు. తూర్పు గోదావరి జిల్లాలో మూడు పాయలుగా చీలిన గోదావరి నది పాయ వశిష్ఠ గోదావరి అంతర్వేది లో వద్ద బంగాళా ఖాతంలో సంగమి స్తుంది. అంతర్వేది త్రికోణా కారపు (లంక) దీవిలొ వుంది. ఇక్కడ ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనర సింహస్వామి పుణ్య తీర్థం భక్తుల కోర్కెలు తీర్చే పుణ్య క్షేత్రం...వశిష్టా నది సముద్రంలో కలిసే ప్రాంతం నుండి మొదలయ్యే అంతర్వేది సముద్రతీరం దాదాపు నాలుగు కిలో మీటర్ల మేర ఉంటుంది. లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం పరిసర ప్రాంతము లలో, అంతర్వేది గ్రామంలో, సముద్రతీరానికి వెళ్ళు రహదారిలో క్షేత్ర పాలకుడు నీలకంఠేశ్వర స్వామి, విఘ్నే శ్వర స్వామి, అభయాంజనేయ స్వామి, షిర్డీసాయి ఆలయాలు, గ్రామ దేవతల ఆలయాలు ఉన్నాయి. గోదావరి నదికి ఒక వేపు ఉన్న “సఖినేటి పల్లి” మండలానికి చెందిన “అంతర్వేది” తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. అటు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం కు సమీపంలో వుంది. గోదావరి దాటి అంతర్వేది చేరుకోవచ్చు. సముద్ర తీరాన ఉన్న ఈ ఆలయం ఎంతో విశిష్టతను సంతరించు కుంది. ఇది దక్షిణ కాశిగా పేరు పొందింది. సూతమహాముని అంతర్వేదిని గురించి శౌనకాది మహర్షులకు చెప్పినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. ఒకసారి బ్రహ్మ రుద్ర యాగం చేయాలని సంకల్పించి యాగానికి వేదికగా ఈ ప్రదేశాన్ని ఎన్నుకుని శివలింగాన్ని ప్రతిష్ఠిం చాడు. అందుకే ఈ ప్రదేశానికి అంతర్వేది అనే పేరు వచ్చింది అని చెబుతారు. వశిష్టమహర్షి ఇక్కడ యాగం చేసిన కారణంగా ఇది అంతర్వేదిగా ప్రసిద్ధి చెందింది. హిరణ్యాక్షుని కుమారుడైన రక్తావలోచనుడు అనే రాక్షసుడు ఈ వశిష్ట గోదావరి ఒడ్డున అనేక సంవత్సరాలు తపస్సు చేసి శివుని అనుగ్రహంతో వరం పొందుతాడు. ఆ వరం ప్రకారం రక్తావలోచనుని శరీరం నుండి కింద పడిన రక్తపు బిందువుల నుండి మరికొంతమంది అతి బలవంతులైన రక్తావలోచ నులు ఉద్భవిస్తారు. ఆవరగర్వంతో యజ్ఞయాగాలు చేసే వారిని, గోవుల ను హింసించేవాడు. ఒక సారి విశ్వామిత్రుడికి, వశిష్ఠుడికి జరిగిన సమరంలో రక్తావలో చనుడు విశ్వామిత్రుని ఆజ్ఞపై వచ్చి భీభత్సం సృష్టించి, వశిష్ఠుడి నూరు గురు పుత్రులను సంహరించాడు. వశిష్ఠ మహర్షి శ్రీమహావిష్ణువుని ప్రార్ధించగా విష్ణుమూర్తి లక్ష్మీ సమేతుడై నరహరి అవతారంతో రక్తావలోచనుడుని సంహరించ డానికి వస్తాడు. నరహరి ప్రయో గించిన సుదర్శన చక్రంతో రక్తావ లోచనుడి శరీరం నుండి రక్తం పడిన ఇసుక రేణువుల నుండి వేలాది మంది రాక్షసులు జన్మిస్తారు. నరసింహుడు ఈ విషయం గ్రహించి తన మాయాశక్తిని ఉపయోగించి రక్తావలోచనుని శరీరం నుండి పారిన రక్తం నేలపై పడకుండా చేస్తాడు. అది రక్తకుల్య అనే నదిలోకి ప్రవహించేటట్లు చేసి రక్తావ లోచనుడిపై సుదర్శన చక్రాన్ని ప్రయోగించి సంహరిస్తాడు. ఈ రాక్షస సంహారం తర్వాత వశిష్ఠుని కోరికపై నరహరి ఇక్కడ లక్ష్మీనృసింహస్వామిగా వెలిశాడని ప్రతీతి. త్రేతాయుగంలో శ్రీరాముడు సీతా సమేతుడే లక్ష్మణ, హనుమంతు లతో కూడి వశిష్టాశ్రమాన్ని, లక్ష్మీ నరసింహమూర్తిని దర్శించి, సేవించి నట్లు ఇక్కడే కొన్ని రోజులు నివసిం చినట్లు శిలా శాసనాలవల్ల తెలు స్తోంది. ద్వాపర యుగంలో అర్జును డు తీర్థయాత్రలు చేస్తూ ‘అంతర్వే ది’ దర్శించినట్లు చేమకూర వెంకటకవి తన ‘విజయయ విలాసము’లో, శ్రీనాధ కవిసార్వ భౌముడు ‘హరి విలాసం’లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఈ ఆలయం 300 ఏళ్ళకు పూర్వం నిర్మించినట్లు తెలుస్తోంది. పల్లవుల చే నిర్మితమైన తొలి ఆలయం శిథిలమైపోగా మళ్ళీ ఈ ఆలయా న్ని నిర్మించారని తెలుస్తోంది. ఈ ఆలయం మొగల్తూరు రాజ వంశీకుల ఆధీనంలో ఉండేది. నేడు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో నడుస్తోంది. మాఘ శుద్ధ దశమి నాడు లక్ష్మీ సమేతుడైన నృసింహస్వామి దివ్య కల్యాణ మహొత్సవం జరిగిన తర్వాత రోజైన ఏకాదశి నాడు లక్ష్మీ సమేత నృసింహస్వామి నవ వధూవరులై అంగరంగ వైభవంగా రథయాత్ర చేస్తారు. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుని శరాఘా తానికి కుప్పకూలిన భీష్మ పితామ హుడు ఉత్తరాయణ పుణ్యకాలం కోసం అంపశయ్య మీద ఎదురు చూశాడు. (రథ) సప్తమి, (భీష్మ) అష్టమి, (మధ్వ ) నవమి, (బ్రహ్మా త్మక) దశమి, (భీష్మ) ఏకాదశి రోజుల్లో రోజుకొక్కటి చొప్పున పంచప్రాణాలు వదిలాడని పురాణగాథ. అందుకే ఈ ఏకాదశిని భీష్మ ఏకాదశి అని, అంతర్వేది తీర్ధ ఏకాదశి అని అంటారు. ఈ ఉత్సవాలకు అనేక ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తారు. ఆలయానికి దూరంగా వశిష్టానదికి దగ్గరగా విశాలమైన స్థలంలో కళ్యాణ మండపం నిర్మించారు. వేలమంది స్వామివారి కళ్యాణం తిలకించే ఏర్పాటు చేసారు. కళ్యాణం అనంతరం ఏకాదశి రోజున రథోత్సవం నిర్వహిస్తారు.

# తెలుగు సాహితీ పితామహుడు

ఏదో ఒక రంగాన్ని ఎన్నుకుని అందులోనే జీవితాన్ని గడిపేవారు సామాన్యులు. కోరుకుని ఎన్నుకున్న రంగంలో నిరంతర కృషి సల్పుతూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునే వారు అసామాన్యులు. కాలూనిన అన్ని రంగాల్లో విశేష కృషి చేస్తూ, ఆయా రంగాల్లో పరిపూర్ణతను సాధించి, నిష్ణాతులై, ఒక ప్రత్యేక స్థానాన్ని పొందేవారే మహనీయులు. తెలుగు సాహిత్య లోకంలో చివరి కోవకు చెందిన మహనీయులు, మహామహులు వేటూరి ప్రభాకరశాస్త్రి. తెలుగు సాహిత్యానికి సక్రమమైన రూపం కల్పించి, ప్రజలందరికీ అందించే ప్రయత్నంలో తమ జీవితాలను ధారపోసిన మహనీయుల్లో అగ్రగణ్యులు వేటూరి. చరిత్రలో లభ్యమవుతున్న, మొట్ట మొదటిదిగా భావించ బడిన తెలుగు పదము “నాగబు” అని కనుగొన్నది ఆయనే కావడం విశేషం. “భాష అడవి వంటిది- కవిత ఉద్యానవనం వంటిది. ఉద్యానవన పెంపు సొంపులకు అరణ్య పరిశోధన అవసరమైనట్టే సుకవితకి భాషా పరిశోధన అవసరం” అని గట్టిగా నమ్మారు. చిన్నతనంలోనే సంపాదించుకున్న “శతావధాని వేటూరి ప్రభాకరశాస్త్రి” అనే గొప్ప పేరును తృణ ప్రాయంగా త్యజించి, తన జీవితానికి అర్థం పరమార్థం అవధానం కాదని, నిరంతర పరిశోధన అని నిర్ణయించుకుని, పరిశోధనకే అంకితమైన ధన్య జీవి వేటూరి. వేటూరి ప్రభాకరశాస్త్రి (ఫిబ్రవరి 7, 1888 - ఆగష్టు 29, 1950) తెలుగు కవి, భాష పరిశోధకులు, చరిత్రకారులు, రచయిత, విమర్శకులు, రేడియో నాటక రచయిత, తెలుగు, సంస్కృత పండితులు. వేటూరి కేవలం మేధావి మాత్రమే కాదు. తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలను పేర్చిన మేస్త్రీ. ఆయన రచయిత మాత్రమే కాదు. విమర్శనా వ్యాస రచనకు ఆద్యులు. పన్నెండో ఏటే పరభాషలో కవిత చేసిన అనన్య సామాన్యులు. పిన్నవయసు శతావధాని. తెలుగు లిపి ప్రాచీనతకు ఆధారంగా దొరుకుతున్న మొట్టమొదటి తెలుగు పదం “నాగబు” గురించి వెలుగు లోనికి తెచ్చిందే వేటూరే కావడం విశేషం. తరువాత కాలంలో అది ‘నాగబుద్ధి’ అనే పేరులో చివరి అక్షరం మరుగై పోగా ‘నాగబు’ మాత్రమే శాస్త్రికి దొరికిందని పండితులు తేల్చారు. పదం ఏదయినా మన లిపి ప్రాచీనతను వెదకటానికి అది చాలా తోడ్పడిందనేది కాదన లేని వాస్తవం. ప్రభాకర శాస్త్రి ‘నాగబు’ తెలుగువారి చరిత్ర గురించిన కొత్త ఆలోచనలకు దోహదపడింది అనేది సత్యం. తొలిసారిగా అన్నమయ్య ఉనికిని లోకానికి చాటి చెప్పింది కూడా ఆయనే. అయిదు శతాబ్దాలకు పైగా మరుగున పడిన పదకవితా పితామహుని గురించి తెలియని పరిస్థితుల్లో అన్నమయ్య జీవితం గురించి, ఆయన రచనల గురించీ ఎన్నో విశేషాలను శాస్త్రి వెలుగులోకి తెచ్చారు. తాళ్ళపాక చిన్నన్న వ్రాసిన “అన్నమాచార్య చరిత్ర”ను పరిష్కరించి ప్రచురించారు. అన్నమాచార్య ఉత్సవాలకు శ్రీకారం చుట్టి, ఆయన పదాలకు ప్రాచుర్యం కల్పించారు. సి.పి. బ్రౌను గురించి, తొలి తెలుగు కవయిత్రి తిమ్మక్కను గురించీ ఈ తరానికి తెలియ జేసింది ఆయనే. కాలగర్భంలో కలిసి పోతున్న తెలుగు సంస్కృతీ చరిత్ర పునరుద్దరకోసం కంకణ ధారియై, దీక్షాదక్షులై సిద్ధి పొందిన తాపసి ఆయన. ప్రభాకరశాస్త్రి, కృష్ణా జిల్లా, మోపిదేవి మండలములో కృష్ణా నది తీరమున ఉన్న పెదకళ్ళే పల్లిలో శ్రీవత్స గోత్రజులైన వేటూరి సుందరశాస్త్రి, శేషమ్మలకు 1888, ఫిబ్రవరి 7 న జన్మించారు. ప్రభాకర శాస్త్రి ప్రాథమిక విద్య స్వగ్రామము లోనే నడిచింది. తండ్రి వద్ద, మద్దూరి రామావధాని వద్ద సంస్కృతాంధ్రములను నేర్చు కొన్నారు. ఉపనయనమైన తర్వాత ప్రభాకరశాస్త్రిని ఆయన తండ్రి శాస్త్రాలు అభ్యసించడానికి చల్లపల్లిలోని అద్దేపల్లి సోమనాథశాస్త్రి వద్ద చేర్పించారు. 16 యేళ్ల వయసులో, చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి బందరు ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిసి కొందరు సహాధ్యాయులతో కలిసి అక్కడ చేరారు. తెలుగులో తనకు తెలిసినదంతా చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రితో ముఖతః వినోద గోష్ఠిలో విని నేర్చుకున్నదేనని ప్రభాకర శాస్త్రి చెప్పుకున్నారు. తన 19వ యేట మద్రాసు చేరి వెస్లీ మిషన్ హైస్కూలులో తెలుగు పండితునిగా రెండేళ్ళు పనిచేశారు. ఆ సమయములో మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాలకు వెళ్ళి అక్కడి గ్రంథాలను చదువుతుండే వారు. ప్రభాకరశాస్త్రి, తెలుగులో అనేక కావ్యాలు రచించడముతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారు. ఆయన ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారములతో సవివరముగా పరిష్కరించి ప్రకటించారు. శృంగార శ్రీనాథం, క్రీడాభిరామం, బసవ పురాణం, రంగనాథ రామాయణం, తంజావూరి ఆంధ్ర రాజుల చరిత్ర, ప్రాచీనాంధ్ర శాసనములు, శాతవాహనులు, ఇక్ష్వాకులు, రెడ్డిరాజులు, చాటుపద్య మణి మంజరి, అన్నమాచార్య కీర్తనలు, తొలి తెలుగు రచయిత్రి తిమ్మక్క, తొలి తెలుగు శాసనము... తదితరాలను ఈరోజు అందుబాటులో ఉంచడానికి వేటూరి కృషియే కారణం. తమిళ, కన్నడ భాషలతో బాగా పరిచయము ఏర్పరచుకొని, ఆండాళ్ రాసిన కొన్ని తమిళ పాశురాలను తెలుగులోకి అనువదించారు. మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో విస్తృత పరిశోధనలు చేశారు. అప్పటి వరకూ వెలుగులోకి రాని ఎన్నో తాళపత్రాలు, శాసనాలు, పుస్తకాలను పరిష్కరించారు. తాను ప్రచురించిన ప్రతి గ్రంథానికీ విపుల పీఠికా నిర్మాణం గావించారు. ముప్పయి సంవత్సరాలు మద్రాసులోనే ఉండి సాహితీ సరస్వతికి ఎనలేని సేవ చేశారు. శాస్త్రి సంస్కృత రూపకాలను తెలుగులోకి అనువాదం చేశారు. తెలుగు సాహితీ లోకంలో లబ్ధప్రతిష్ఠులు, పండితులు, పరిశోధకులు, ప్రాచీన వ్మాయ ప్రియులు అయిన వేటూరి ప్రభాకర శాస్త్రి తెలుగు దేశంలో బాల బాలికలు పాడే పాటలు, పలికే మాటలు, చెప్పుకునే కథలు కొన్నింటిని సేకరించి ‘భారతి’ (1930) లో ‘బాలభాష’ అనే పేరుతో ప్రచురించారు. ప్రభాకరశాస్త్రిని కవిగా, చరిత్ర పరిశోధకులుగా, శాసన పరిశోధకులుగా, ప్రాచీనాంధ్ర సంకలన ప్రచురణకర్తగా, సంస్కృత రూపకానువాదకర్తగా, తాళపత్ర గ్రంథ వివరణ రచయితగా, అన్నమయ్య సంకీర్తన సాహిత్యోద్ధారకులుగా, అన్నమాచార్య ఉత్సవాల ప్రథమ ప్రారంభకులుగా తెలుగు ప్రజలు చిరకాలం గుర్తుంచు కుంటారు. ఆయన తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయులు, తెలుగువారికి ప్రాతఃస్మరణీయులు.

# మానవాళిని నడిపించే ఇంధనం

ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన “వాలంటైన్స్ వారోత్సవాలు” ప్రతి ఏట ఫిబ్రవరి 07 నుంచి 14 వరకు నిర్వహించడంతో పాటు చివరి రోజు 14 ఫిబ్రవరిన “వాలంటైన్స్ దినం” లేదా “ప్రేమికుల దినం”గా కూడా పెద్ద ఎత్తున పాటించడం నేటి డిజిటల్ యువతకు అలవాటుగా మారింది. “ప్రేమ”, “ఆప్యాయత”లే అమూల్య ఇంధనాలుగా ప్రపంచ మానవాళి శాంతియుతంగా గడుపుతున్నది. శిశువుకు తొలి “ప్రేమ”ను పరిచయం చేస్తుంది అమ్మ. చిరునవ్వుల శిశువు నాన్న “ఆప్యాయత”ను రుచి చూస్తుంది. అమ్మనాన్నలతో ప్రారంభమైన “ప్రేమానురాగాలు”, అనంత “ఆప్యాయత”లు క్రమంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వరకు విస్తరించి జీవితాన్ని సుసంపన్నం చేస్తుంది. ప్రేమ నిండిన హృదయాల్లో ద్వేషానికి తావు లేదు. ప్రేమానురాగాల రుచి చూడలేని అభాగ్యుల జీవితాలు గాఢాంధకారంలోనే ముగుస్తాయి. మానవ సంబంధాలతో మొదలైన “ప్రేమలు” చెట్లు, పువ్వులు, పెంపుడు జంతువులు, ఆట వస్తువులు, పుస్తకాలు లాంటి వాటి వరకు విస్తరించి వ్యక్తి జీవితంలో రంగుల సింగడిలను రుచి చూపిస్తాయి. కౌమార దశలో అబ్బాయికి అమ్మాయిని చూసినా, అమ్మాయి అబ్బాయిని చూసినా ఏదో తెలియని వ్యతిరేక ధృవాల ఆకర్షణ ప్రేమ పేరుతో ప్రారంభమవుతుంది.

యుక్తవయస్సు రాగానే అబ్బాయి, అమ్మాయిల మధ్య ప్రేమ చిగురించి, అద్వితీయ స్నేహం మొదలై, ఇద్దరు ఒకరినొకరు అర్థం చేసుకొని పెళ్లి పీటల వరకు చేరి ఏకం అవుతారు. ఇలాంటి “ప్రేమ”, “ఆప్యాయత”లే యువ జంట ఏకం కావడానికి, మరో కుటుంబం ప్రారంభం కావడానికి మూలంగా నిలుస్తూ సుసంపన్న వైవాహిక జీవితాలు వెలుస్తాయి. ఇలా యువ ప్రేమికుల మధ్య మొలిచిన ప్రేమలు, చిగురించి వారు వివాహబంధంతో ఏకం కావడానికి వేదికగా “వాలంటైన్స్ లేదా ప్రేమికుల వారోత్సవాలు” దోహదపడుతున్నట్లు వివరించబడింది. ఈ ఏడు రోజుల ప్రేమికుల వారోత్సవాల్లో ఒక్కో రోజుకు ఒక ప్రత్యేకత ఆపాదించబడింది. వాలంటైన్స్ వారోత్సవాల్లో తొలి రోజు 07 ఫిబ్రవరిన యువ జంట ఒకరినొకరు గులాబీలను ఇచ్చిపుచ్చుకొని తమ తమ ప్రేమను వ్యక్తం చేసుకోవడం జరుగుతుంది. రెండవ రోజు 08 ఫిబ్రవరిన ఒకరినొకరు తమ ఇష్టాన్ని, ప్రేమను ప్రకటిస్తూ ప్రతిపాదించుకుంటారు. 10 ఫిబ్రవరి రోజున టెడ్డీ బేర్లను పరస్పరం ఇచ్చిపుచ్చుకొని మరింత దగ్గరవుతారు. 11 ఫిబ్రవరి రోజున ఇరువురు ప్రేమను వ్యక్తం చేస్తూ వాగ్దానం చేసుకుంటారు. 12 ఫిబ్రవరిన తొలి శారీరక స్పర్శ అనుభవాన్ని పొందుతూ ఆలింగనం చేసుకుంటారు. 13 ఫిబ్రవరిన దగ్గరైన యువ జంట తెలిసారి ముద్దులు పెట్టుకోవడం జరుగుతుంది. వారోత్సవాల చివరి రోజు 14 ఫిబ్రవరి రోజుల “వాలంటైన్స్ లేదా ప్రేమికుల దినం” పాటిస్తూ విడదీయరాని ప్రేమానుబంధాలను, అనంత ఆప్యాయతలను వ్యక్తం చేసుకుంటూ ఇద్దరు కలిసి ఒక్కరిగా మారడం, వివాహం వరకు వెళ్లడం జరుగుతుంది. రోమన్ కాథలిక్ చర్చ్‌కు చెందిన సేయింట్ వాలంటైన్ చొరవతో యువ ప్రేమికులను ఏకం చేయడం, ప్రేమకు పట్టాభిషేకం చేయడాని తన ప్రాణాలను సహితం అర్పించడం జరిగింది. ఈ రోజున యువ జంట ఒకరినొకరు మనసు విప్పి తమ ప్రేమానురాగాలను, అప్యాయతలనుధైర్యంగా వ్యక్తం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తారు. రోమన్ యువ సైనికులు పెళ్లిళ్లు చేసుకోవడాన్ని నిషేధించారు నాటి రోమన్ చక్రవర్తి క్లాడియస్-2. చక్రవర్తి విధించినా వివాహ నిషేధాజ్ఞలను బేఖాతరు చేస్తూ ప్రేమకు పట్టం కట్టడానికి పూనుకొన్న సేయింట్ వాలంటైన్ ఆ యువ జంటలను ఏకం చేస్తూ పెళ్లి పీటల వరకు తీసుకురావడం జరిగింది. తన నిషేధాజ్ఞలకు విరుద్ధంగా యువ సైనికులకు వివాహాలు చేసిన సేయింట్ వాలంటీన్‌కు క్రీ. శ. 14 ఫిబ్రవరి 269న మరణ శిక్ష విధించడంతో సేయింట్ వాలంటీన్ అమరత్వం పొందారు. తన ప్రాణాలకు తెగించి ప్రేమికులను ఏకం చేయడానికి కృషి చేసిన సేయింట్ వాలంటీన్ వర్ధంతి 14 ఫిబ్రవరి రోజున “వాలంటీన్స్ లేదా ప్రేమికుల దినం” నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

భారతీయ సంస్కృతిలో ఇలాంటి పాశ్చాత్య పోకడలకు ఆదరణ తక్కువ. పాశ్చాత్య దేశాల యువతలో తల్లితండ్రులకు తెలియకుండా ఇలాంటి ప్రేమలు వ్యక్తం చేసుకోవడం ప్రేమికులకు సర్వసాధారణం. కొన్ని సందర్భాల్లో యువ ప్రేమికుల జంట కొంత సమయం ఉభయుల అంగీకారంతో తర్వాత విడిపోవడం కూడా సులభంగా జరుగుతుంది. సనాతన భారతంలో ప్రేమించుకున్న యువతీయువకులు రోడ్లు, పార్కులు, పబ్బుల్లో తమ ప్రేమలను వ్యక్తం చేసుకోకుండా ఒక పద్ధతిలో కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహాలు నిశ్చయం చేసుకొని మంగళ సూత్రాల మూడు ముళ్లు పడిన అనంతరం మాత్రమే ఆలింగనాలు, ముద్దుల వర్షాలు లాంటి శారీరక స్పర్శలకు అనుమతి ఇవ్వబడుతుంది. అయినప్పటికీ నేటి ఆధునిక డిజిటల్ భారతీయ యువత ప్రేమకు, కామానికి తేడా తెలియకుండానే క్షణాల్లో ప్రేమించుకోవడం, ఆలింగన ముద్దుల హద్దులు దాటడం, అన్ని రకాల శారీరక సుఖాలను అనుభవించడం, అటు పిమ్మట వాయు వేగంగా విడిపోవడం కూడా చూస్తున్నాం. తల్లితండ్రులు కుదిర్చిన అరేంజ్డ్ మ్యారేజీలు కాని ప్రేమ వివాహాలు కాని ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే యువ ప్రేమికుల జంట వివాహ బంధంతో ఏకం కావాలని, తమ వైవాహిక జీవితాన్ని కడదాక ఆసాంతం ఆస్వాదించాలని, ఆదర్శ జంటగా ఆనంద హరివిల్లుల కుటుంబ జీవనం గడపాలని కోరుకుందాం. కామ ఆకర్షణకు, అంతరంగిక ప్రేమకు తేడాను అర్థం చేసుకొని సన్మార్గంలో తమ జీవితాలను కొనసాగించాలని మార్గనిర్దేశనం చేద్దాం. మూడుముళ్ల బంధాలు మూడు రోజుల్లో విడిపోకుండా, విడాకులే కానరాని యువ భారతాన్ని కనులారా చూసి తరిద్దాం.

## ఇక తెలుగులో జీవోలు

విజయవాడ, ఫిబ్రవరి 6, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులను (జీవోలు) ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయాలని నిర్ణయించింది. సాధారణ పరిపాలన శాఖ అన్ని శాఖలకు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ముందుగా ఇంగ్లీష్‌లో ఉత్తర్వులు జారీ చేసి, వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అనంతరం రెండు రోజుల్లోగా అవే ఉత్తర్వులను తెలుగులోనూ జారీ చేయాలని సూచించింది. అనువాద ప్రక్రియ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.తెలుగు భాష ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, 98% మంది తెలుగు మాట్లాడే రాష్ట్రంలో ప్రభుత్వ ఉత్తర్వులు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఇది భాషా సమగ్రతకు తోడ్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో కూడా పాలనా వ్యవహారాలు తెలుగులో జారీ చేయడం అవసరమని తీర్మానించారు. తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు కవులు, రచయితల నుండి ప్రశంసలు పొందుతోంది. తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ హోం శాఖ.ఈ నిర్ణయాన్ని అమలు చేసే మొదటి చర్యగా, హోం శాఖ తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది. ఇది ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలను మరింత అవగాహన కలిగించే దిశగా తొలి అడుగు అని పేర్కొంది. ప్రభుత్వ జీవోలు తెలుగులో విడుదల కావడంతో, ప్రజలు వాటిని సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విధంగా, ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన పెరగడమే కాకుండా, భాషా సమగ్రతకు కూడా తోడ్పడుతుందంటున్నారు భాషా అభిమానులు.

## జూరాలకు నీరివ్వండి

## మంత్రులు జూపల్లి. శ్రీధర్ బాబు

బెంగళూరు ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల ద్వారా 5 టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయాలని, తుంగభద్ర ప్రాజెక్టు నుండి 1టీఎంసీ నీటిని ఆర్డీఎస్ కు విడుదల చేయాలని కోరుతూ.. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ,ఉప ముఖ్యమంత్రి డీకే. శివకుమార్ కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి బోస్ రాజు ల ను బెంగళూరు లో కలసి రిప్రెసెంటేషన్ అందజేశారు ఐటీ శాఖ మంత్రిలు శ్రీధర్ బాబు జూపల్లి కృష్ణారావు గద్వాల దేవరకద్ర మక్తల్ శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి శ్రీహరి ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కలిసారు.కర్ణాటక ముఖ్యమంత్రి, సానుకూలంగా స్పందించి, 4 టీఎంసీల నీటి విడుదలకు అంగీకారం తెలిపారని తెలంగాణ రాష్ట్ర విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన కర్ణాటక ప్రభుత్వానికి... తెలంగాణ ప్రభుత్వం తరఫున నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.

## నర్సాపూర్ లో కొనసాగుతున్న బంద్

మెదక్ ప్యారానగర్ డంప్ ఏర్పాటుకు వ్యతిరేకంగా నర్సాపూర్ టౌన్ బంద్ కి అఖిలపక్షం పిలుపునిచ్చింది. ప్యారానగర్ లో జీహెచ్ఎంసి డంప్ యార్డు ఏర్పాటు చేయోద్దని డిమాండ్ చేసారు. డంప్ యార్డుతో వ్యర్థజలాలు నర్సాపూర్ రాయరావు చెరువులో వచ్చి కలుషితమవుతాయని ఆందోళన వ్యక్తం చేసారు. వ్యాపార సంస్థలు, స్కూళ్ళు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

# ఇక జగన్ 2.0



విజయవాడ, ఫిబ్రవరి 6, ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుండి మరో లెక్క.. నాలో కూడ మార్పు వచ్చింది. నేనేంటో చూపిస్తా.. జగన్ 2.నీ ను చూడబోతున్నారంటూ మాజీ సీఎం జగన్ సంచలన కామెంట్స్ చేశారు.ప్రజల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపించామని, ఇప్పుడు కార్యకర్తల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తానని అన్నారు వైసీపీ అధినేత జగన్ అన్నారు.

బెజవాడ వైసీపీ కార్పోరేటర్లతో సమావేశమైన జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎన్నికల సందర్భంగా చెప్పినట్టుగానే పథకాలు అమలు చేయలేక చంద్రబాబు చేతులు ఎత్తేస్తున్నారని ఎద్దేవా చేశారు.లండన్ నుంచి వచ్చిన తర్వాత తొలిసారిగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో నేతలను ఉద్దేశించి జగన్ మాట్లాడారు. ఈ సమావేశంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల కోసం ఇకపై గట్టిగా పని చేస్తాను అని చెబుతూనే తప్పుడు కేసులు పెట్టిన వారిపై ప్రైవేటు కేసులు పెడతానంటూ వార్నింగ్ ఇచ్చారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పాలనపై ఫోకస్ పెట్టి కార్యకర్తలను విస్మరించిన వాట వాస్తవమేనని ఇకపై అలా జరగదని హామీ ఇచ్చారు. ఇప్పుడు చంద్రబాబు పెట్టిన కష్టాలు, బాధలు చూస్తున్నామని కచ్చితంగా అన్నింటికీ బదులు తీర్చుకుంటామని అన్నారు. అధికార పార్టీ నాయకులు దొంగ కేసులు పెడుతున్నారని, బెదిరిస్తున్నారని అయినా ఎవరూ భయపడొద్దని భరోసా ఇచ్చారు. ఈసారి కచ్చితంగా అధికారంలోకి వస్తామని జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 30 ఏళ్లు పరిపాలిస్తామన్నారు. విలువలు విశ్వసనీయతతో రాజకీయాలు చేస్తున్నామని వాటిని ప్రజలు గుర్తిస్తున్నారని 9 నెలలు అయిన చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇలా జరుగుతుందని ఎన్నికల ప్రచారంలోనే చెప్పానని గుర్తు చేసారు జగన్. ఇప్పుడు అన్నీ ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ఏరులై పారుతోందని ఊరికో బెల్టుషాపు నడుస్తోందని వాటినే ఎమ్మెల్యేలు నడిపిస్తున్నారని ఆరోపించారు జగన్. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏ పని కావాలన్నా ఎమ్మెల్యేల నుంచి చంద్రబాబు వరకు ముడుపు చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు ఉంటాయని కేసులు పెడతారని వాటిని చూసి భయపడిపోవద్దని అన్నారు జగన్. అలాగని వ్యక్తిత్వాన్ని కోల్పోవద్దని సూచించారు. అందుకు తానే ఉదాహరణ అని అన్నారు జగన్. టీడీపీ కాంగ్రెస్ కలిసి తనపై అక్రమ కేసులు పెట్టి 16 నెలలు జైల్లో కూడా ఉంచారని తర్వాత ఏం జరిగిందో అందరికి తెలుసని అన్నారు. ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. లోకల్ సంస్థల ఎన్నికల్లో ఎవరూ సాధించలేని విజయాలను వైసీపీ సొంతం చేసుకుందని వారిలో కొందర్ని కూటమి ప్రభుత్వం ప్రలోభాలు పెట్టి లాక్కుంటుందని అన్నారు జగన్. కొందరు మాత్రం వైసీపీకి మద్దతుగా నిలబడ్డారని గుర్తు చేశారు. అలా నిలబడిన వారిని చూసి గర్వపడుతున్నాను అన్నారు. ఇదంతా ప్రజల సహకారంతోనే సాధించామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారమన్నారు. ఎప్పుడు ఏ పథకం ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామన్నారు. కరోనా లాంటి పరిస్థితుల్లో కూడా సాకులు చెప్పకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు జగన్. అందుకే వైసీపీ నేతలు, కార్యకర్తలు సగర్వంగా ప్రజల మధ్యకు వెళ్లగలుగుతున్నారని జగన్ అన్నారు. అన్ని కష్టాల్లో ప్రజలకు అండగా ఉండటంతో కాలర్ ఎగరేసుకొని తిరగుతున్నామని చెప్పుకొచ్చారు. గెలిచిన 9 నెలలే అవుతున్నా ప్రజల మధ్యకు వెళ్లలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు గురించి అడుగుతున్నారని తెలిపారు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసు రాజ్యం నడుపుతున్నారని ఆరోపించారు జగన్. చంద్రబాబు నైజం ప్రజలకు పూర్తిగా అర్థమవుతుందని అందుకే వచ్చే ఎన్నికల నాటికి ఊహించని మెజార్టీతో వైసీపీ అధికారంలోకి వస్తుందన్నారు. జమిలీ ఎన్నికలు అంటున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా విశ్వసనీయతతో ప్రజల ముందుకు వెళ్దామన్నారు. ఈసారి జగనన్న 2.0 చూస్తారని అన్నారు. కార్యకర్తల కోసం జగన్ పని చేస్తే ఎలాఉంటుందో చూస్తారని అన్నారు. కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు చూసిన తర్వాత అండగా ఉండాలని నిర్ణయించుకున్నానని అన్నారు. తప్పుడు కేసులు పెట్టే వాళ్లపై ప్రైవేటు కేసులు పెడతామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతినెలా సంక్షేమ పథకాలను అమలు చేశామని, సూపర్ సిక్స్ అంటూ ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. జనంలోకి కూటమి నేతలు వెళితే అసలు విషయం వారికి తెలుస్తుందని జగన్ అన్నారు.

ఇలా విదేశీ పర్యటన ముగించుకున్న జగన్.. తొలిసారిగా విజయవాడ కార్పొరేటర్లతో, ముఖ్య నాయకులతో సమావేశమై చేసిన ప్రసంగం ఏపీలో పొలిటికల్ హాట్ టాపిక్ గా మారింది.

# జనసేన ఓవర్ కాన్ఫిడెన్స్...

తిరుపతి, ఫిబ్రవరి 6, జనసేన నేత నాగబాబు ఇటీవల చిత్తూరు జిల్లాలో చేసిన వ్యాఖ్యలను ఉదహరిస్తూ గతంలో ఉన్న వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా తమదే పదేళ్లు కాదు.. ముప్ఫయి ఏళ్లు పవర్ మనదేనని అనుకుంటారు. అలా అనుకోవడం వారి తప్పు కాదు. ఒక ఎన్నికల్లో గెలుపు చూసి మళ్లీ.. మళ్లీ గెలుపు తమదేనని భ్రమిస్తుంటారు. అది ఏ రాజకీయ పార్టీ నేతలకైనా ఉన్న ఒకే ఒక అవలక్షణం. కానీ ప్రజలు మార్పు కోరుకుంటే ఐదేళ్లు ముగిసిన తర్వాత తిరిగి ఓటమిని మూట కట్టుకోవడం సహజ పరిణామమే. ఎందుకంటే సహజంగా ప్రభుత్వంపై ఉండే వ్యతిరేకతతో పాటు అనేక అంశాలు గెలుపోటములపై ప్రభావం చూపుతాయి. విశ్వాసం ఉండవచ్చు కానీ అతి విశ్వాసం ఏ రాజకీయ పార్టీలో ఉండకూడదు. ప్రజల వద్ద ఒళ్లు దగ్గర పెట్టుకుని వ్యవహరించాలి. జాగ్రత్తగా మాట్లాడాలి. వారి మనోభావాలకు అనుగుణంగా వ్యవహరించాలి.కానీ ఐదేళ్లు తిరగకముందే పార్టీని 2019 ఎన్నికల్లో ప్రతిపక్షానికి పరిమితం చేశారు. ఇక 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన జగన్ కూడా అధికారంతో కొంత విర్రవీగారు. మరో ముప్ఫయి ఏళ్లు తనదేనని అధికారం అని జగన్ కలలు కన్నారు. కానీ మొన్నటి ఎన్నికల్లో ఏమైంది. బలమైన నేతలు కూడా ఓటమి పాలయ్యారు. సంక్షేమ పథకాలు పనిచేయలేదు. జనం అభివృద్ధివైపు చూశారు. టీడీపీ నుంచి అనేక మంది నేతలు బయటకు వెళ్లారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వన్ సైడ్ విజయం సాధించింది. దీంతో ఇక తమకు తిరుగులేదని ఫ్యాన్ పార్టీ నేతలు విర్రవీగిన విషయాన్ని ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు. 2019 ఎన్నికల తర్వాత జనసేన నుంచి పేరున్న నేతలు పార్టీని వీడి వెళ్లారు. చివరకు పార్టీలో పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ మాత్రమే మిగులుతారేమోనన్న భయం ఆ పార్టీ క్యాడర్ లో కలిగింది. కానీ అనూహ్యంగా 2014 ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించింది. ఇప్పుడు అదే పరిస్థితి వైసీపీకి వచ్చింది. వైసీపీ నుంచి అనేక మంది నేతలు వెళ్లిపోతున్నారు. జగన్ ను కాదని బయటకు వెళ్లి అధికార పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. కానీ ఈ పరిస్థితి ఎల్లకాలం ఉంటుందని అనుకోలేమని నాగబాబు తెలుసుకోవాల్సి ఉంటుందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. కేవలం మూడు పార్టీలు కలసినంత మాత్రాన గెలుపు గ్యారంటీ అని చెప్పలేం. మరో వైపు ఎవరికీ భయపడమని చెప్పడం పై కూడా నెట్టింట సెటైర్లు వినిపిస్తున్నాయి. వైఎస్ కు భయపడే పెద్దన్నయ్య కాంగ్రెస్ లో ప్రజారాజ్యాన్నివిలీనం చేశారని, జగన్ కు భయపడే తమ్ముడు టీడీపీతో జత కట్టాడని, ఒంటరిగా పోటీ చేసి ధైర్యం నిరూపించుకోవాలని సవాళ్లు విసురుతున్నారు. ఎందుకంటే మొన్నటి ఎన్నికల్లో అధికారంలో లేరు కాబట్టి క్యాడర్ నుంచి లీడర్ల వరకూ అందరూ అధికారం తమకు వస్తే పదవులు వస్తాయని భ్రమించారు. తమ దశతిరుగుతుందని నమ్మారు. కానీ అందరికీ ఏ పార్టీ అవకాశం ఇవ్వలేదు. దీంతో అసంతృప్తి పెరుగుతుంది. 2024 ఎన్నికల తరహాలో మూడు పార్టీల క్యాడర్ కలసి పనిచేస్తుందన్న గ్యారంటీ లేదు. జగన్ పార్టీకి నలభై శాతం ఓట్లు వచ్చిన సంగతిని ఎవరూ విస్మరించకూడదు. ఒంటరిగా పోటీ చేసి ఆ స్థాయిలో ఓటింగ్ శాతం తెచ్చుకోవడం అంటే ఆషామాషీ కాదు. ఈ విషయం రాజకీయాలు తెలిసిన వారికి ఎవరైనా అర్థమవుతుంది. అందుకని అధికారం ఉంది కదా? అని బీరాలు పోతే చివరకు నష్టం జరిగేది మనకేనని నాగబాబు గుర్తిస్తే మంచిదని సోషల్ మీడియాలో సెటైర్లు వినపడుతున్నాయి. అలాగే ఒక సామాజికవర్గాన్ని ఎవరైనా కించపరిస్తే వారంతా ఏకమవ్వడం గ్యారంటీ అన్న వ్యాఖ్యలు కూడా కనిపిస్తున్నాయి.

# సౌమ్య...లోకల్...

విజయవాడ, ఫిబ్రవరి 6, కూటమి ప్రభుత్వంలో టీడీపీ ఎమ్మెల్యే పార్లమెంటు సభ్యుడి ఆదేశాలను ధిక్కరించారంటే అందుకు ఏదో పెద్ద కారణం ఉంటుంది. లేకుంటే ఎమ్మెల్యే వెనక బడా నేత ఎవరైనా ఉండి ఉంటారు. లేకుంటే ఒక ఎమ్మెల్యే అధిష్టానం ఆదేశాలను ధిక్కరించడం అనేది టీడీపీ చరిత్రలో జరగదు. పార్టీ అధినాయకత్వం నిర్ణయించిన వారిని కాదని తన వర్గానికే మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వాలంటూ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య భీష్మించుకు కూర్చున్నారు. అంతటితో ఆగలేదు. ఎంపీ నిర్ణయాన్ని తప్పుపడుతూ తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దింపేందుకు సిద్ధమయ్యారు. ఇది ప్రస్తుతం టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది. అయితే చివరికి పార్టీ నాయకత్వం నిర్ణయించిన అభ్యర్థి కృష్ణకుమారి గెలిచినట్లు ఆర్డీవో ప్రకటించారు. టీడీపీకి అనుకూలంగా పదహారు, వైసీపీకి మూడు ఓట్లు వచ్చాయి. కృష్ణకుమారి నందిగామ మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. ఎంపీ నిర్ణయానికి చెక్ పెట్టగలిగారు. నందిగామ మున్సిపాలిటీలో పదమూడు మంది టీడీపీ వార్డు సభ్యులున్నారు. ఒక జనసేన సభ్యులున్నారు. అయితే నిన్ననే నందిగామ మున్సిపల్ ఎన్నిక జరగాల్సి ఉండగా విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్ని ఒక పేరును ఛైర్మన్ పదవికి ప్రతిపాదించారు. దీనికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాత్రం అంగీకరించలేదు. ఎంపీ కేశినేని చిన్న స్వర్ణలేత పేరును సిఫార్సు చేయగా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాత్రం సత్యవతి పేరును ఖరారు చేశారు. దీంతో నిన్న జరగాల్సిన సమావేశం ఈ ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం కుదరక పోవడంతో అధికారులు వాయిదా వేశారు. అధినాయకత్వం నచ్చ చెప్పినా తంగిరాల సౌమ్య ససేమిరా అనడంతో ఈరోజు ఆసక్తికరమైన విషయాలు చోటు చేసుకున్నాయి.. ఇదిలా ఉండగా ఈ ఇద్దరిని కాదని పార్టీ అధినాయకత్వం మరోపేరును సూచించింది. పార్టీ హైకమాండ్ కృష్ణకుమారి పేరును మున్సిపల్ ఛైర్మన్ పదవికి ఖరారు చేసింది. కృష్ణకుమారికే బీ ఫారం ఇచ్చేసింది.

అయితే ఇందుకు కూడా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అంగీకరించలేదు. పదోవార్డు కౌన్సిలర్ స్వర్ణలతకు కాకుండా, ఇటు సత్యవతి కాకుండా కృష్ణకుమారికి పార్టీ హైకమాండ్ బీఫారం ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే వర్గీయులు అభ్యంతరం చెబుతున్నారు. తాను లోకల్ అని, తన మాటే చెల్లుబాటు కావాలని తంగిరాల సౌమ్య అంటున్నారు. తాను మద్దతు నిచ్చిన సత్యవతి చేత బీఫారం లేకుండానే నామినేషన్ వేయించడానికి సౌమ్య సిద్ధం కావడంతో నందిగామ టీడీపీ లో రచ్చ మొదలయిందనే చెప్పాలి. కానీ చివరి నిమిషంలో తంగిరాల సౌమ్య విరమించుకుని పార్టీ హైకమాండ్ నిర్ణయించిన అభ్యర్థి కృష్ణకుమారికి మద్దతిచ్చి ఎంపీపై పై చేయి సాధించినట్లయిందని సౌమ్య వర్గీయులు అంటున్నారు.

# ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

కడప, ఫిబ్రవరి 6, కడప జిల్లాలో బీజేపీ ఉనికి నామమాత్రంగా ఉంటుంది. అయినా కూటమి లెక్కలు కలిసి వచ్చి ఆ జిల్లాకు చెందిన ఇద్దరు కీలక నేతలు బీజేపీ ప్రజాప్రతినిధులుగా గెలిచారు. సీనియర్లు అయిన ఆ ఎమ్మెల్యే, ఎంపీలు ఒకే అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వారైనప్పటికీ వారి మధ్య సఖ్యత లేకుండా పోయింది.. నువ్వా నేనా అన్నట్లు కత్తులు దూసుకుంటూ ఆధిపత్యపోరు కొనసాగిస్తున్నారు. ఎక్కడో గెలిచిన ఎంపీ జిల్లాకు వచ్చి ఎమ్మెల్యే వర్గంపై పెత్తనం చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఎవరా నాయకులు? ఆ నియోజకవర్గంలో అసలేం జరుగుతుంది? కమలం పార్టీలో అంతలావు కీచులాటలకు కారణమేంటి?కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో పాలిటిక్స్ ఎప్పుడు హాట్ హాట్‌గానే ఉంటాయి. ఏదో ఒక సంచలనానికి కారణమవుతుంటాయి. ఇప్పుడు ఇక్కడ ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నేతలు ఢీ అంటే ఢీ అంటుండటం నియోజకవర్గంలో కాక రేపుతోంది. జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే అయిన దేవగుడి ఆదినారాయణరెడ్డిది ఒకప్పుడు ఫ్యాక్షన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి ఎంపీగా బీజేపీ నుంచి గెలిచిన సీఎం రమేష్ కాంట్రాక్టర్ అయిన బిగ్‌షాట్. ఇప్పుడు ఆదినారాయణ రెడ్డి, సీఎం రమేష్‌లు మధ్య విభేదాలు నియోజకవర్గ రాజకీయాల్లో హీట్ పెంచేస్తున్నాయి. ఈ ఇద్దరు కమలం పార్టీ నుండి తొలిసారి పోటీ చేసి గెలిచిన వారే. వారిద్దరి స్వగ్రామాలు జమ్మలమడుగు నియోజకవర్గంలోనే ఉండటం విశేషం.దేవగుడి ఆదినారాయణ రెడ్డి స్వగ్రామం జమ్మలమడుగు.. సీఎం రమేష్ నాయుడు స్వగ్రామం ఎర్రగుంట్ల దగ్గర పొట్లదుర్తి. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ బీజేపీ టికెట్ దక్కించుకున్న సీఎం రమేష్ అనకాపల్లికి వెళ్లి తక్కువ కాలంలోనే అక్కడ చక్రం తిప్పి విజయం సాధించారు. అనకాపల్లి ఎంపీగా ఉన్న సీఎం రమేశ్ జమ్మలమడుగు నియోజకవర్గంలోని విషయాలపై ఫోకస్ పెట్టడం హాట్ టాపిక్ అయి కూర్చుంది. ఆయన దూకుడుతో సొంత పార్టీ ఎమ్మెల్యే అయిన ఆదినారాయణరెడ్డి అసంతృప్తిగా ఉన్నారట.

ఈనెల 2న కడప జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సీఎం రమేశ్ లేఖ రాయడం ఇద్దరి మధ్య పెద్ద రచ్చకు దారి తీసింది. జమ్మలమడుగు నియోజకవర్గంలో నకిలీ మద్యం, మట్కా జూదం విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని.. వాటిని నిలువరించాలంటూ జిల్లా అధికారులకు సీఎం రమేశ్ లేఖ రాశారు. నియోజకవర్గంలో యథేచ్ఛగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. కాపురాల్లో చిచ్చుపెట్టే అలాంటి వాటిపైన వెంటనే యాక్షన్ తీసుకోవాని జిల్లా ఉన్నతాధికారులకు రాసిన లేఖలో పేర్కొన్నారు.ఎంపీ రాసిన లేఖపై వెంటనే స్పందించిన జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు జమ్మలమడుగులోని క్లబ్బుని మూసివేశారు. దాంతో ఎమ్మెల్యే కి ఎంపీ కి మధ్య గ్యాప్ మరింత పెరిగిపోయిందన్న ప్రచారం జరుగుతుంది. సీఎం రమేష్ అధికారులకు రాసిన లేఖలో ఎక్కడా ఎమ్మెల్యే పేరును ప్రస్తావించకపోయినా.. నియోజకవర్గంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని లేఖలో ప్రస్తావించడం ద్వారా సీఎం రమేశ్ ఉద్దేశం ఏంటో ఆర్థమవుతుందని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయులు గుర్రుగా ఉన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గానికి చెందిన దేవగుడి నాగేశ్వర్ రెడ్డి ఆ దందాలు నడుపుతున్నారని సీఎం రమేష్ లేఖలో పేర్కొన్నారు. ఇక్కడ ట్విస్ట్ ఏటంటే దేవగుడి నాగేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి దగ్గర బంధువే. దాంతో ఎంపీ ఫిర్యాదుతో ఎమ్మెల్యే ఇరుకున పడ్డట్లైంది.నియోజకవర్గంలో కాంట్రాక్టర్ల విషయంలోను ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ ఉందట.

జమ్మలమడుగులో అదాని సంస్థ నిర్మిస్తున్న పవర్ ప్లాంట్ కూడా ఇద్దరి మధ్య విభేదాలకు మరింత కారణమైందట. అదానీ ప్లాంట్ పనులకు సీఎం రమేష్‌కు చెందిన సంస్థ సబ్ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తుందంట. ఆ సంస్థ చేస్తున్న పనులకు ఎమ్మెల్యే వర్గం అడ్డం పడుతుందన్న ప్రచారం ఉంది. గతంలో ఆదానీ సంస్థ కార్యాలయంలో సిబ్బందిని ఎమ్మెల్యే వర్గీయులు బెదిరించడం హాట్ టాపిక్ మారింది.

ఈ విషయంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సీఎం చంద్రబాబుకు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.ఆ క్రమంలో ఎంపీ సీఎం రమేష్ అధికారులకు లేఖ రాయడం? అధికారవర్గం వేగంగా చర్యలు తీసుకోవడం ఎమ్మెల్యే వర్గీయులకు మింగుడు పడటం లేదంట. పేకాట క్లబ్బులు మూయించడం ఒకే అయినా.. ఒకే పార్టీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యే మధ్య వార్ ఎటు నుంచి ఎటు దారి తీస్తుందో అన్న ఆందోళన నియోజకవర్గ వాసుల్లో కనిపిస్తుంది. కూటమి పెద్దలు తక్షణం జోక్యం చేసుకుని పరిస్థితులు సెట్‌రైట్ చేయకపోతే.. ఫ్యాక్షన్ ప్రభావం తగ్గుతున్న జమ్మలమడుగులో పరిస్థితులు చేతులు దాటిపోయే ప్రమాదం ఉందని స్థానికులు బెంబేలెత్తుతున్నారు.

# వివేకా హత్య కేసులో కదలిక

కడప, ఫిబ్రవరి 6, మాజీ సీఎం వైఎస్ జగన్ బాబాయి వైఎస్ వివేకా హత్య కేసు కీలక మలుపు తిరిగింది. మాజీ ఎంపీ వివేకా హత్య కేసు రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా జరిగిన కీలక పరిణామంతో ఈ కేసు ప్రస్తుతం వార్తల్లో నిలిచింది. వివేకా హత్య కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి ఫిర్యాదుతో ఏకంగా ముగ్గురు పోలీస్ అధికారులపై కేసు నమోదు కావడం విశేషం.వివేకా హత్య కేసులో దస్తగిరి అప్రూవర్ గా మారిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి దస్తగిరిని పోలీసులు కడప సెంట్రల్ జైలుకు 2023లో తరలించారు. ఆ సమయంలో సీబీఐ ఎస్పీ రామ్ సింగ్ కేసు దర్యాప్తు సాగించారు. అయితే దస్తగిరిని జైలులో ఇదే కేసు నిందితుడు దేవిరెడ్డి శంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్య రెడ్డి కలిసి మభ్యపెట్టినట్లు దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను ఈ కేసుకు సంబంధించి అబద్ధాలు చెప్పాల్సి వచ్చిందని చెప్పాలని, రామ్ సింగ్ కు వ్యతిరేకంగా మాట్లాడాలని చైతన్య రెడ్డి రూ. 20 కోట్లు ఆఫర్ చేసినట్లు దస్తగిరి ఫిర్యాదు చేశారు. అలాగే తనను కొందరు పోలీస్ అధికారులు, నిందితులకు సపోర్ట్ చేయమని ఒత్తిడి తెచ్చినట్లు కూడ దస్తగిరి ఫిర్యాదు చేయడంతో సంచలనంగా మారింది.తాజాగా పోలీసులు వివేకా హత్య కేసుపై దృష్టి సారించిన నేపథ్యంలో, దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు తెరమీదికి వచ్చింది. దీనితో జమ్మలమడుగు డిఎస్పీగా గతంలో పనిచేసిన నాగరాజు, గతంలో ఎర్రగుంట్ల సీఐగా పనిచేసిన ఈశ్వరయ్య, కడప జైలు సూపర్డెంట్ ప్రకాష్ , డాక్టర్ చైతన్య రెడ్డిలపై పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. పులివెందుల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏకంగా ముగ్గురు పోలీసు అధికారులపై కేసు నమోదు కావడం ఇప్పుడు సంచలనంగా మారింది.కాగా ఇటీవల వివేకా హత్య కేసు గురించి మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఢిల్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. వివేకా మరణించిన సమయంలో తాను అవినాష్ రెడ్డికి ఫోన్ చేశానని, అయితే అవినాష్ రెడ్డి ఫోన్ వేరొకరికి ఇవ్వగా.. గుండెపోటుతో మృతి చెందినట్లు తనకు ఫోన్ లో తెలిపారని సాయి రెడ్డి తెలిపారు. ఇలా సాయి రెడ్డి కామెంట్స్ చేసిన సమయంలో వివేకా హత్య కేసు వార్తల్లో నిలవగా.. తాజాగా దస్తగిరి ఫిర్యాదు తో మరో మారు ఈ కేసు హైలెట్ గా మారింది.

# డంప్ యార్డుకు వ్యతిరేకంగా గుమ్మడిదల బంద్

సంగారెడ్డి ప్యారానగర్ డంప్ యార్డుకి వ్యతిరేకంగా స్థానికుల అందోళన కొనసాగుతోంది. గురువారం నాడు గుమ్మడిదల బంద్ కు అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. గుమ్మడిదల (మం) నల్లవల్లిలో గ్రామస్థులు సెల్ టవర్ ఎక్కారు. సెల్ టవర్ ఎక్కి సెల్ఫీ వీడియో రిలీజ్ చేసారు. తమ గ్రామ పరిసరాల్లో జీహెచ్ఎంసి డంపు యార్డ్ వద్దంటూ నిరసనకు దిగారు. డంప్ యార్డుతో పంట పొలాలు, నీరు కలుష్యమవుతుందని ఆందోళన చెందుతున్నారు.

# పక్కా ప్లాన్ తో లోకేష్

విజయవాడ, ఫిబ్రవరి 6,మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిశారు.ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసి.. డిఫెన్స్ పరికరాల తయారీ యూనిట్లు నవ్యాంధ్రకు వచ్చేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అయి విద్యారంగంలో రాష్ట్రానికి అవసరమైన సహకారం, న్యూ ఎడ్యుకేషన్ పాలసీపై డిస్కస్ చేశారు.నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది. ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్‌తో సెపరేటుగా మాట్లాడారు.కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయినా ఇప్పటివరకు తనను ఎందుకు ప్రత్యేకంగా కలువలేదని అడిగారు. ఫ్యామిలీతో ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ కూడా సూచించారు. ఇలా ప్రయారిటీ ఇస్తున్న నేపథ్యంలో లోకేశ్ ఢిల్లీ పర్యటన చర్చనీయాంశం అవుతోంది. అంతే కాదు హస్తిన టూర్‌లో లోకేశ్ ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయ్యారన్న టాక్ పొలిటికల్ డిస్కషన్ పాయింట్ అయింది.ఢిల్లీలోని సీఎం చంద్రబాబు అధికార నివాసంలో ప్రశాంత్ కిశోర్, లోకేశ్ భేటీ రెండు గంటల పాటు సాగిందని చెబుతున్నారు. ఏపీ రాజకీయాలపై చర్చించుకున్నారని అంటున్నారు. ఏపీలో ఎనిమిది నెలల కూటమి పాలనపై పబ్లిక్ టాక్ ఎలా ఉందో ఆరా తీశారట లోకేశ్. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుండటంపైనా చర్చ జరిగిందట. ఏపీలో కూటమి ప్రభుత్వం జనంలోకి మరింతగా వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై లోకేశ్‌కు కొన్ని సూచనలు చేశారట పీకే. టీడీపీ తన అధికారాన్ని మళ్ళీ నిలబెట్టుకోవాలన్నా వైసీపీ పుంజుకోకుండా ఎలాంటి స్ట్రాటజీపై పీకే సజెషన్స్ ఇచ్చారట. తన ఐడియాస్‌ను లోకేశ్‌తో షేర్ చేసుకున్నారట ప్రశాంత్ కిశోర్.లోకేశ్, పీకే భేటీలో తెలంగాణ పాలిటిక్స్ మీద కూడా డిస్కషన్ జరిగినట్లు టాక్. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో టీడీపీ స్కోప్ ఉందా..ఏయే జిల్లాల్లో టీడీపీకి పట్టుందనే అంశాలపై ఆరా తీశారట లోకేశ్. రాబోయే రోజుల్లో తెలంగాణ పాలిటిక్స్‌లో కింగ్ మేకర్‌గా ఉండాలని భావిస్తున్న టీడీపీ త్వరలోనే యాక్టివిటీని స్పీడ్ చేయాలనుకుంటుంది. రాబోయే ఉఊఓఅ ఎన్నికల్లో పోటీకి కూడా సైకిల్ పార్టీ ఆసక్తికగా ఉందట. అందులో భాగంగానే పీకేతో భేటీలో తెలంగాణ రాజకీయాలపై ఆరా తీశారట లోకేశ్.

# రూపాయికి ఏమైంది.....

డాలర్ చుట్టూ ప్రపంచం తిరుగుతోంది. కొన్ని దేశాల్లో లోకల్ కరెన్సీ ఎన్ని కోట్లయినా ఒక్క డాలర్ ముందు దిగదుడుపే. కొన్ని ఆఫ్రికన్ కంట్రీస్ కి ఎవరైనా ఫారినర్స్ వెళ్తే లోకల్ కరెన్సీ కంటే డాలర్లే కావాలంటారు. అట్లుంటది డాలర్ తోని. ఇంటర్నేషనల్ గా ఏ ప్రాబ్లమ్ వచ్చినా గిరాకీ పెరిగేది డాలర్ కే. యుద్ధాలైనా, రోగాలైనా.. పాండమిక్ అయినా, ఎండమిక్ అయినా.. ఏవైనా సరే అంతా అప్పుడు డాలర్, బంగారాన్నే నమ్ముకుంటారు. డాలర్ కు భద్రమైన, ఎక్కడైనా చెల్లే కరెన్సీగా నమ్మకం ఉండడం వల్లే ఇది జరుగుతోంది.డాలర్‌ను వదిలించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనలాంటి దేశాలకు వర్కవుట్ కావడం లేదు. అయితే డాలర్‌పై అతిగా ఆధారపడాల్సిన పరిస్థితిని మాత్రం తగ్గించుకునే రూట్లు వెతుక్కునే పనిలో భారత్ సహా మరికొన్ని దేశాలు ఉన్నాయి. అలా చేసినా ట్రంప్ కు కోపం పెరుగుతోంది. ఆల్టర్నేట్ కరెన్సీ కోసం చూస్తున్న దేశాలను టార్గెట్ చేసి మరీ ఎక్కడ కొట్టాలో అక్కడే గురి చూసి కొడుతున్నారు ట్రంప్. రూపాయి వాల్యూ పెరగాలన్నా, తగ్గాలన్నా కంటికి కనిపించేవి, కనిపించని ఫ్యాక్టర్స్ ఎన్నో బ్యాక్ గ్రౌండ్ లో పని చేస్తూ ఉంటాయి. ప్రెజెంట్ సిచ్యువేషన్ ఎలా ఉందంటే.. డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ తగ్గినా పరేషాన్? తగ్గకపోయినా పరేషాన్ అన్నట్లుగా ఉంది. ఎందుకంటే పడితే ఒకరికి లాభం. పెరిగితే మరొకరికి భారం. చెప్పాలంటే ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్ల మధ్య రూపాయి నలిగిపోతోంది. అందుకే ఇప్పుడు డాలర్ విలువ 87 రూపాయల 8 పైసలుగా నమోదైంది. ఇది రూపాయి చరిత్రలోనే ఆల్ టైమ్ లో. ఒక్క డాలర్ 87 రూపాయలు అంటే తేలిగ్గా తీసుకోవడానికి లేదు. రంగంలోకి దిగాల్సిన పరిస్థితే కనిపిస్తోంది.అమెరికన్ డాలర్ తో పోలిస్తే రూపాయి వాల్యూ ఇంతలా తగ్గడానికి చాలా కారణాలు ఉన్నాయి. ప్రెజెంట్ అయితే సిచ్యువేషన్ ను అబ్జర్వ్ చేస్తోంది ఆర్బీఐ. ఒక అంచనా ప్రకారం ఈ ఏడాది చివరి నాటికి ఒక డాలర్ వాల్యూ 90 రూపాయలకు చేరుతుందనీ అంటున్నారు. అలాగే సర్దుకుపోవడమా.. చక్రం తిప్పడమా అన్నది ఆర్బీఐ, మార్కెట్లు, ప్రభుత్వం చేతిల్లోనే ఉంటుంది. ఎందుకంటే అంతర్జాతీయ మార్కెట్ లో ఏ పని చేయాలన్నా డాలర్ల రూపంలోనే చేయాలి. సో మన రుపీస్ ను ఎక్కువగా ఖర్చు చేయాలి. దీంతో ఒత్తిడి సహజంగానే పెరుగుతుంది.ప్రెజెంట్ రుపీ సిచ్యువేషన్ ను కేంద్రం అబ్జర్వ్ చేస్తోంది. అమెరికా డాలర్ విలువ 87ను దాటినా ఎలాంటి టెన్షన్ అవసరం లేదని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్ కాంత పాండే అంటున్నారు. రూపాయి చుట్టూ జరుగుతున్న ఫ్యాక్టర్స్ పై ఆర్బీఐ ఫోకస్ పెంచిందంటున్నారు. డాలర్ తో పోలిస్తే రూపాయి ఎందుకు ఇంత క్షీణిస్తోందన్న మ్యాటర్ పై ఫోకస్ పెట్టి కొన్ని విషయాలు గుర్తించారు. ఫారిన్ ఇన్వెస్టర్లు దేశీయ స్టాక్స్ అమ్మేసి, నిధులు తీసుకెళ్లిపోతున్నారు. అందుకే రూపీ మారకపు రేటుపై ఒత్తిడి పెరుగుతోందంటున్నారు ఆర్థిక శాఖ కార్యదర్శి. అమెరికా ఆర్థిక వ్యవస్థ స్ట్రాంగ్ గా మారి ఉద్యోగ కల్పన పెరిగింది. నిరుద్యోగం తగ్గింది. సో అక్కడి వడ్డీ రేట్లు నిలకడగా ఉన్నాయి. అందుకే ఫారిన్ ఇన్వెస్టర్లంతా అమెరికా డాలర్ బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఇంట్రెస్ట్ చూపుతుండడంతో మనలాంటి దేశాల నుంచి ఇన్వెస్ట్ మెంట్స్ తీసేసి అక్కడ పెడుతున్నారన్న మాట. జనవరిలో ఏకంగా 48 వేల కోట్లు వెనక్కు పట్టుకెళ్లారు. దీంతో డాలర్ కు డిమాండ్ పెరిగి, రూపాయి డౌన్ అవుతోంది. అటు ముడి చమురు రేట్లు పెరగడం, దాంతో పాటే మన బిల్లు కూడా పెరిగి రూపాయిపైనే ఒత్తిడి పడుతోంది. ఇదే కాదు మనదేశంలో ద్రవ్యోల్బణం పెరిగింది. ఆర్థిక పరిస్థితులు బాగా లేవు. ఇది మరో కారణం. అటు రుపీ వాల్యూ తగ్గడంపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా పార్లమెంటుకు లేటెస్ట్ గా జవాబు ఇచ్చారు. రూపాయి విలువను మార్కెట్టే నిర్ణయించాలన్నారు. డాలర్‌తో పోలిస్తే, రూపాయి వాల్యూ ఇంతే ఉండాలన్న టార్గెట్ ఏమీ పెట్టుకోలేదన్నారు. సో సెంట్రల్ గవర్నమెంట్ స్టాండ్ క్లియర్ గా ఉంది. లెట్స్ వెయిట్ అండ్ సీ అని చూస్తున్నారు.మనదేశం చమురు అవసరాల కోసం చాలా వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. అలాగే ఎలక్ట్రానిక్ గూడ్స్, యంత్ర పరికరాలనూ చాలా వరకు దిగుమతి చేసుకోవాల్సిందే. వాటన్నింటికీ డాలర్లలోనే చెల్లింపులు జరపాలి. అలా చేయడం వల్ల మన ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధిపై ఎఫెక్ట్ పడుతుంది. అలాగే దిగుమతి చేసుకునే వంట నూనెలు, సహజవాయువు, బంగారం, లగ్జరీ కార్లు, గడియారాలు కొనాలన్నా చాలా మోతెక్కిపోతాయి. ద్రవ్యోల్బణం పెరిగి, ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. దీని ఫలితంగా నిత్యావసరాల ధరలు పెరుగుతాయి. ఫారిన్ కరెన్సీలో లోన్లు తీసుకున్న కంపెనీలకు భారం పెరుగుతుంది. వడ్డీ, అసలు తిరిగి చెల్లించడం చాలా కష్టమవుతుంది.దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే వ్యాపార సంస్థల లాభాల్లో కోత పడుతుంది. ఖర్చులు తడిసిమోపెడవుతాయి. స్టాక్‌మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులతో ఇన్వెస్టర్లకు భారీ నష్టాలు తప్పవు. ఇవే కావు.. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా వంటి దేశాలకు ఉన్నత చదువుల కోసం తమ పిల్లలను పంపే తల్లిదండ్రులపై భారం చాలా పెరుగుతుంది. యూనివర్సిటీ ఫీజులు, పిల్లల రోజువారీ ఖర్చుల కోసం ఎక్కువ రూపాయలు పెట్టి వాటిని డాలర్లుగా మార్చి పంపాలంటే తడిసి మోపెడవుతుంది. ఇది భారతీయ తల్లిదండ్రులకు పెను భారమే. లోన్లు, ఇతర అప్పులు ఎక్కువ చేయాల్సి వస్తుందన్న మాట.డాలర్ తో రూపాయి విలువ తగ్గితే మన దేశం నుంచి వస్తువులు, సర్వీసెస్ ఎక్స్ పోర్ట్స్ చేసేవారికి మాత్రం లాభం జరుగుతుంది. మన దేశం నుంచి ఐటీ సేవల ఎగుమతులు చాలా ఎక్కువ. మెడిసిన్స్, వజ్రాభరణాలు, దుస్తులు, ఇంజినీరింగ్ విడిభాగాలు, ఉత్పత్తులు ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. ఈ రంగాల కంపెనీలు మాత్రం ఎక్కువ ఆదాయాలు, లాభాలు నమోదు చేసే వీలుంటుంది. అంటే రూపాయి విలువ తగ్గితే అంతర్జాతీయ మార్కెట్లో మన ఎగుమతులు చాలా తక్కువ ధరలకు లభించి సరకులకు గిరాకీ పెరుగుతుంది.అంటే బయటి వారు ఒక డాలర్ పెడితే ప్రస్తుత లెక్క ప్రకారం 87 రూపాయలకు ఇచ్చినట్లు లెక్క. ఆ లెక్కన మన వస్తువులు కొనే వారికి చాలా బెనిఫిట్ జరుగుతుంది. అదే సమయంలో మన వాళ్లకు ఆర్డర్స్ కూడా పెరుగుతాయి. మరోవైపు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపారాలు చేస్తున్న మనవారు, మనదేశంలోని వారి కుటుంబీకులకు పంపే నగదు వాల్యూ పెరుగుతుంది. అంటే అమెరికాలో ఉద్యోగం చేస్తున్న మనవాళ్లు 1150 డాలర్లు పంపితే ఇండియాలో అది లక్ష రూపాయల వాల్యూకు సమానం అన్న మాట. చాలా డిఫరెన్స్ ఉంది. సో అక్కడి వాళ్లు పంపితే ఇక్కడి వారి సంబంధీకుల కొనుగోలు శక్తి పెరుగుతుంది.ఫైనల్‌గా డాలర్ తో రూపాయి వాల్యూ తగ్గితే లాభాల కన్నా నష్టాలే ఎక్కువ. అంటే ఎక్కువ మందిపై సరుకుల ధరలు పెరిగి ఎఫెక్ట్ చూపుతుందన్న మాట. అయితే డాలర్ కు ఆల్టర్నేట్ పేమెంట్స్ చేసేందుకు ఇండియా మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అదే సమయంలో రూపాయి కరెన్సీని ఇంటర్నేషనల్ లెవెల్ లో నిలిపే ప్రయత్నాలు అంతగా వర్కవుట్ కావడం లేదు. అన్ని దేశాల బ్యాంకుల కరెన్సీ నిల్వల్లో 60 శాతం వాటా డాలర్లదే ఉంటుంది. ఆ నిల్వలు ఆయా దేశాల సొంత కరెన్సీల వాల్యూపైనా ఎఫెక్ట్ చూపుతాయి.కేంద్ర ప్రభుత్వం రష్యా, యూఏఈలతో పాటు మరికొన్ని దేశాలతో రూపాయల్లో ట్రేడ్ మొదలుపెట్టింది. డాలర్‌పై ఆధారపడటం తగ్గితే డాలర్ నిల్వలను భారీగా మెయింటేన్ చేయాల్సిన పరిస్థితి తప్పుతుంది. రూపాయికి అంతర్జాతీయ కరెన్సీగా గుర్తింపు సాధించడానికి కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నా, అది అంతగా వర్కవుట్ కావడం లేదు. డాలర్, యూరోల మాదిరిగా రూపాయి అందరి ఆమోదం పొందకపోవడమే కారణం. భారత్‌కు భారీ వాణిజ్య లోటు కూడా ఉంది. దీంతో మన రూపాయి విలువపై నెగెటివ్ ఇంపాక్ట్ చూపుతోంది. పైగా డాలర్‌ను వదిలేయడం రష్యా, చైనా వంటి వాటితో పోలిస్తే ఇతర దేశాలకు అనుకున్నంత ఈజీ కాదు.రూపాయిని కాపాడుకోవాలంటే కేంద్రం చేయాల్సింది చాలా ఉంది. దేశంలోనే ఇండస్ట్రియల్ ప్రొడక్టివిటీస్ పెంచాలి. స్వదేశంలో పరిశ్రమలకు ఊతమివ్వాలి. ఎగుమతులను ప్రోత్సహించాలి. ఫారిన్ ఇంపోర్ట్స్ పై ఆధారపడడం తగ్గించాలి. దాంతో డాలర్‌కు గిరాకీ తగ్గి వాణిజ్య లోటు దిగి వస్తుంది. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచి చమురు దిగుమతులను భారీగా తగ్గించాలి. ఎందుకంటే మనం డాలర్లలో చెల్లింపులు ఎక్కువగా చేసేది చమురు కోసమే. ఇందుకోసమే ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం ఖర్చు చేయాల్సి వస్తోంది.యూరో, యెన్, యువాన్ నిల్వలను పెంచుకుని డాలర్‌పై ఆధారపడటం క్రమంగా తగ్గించాలి. రూపాయల్లో వాణిజ్యానికి ఇతర దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలి. ఇప్పటికే కొన్ని దేశాలతో ఈ తరహా ఒప్పందాలు ఉన్నాయి. అది రూపాయికి మంచి పరిణామమే. అయితే అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డాలర్‌కు ఆల్టర్నేట్ గా చూసే దేశాలపై 100శాతం టారిఫ్ లు పెంచుతానంటున్నారు. ఇతర దేశాలతో రూపాయితో వాణిజ్యం జరపాలనుకుంటున్న భారత్ ఈ సవాల్ ను ఎలా ఎదుర్కొంటున్నది కీలకం. సో ఫైనల్ గా రూపాయి పతనాన్ని అడ్డుకోవటానికి కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడమే దీనికి పరిష్కారంగా కనిపిస్తోంది.

# వన్ టైమ్ టోల్ పాస్...

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6 (న్యూస్ పల్స్)జాతీయ రహదారులపై ప్రయాణించే మధ్యతరగతి, ప్రైవేట్ కార్ల యజమానులకు టోల్ ఛార్జీల వసూల నుంచి కొంత ఉపశమనం కల్పించేందుకు కేంద్ర రోడ్డు, రవాణా శాఖ సరికొత్త ఆలోచన చేస్తోంది. ఇప్పటి వరకు ఎప్పుడు టోల్ రోడ్డు ఎక్కితే.. అప్పుడు టోల్ ఛార్జ్ వసులూ చేస్తున్నారు. ప్రయాణించే దూరం, వాహనం రకాన్ని బట్టి ఈ టోల్ ఉంటుంది. అయితే.. కొత్త విధానంలో వార్షిక టోల్ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది. ఇది.. మధ్యతరగతి వర్గాలకు, ప్రైవేట్ కార్ల యజమానుల లబ్ధి చేకూర్చనుంది.
కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రతిపాదిస్తున్న "వార్షిక టోల్ పాస్" ఆఫర్ ను తీసుకోవాలంటే.. కారు యజమానులు రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. పాస్ తీసుకున్నప్పటి నుంచి ఆ కారులో 12 నెలల పాటు దేశంలోని టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం పొందుతారు. అదే తీరుగా.. "జీవితకాల పాస్" ఆప్షన్‌ను కూడా ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలుపుతున్నాయి. ఈ విధానంలో.. వాహన యజమానులు ముందుగానే రూ. 30 వేలు ముందస్తు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఈ ఆప్షన్ లో పాసు తీసుకున్న వారికి లైఫ్ టైమ్ అంటే.. 15 సంవత్సరాల పాటు టోల్ పాస్ పొందవచ్చు. జాతీయ రహదారుల ద్వారా ప్రయాణించే ప్రైవేట్ కార్ల యజమానులకు నెలవారీ పాస్‌లు అందిస్తున్నారు. వాళ్లు తీసుకున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే ఈ సౌకర్యం కల్పించగా.. ఇందుకోసం నెలకు రూ. 340 చెల్లించాల్సి ఉంటుంది. అంటే సంవత్సరానికి ఒక్కో కారు యజమాని రూ. 4,080 చెల్లిస్తున్నట్లు. అలాంటి వాళ్లంతా.. ఈ కొత్త ఆఫర్ ద్వారా రూ. 3,000 తోనే, 12 నెలల పాటు టోల్ రోడ్లపై అపరిమిత ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తారని సమాచారం. అంటే.. ఏడాదికి రూ.1,080 ఆదా చేసుకోవచ్చు. ఈ కొత్త ఆఫర్ ను సైతం ఫాస్ట్‌ట్యాగ్ సిస్టమ్‌లోనే అమలు చేయనున్నారు. ఇప్పుడు వాడుతున్న ఫాస్ట్ ట్యాగ్ లోనే సరికొత్తగా ఏడాది, లైఫ్ టైమ్ ఆఫర్లను జోడించనున్నారు. ఫాస్ట్‌ట్యాగ్ ద్వారా ఆ వివరాలు ఆటోమేటిక్‌గా గుర్తించనున్నారు. ఇది నిత్యం టోల్ రోడ్లపై తిరిగే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని కేంద్రం భావిస్తోంది.దేశంలో టోల్ రోడ్లు, వసూలు చేస్తున్న టోల్ రుసుములపై కొంత అసంతృప్తి ఉన్న విషయం అందరికీ తెలుసు. అందుకే.. కేంద్రం సైతం క్రమంగా టోల్ వసూళు లో కొత్త విధానాలు, ఆఫర్లు ప్రకటిస్తోంది. ప్రస్తుత ఆలోచన కార్యరూపం దాల్చితే.. హైవే వినియోగదారులకు టోల్ ఛార్జుల నుంచి మరింత ఉపశమనం కలుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయంపై ఇటీవల ప్రకటన ఇచ్చారు, ప్రైవేట్ కార్ల యజమానులకు వీలుగా, సౌకర్యం కలిగించే ఆఫర్లను తీసుకువస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గత సంవత్సరం 2023-24లో దేశంలో రూ. 55,000 కోట్ల టోల్ ఆదాయం వసూలైంది. ఈ ఆదాయంలో ప్రైవేట్ కార్ల భాగస్వామ్యం కేవలం 8,000 కోట్ల వరకు మాత్రమే ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు. అయితే, టోల్ లావాదేవీలు, వసూళ్ల ధోరణి పరిశీలిస్తే.. 53% లావాదేవీలు ప్రైవేట్ కార్లవే అని తెలుస్తోంది. కానీ టోల్ వసూళ్లలో వాటా కేవలం 21% మాత్రమేగానే ఉంటోంది. అందుకే.. సరికొత్త విధానంలో వీరికి కొంత మేర లబ్ధి చేకూర్చాలని కేంద్రం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.అంతేకాకుండా, టోల్ ప్లాజాలలో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య దాదాపు 60 శాతం ట్రాఫిక్ ప్రైవేట్ వాహనాలదే. అయినప్పటికీ, వాణిజ్య వాహనాల రాకపోకలు పగలు, రాత్రి అంతా దాదాపు సమానంగా ఉంటుంది. ఈయర్లీ పాస్ ఆఫర్ అమలు చేస్తే మొదట్లో నేషనల్ హైవే అథారిటీ కొంత ఆదాయాన్ని కోల్పోవచ్చని అంటున్నారు. అయినప్పటికీ, కొన్ని సంవత్సరాలలో ఈ పాస్‌లకు గిరాకీ పెరుగుతుందని, వాహనదారులు ఈ పాస్ లను తీసుకుంటారని అంటున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కార్ల యజమానులు.. ఈ కొత్త సౌకర్యాన్ని ఉపయోగించుకొని జాతీయ రహదారులపై మరింత దూరం, మరిన్ని ఎక్కువ సార్లు ప్రయాణాలు చేస్తారని అంచనా వేస్తోంది.

# ఉప ఎన్నికల్లో కూటమి మార్క్ విధ్వంసం..
# ప్రచారాస్త్రం చేసుకుంటున్న వైసిపి

విజయవాడ, ఫిబ్రవరి 6రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు ఉప ఎన్నికలు జరిగాయి. వివిధ కారణాలతో ఖాళీ అయిన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డిప్యూటీ మేయర్ పోస్టులకు గత రెండు రోజులుగా ఎన్నికలు జరిగాయి. అయితే మొత్తం పది చోట్ల ఎన్నికలు జరగగా.. అన్నిచోట్ల టిడిపి కూటమి హవా నడిచింది. ఎన్నికలకు ముందు చాలామంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు కూటమి వైపు మొగ్గు చూపారు. మరోవైపు ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి గెలిచేసరికి మరికొందరు చేరిపోయారు. దీంతో ఎక్కడికక్కడే డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు రాజీనామా చేశారు. కూటమి ప్రభుత్వానికి మార్గం చూపారు. ఇంకోవైపు తిరుపతి వంటి చోట్ల కూటమి విధ్వంసాలకు గురిచేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. కార్పొరేటర్ లను ప్రలోభ పెట్టి గెలుచుకున్నారని వైసిపి ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీలతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఆశలు వదులుకుంటోంది.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బహిష్కరణ ఉభయగోదావరి, కృష్ణ- గుంటూరు కు సంబంధించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన సంగతి తెలిసిందే. మరోవైపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక సైతం జరగనుంది. అయితే ఎన్నికలు సైతం సవ్యంగా జరగవని వైసిపి అభిప్రాయపడుతోంది. ఇప్పటికే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించింది వైసిపి. మరోవైపు తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థులను సైతం సిద్ధం చేసింది. గత రెండు రోజులుగా మున్సిపాలిటీలకు సంబంధించి ఉప ఎన్నిక వివాదాలకు దారి తీసిన సంగతి తెలిసిందే. దీంతో విధ్వంసం సృష్టించి.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి కూటమి 10 నెలల మున్సిపల్ పాలకవర్గాలను కైవసం చేస్తుందని వైసిపి ఆరోపిస్తోంది. మున్ముందు స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా ఉంటాయో టిడిపి కూటమి చేసి చూపించిందని చెబుతోంది.అయితే మునిసిపల్ ఉప ఎన్నికలకు సంబంధించి కూటమి వ్యవహరించిన తీరుపై పోరాటం చేయాలని వైసిపి భావిస్తోంది. వైసిపి హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను వైసిపి ఏకపక్షంగా కైవసం చేసుకుంది. కేవలం తాడిపత్రి మున్సిపాలిటీకి మాత్రమే తెలుగుదేశం పార్టీ పరిమితం అయింది. చివరకు చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం మున్సిపాలిటీ సైతం వైసిపి ఖాతాలో పడింది. అయితే అప్పట్లో విధ్వంసం సృష్టించి ఎన్నికల్లో గెలిచారని అప్పటి ప్రతిపక్షం టిడిపి ఆరోపించింది. అటు తర్వాత వచ్చిన జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరించింది తెలుగుదేశం. వ్యవస్థలను అడ్డం పెట్టుకొని వైసీపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని అప్పట్లో ఆరోపించింది టిడిపి.అప్పట్లో టిడిపీ చేసుకున్న ప్రచార అస్త్రాలను ఇప్పుడు వినియోగించుకుంటుంది వైసిపి. ఏపీలో మున్ముందు ఎలాంటి ఎన్నికలు జరిగినా.. అవి విధ్వంసంతో గెలుచుకున్నవి అవుతాయని వైసిపి ప్రచారం చేస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విపక్షం లేకుండా చేయాలన్నదే టిడిపి కూటమి ప్లాన్ అని ప్రచారం చేయడం ప్రారంభించింది. రాష్ట్రంలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తాము అందుకే దూరం కావాల్సి వచ్చిందని కూడా ప్రజల మధ్యకు తీసుకెళ్తోంది. అటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా సవ్యంగా జెరిపి అవకాశం లేదని అనుమానిస్తోంది. మొత్తానికైతే వైసీపీకి ఒక కొత్త ప్రచార అస్త్రం దొరికింది.

# ఫిబ్రవరి 7, 1677.. ఈ తేదీకో ప్రత్యేకత ఉంది

## -348 ఏళ్ల క్రితం ఛత్రపతి శివాజీ హైదరాబాద్ పాతబస్తీకి వచ్చిన రోజు



హిందూ సామ్రాజ్య నిర్మాత శివాజీ మహారాజ్ పేరు విన్నా, ఆయన విరోచిత పోరాటాలు, విజయాలు గుర్తుకు వచ్చినా మన రోమాలు నిక్కపొడచుకుంటాయి.. అలాంటి గొప్ప యోధుడు మన భాగ్యనగరానికి వచ్చారనే ముచ్చట ఆసక్తిని కలిగిస్తోంది కదూ.. అయితే శివాజీ యాత్రా విశేషాలను సంక్షిప్తంగా తెలుసుకుందామా?

మొఘల్ సామ్రాట్ ఔరంగజేబ్ గోల్కొండ సామ్రాజ్యంపై కన్నేశాడు.. మరోవైపు ఛత్రపతి శివాజీ తన దండయాత్రలతో ఔరంగజేబ్ కంటిలో నలుసైపోయారు. శత్రువు శత్రుడు మిత్రుడవుతాడనేది యుద్ధనీతి సూత్రం.. అలా శివాజీకి, గోల్కొండ పాలకుడు అబుల్ హాసన్ తానీషాకు మైత్రి కుదిరింది.. ఇందులో మహామంత్రి మాదన్న, శివాజీ రాయబారి నీరజ్ పంత్ కీలకపాత్ర పోశించారు.. 1677 ఫిబ్రవరి మాసంలో 50 వేల మంది సైనిక బలగంతో గోల్కొండకు వచ్చిన ఛత్రపతి శివాజీకి తానీషా ఘన స్వాగతం పలికారు.. ఇరువురి మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి..

ఛత్రపతి శివాజీ నెల రోజుల పాటు భాగ్యనగరంలో విడిది చేశారు.. ఫిబ్రవరి 7, 1677 నాడు ఆయన శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించుకోవడానికి బయలు దేరారు.. శివాజీ తన అశేష సేనావాహినితో పురానాపూల్ వంతెన మీదుగా మూసీనదిని దాటారు.. ఆ తర్వాత చార్మినార్ ద్వారా మొఘల్ పురాలోని మహంకాళీ మందిరానికి వచ్చారు.. ఈ ఆలయంలో ఛత్రపతి శివాజీ చాలాసేపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ సమయంలో 'జై భవానీ, వీర శివాజీ..' అనే నినాదాలు మార్మోగాయి..

శ్రీశైలం వెళ్లే మార్గంలో ఉన్న మహేశ్వరం శివగంగ ఆలయాన్ని కూడా శివాజీ దర్శించారని తెలుస్తోంది.. మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన శివాజీ, భ్రమరాంబికా దేవీ గర్భాలయంలో ధ్యానమగ్నుడయ్యారు.. ఆ సమయంలో అమ్మవారు ప్రత్యక్షమై శివాజీకి వీర ఖడ్గాన్ని బహుకరించందని చెబుతారు.. శివాజీ మహరాజ్ శ్రీశైలం ఆలయానికి ఒక రాజగోపురం కూడా నిర్మించారు..

శివాజీ భాగ్యనగర రాకకు గుర్తుగా పూరానాపూల్ దర్వాజాకు ఆయన గుర్రపు నాడాలను బిగించారని స్థానికులు చెప్పుకుంటుంటారు.. శివాజీ సందర్శించిన మహంకాళీ మందిరాన్నిగోల్కొండ మంత్రులు అక్కన్న మాదన్నలు కట్టించారు.. తర్వాత కాలంలో ఈ ఆలయం అక్కన్న మాదన్నల పేరుతోనే ప్రసిద్ధి పొందింది.. హైదరాబాద్ నగరంలో పలు చోట్ల ఛత్రపతి శివాజీ విగ్రహాలు కనిపిస్తుంటాయి. అయితే నేటి తరానికి శివాజీ రాక గురుంచి పెద్దగా తెలియదు.. ఆ మహాయోధున్ని మరోసారి గుర్తు చేసుకోవడానికి ఈ రోజు మంచి సందర్భం.

# తప్పు సరే....దిద్దుబాటు ఏదీ

**హైదారాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 6** మొన్నామధ్య కాంగ్రెస్ పార్టీ ఒక పోల్ పెట్టింది. తన ట్విట్టర్ ఖాతాలో ఈ పని చేసింది. కానీ ఆ పార్టీ అనుకున్న దానికంటే వ్యతిరేక ఫలితం వచ్చింది. ప్రజా పాలన కంటే ఫామ్హౌస్ పరిపాలనే బాగుందని మెజారిటీ ఓటర్లు అభిప్రాయపడ్డారు. ఇందులో సహేతుకత ఎంత ఉంది? ఇందులో ఎవరు పాల్గొన్నారు? అనే విషయాలను కాస్త పక్కన పెడితే.. ఈ పోల్ ను భారత రాష్ట్ర సమితి అత్యంత తెలివిగా హైజాక్ చేసింది. దేశ విదేశాలను బాట్ లతో కొట్టి పడేసింది.. ఇక్కడే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా బలాన్ని అంచనా వేయడంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విఫలమైంది. ఆ తర్వాత జరగాల్సిన నష్టం జరిగిపోయింది.ఇదే విషయాన్ని కెసిఆర్ ఇటీవల గజ్వేల్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ప్రముఖంగా ప్రస్తావించారు. నేను కొడితే మామూలుగా ఉండదని కాంగ్రెస్ పార్టీ నాయకులకు హెచ్చరికలు పంపారు. అంతేకాదు ట్విట్టర్లో పెట్టిన పోల్ ను ప్రముఖంగా ప్రస్తావించారు. కెసిఆర్ లాంటి నాయకుడికి ఈ పోల్ లో ఉన్న నిజాలు ఎంత? దీనికున్న పారదర్శకత ఎంత? అనే విషయం తెలుసు. సోషల్ మీడియాలో ఇలాంటి పోల్స్ వల్ల జరిగే ప్రయోజనం కూడా ఉండదని తెలుసు. అయినప్పటికీ కూడా సోషల్ మీడియా ప్రభావం తెలుసు కాబట్టి కెసిఆర్ ఆ విషయాన్ని పదే పదే ప్రస్తావించారు. కానీ సోషల్ మీడియా గొప్పతనాన్ని.. దానివల్ల ఉన్న ఉపయోగాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తించలేకపోతోంది. అందువల్లే అధికారంలో ఉన్నప్పటికీ తన సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేసుకోవడంలో పూర్తిగా విఫలమవుతోంది. చివరికి భారతీయ జనతా పార్టీ కూడా సోషల్ మీడియాలో అత్యంత బలంగా ఉంది. యూట్యూబ్ ఛానల్స్, వెబ్ సైట్లు ఇతరత్రా వాటితో భారతీయ జనతా పార్టీ తనకు అనుకూలంగా ప్రచారం చేసుకుంటున్నది. జాతీయ అంశాలు, రాష్ట్రీయ అంశాలకు ఇందులో ప్రాధాన్యమిస్తుంది. ఇక భారత రాష్ట్ర సమితి కూడా తనకు అనుకూలంగా ఎన్నో యూట్యూబ్ ఛానల్స్ ను మలచుకుంది..వెబ్ సైట్ ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక ట్విట్టర్ హ్యాండిల్స్ అయితే కొన్ని వందల ఖాతాలు ఉన్నాయి. వీటన్నిటిని కూడా భారత రాష్ట్ర సమితి చాలా తెలివిగా నిర్వహిస్తున్నది. సోషల్ మీడియాలో ఎంత గాలి పోగేయాలో.. అంతలా చేస్తోంది.ఇటీవల నిర్వహించిన పోల్ వల్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్రమైన నష్టం జరిగింది. అయినప్పటికీ ఆ పార్టీ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించడం లేదు. పైగా ఏదో జరిగిపోయింది అన్నట్టుగా ఉంటుంది. అయితే ఇప్పుడు సోషల్ మీడియా చైర్మన్ ను మార్చుతారని.. మరో కొత్త వ్యక్తిని నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ గనుక ఇదే జరిగితే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా ముందు ఓడిపోయినట్టు కాంగ్రెస్ ఒప్పుకోవాల్సి ఉంటుంది.. దీనిని భారత రాష్ట్ర సమితి మరింత బలంగా ప్రచారం చేసుకుంటుంది.. అప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా తల వంపులకు గురికావాల్సి ఉంటుంది. మరోవైపు సోషల్ మీడియా చైర్మెన్ పోస్ట్ కోసం ఇద్దరు ముగ్గురు నాయకుల మధ్య తీవ్ర పోటీ ఉందని తెలుస్తోంది. వారంతా కూడా ఎవరికివారు బల ప్రదర్శన చేస్తున్నట్టు సమాచారం.. ఒక నాయకుడు అయితే నేరుగా ఓ కేబినెట్ ర్యాంక్ మంత్రితో దీపా మున్షి ని కలిసినట్టు ప్రచారం జరుగుతోంది. ఇంకొక నాయకుడు అయితే తన గాడ్ ఫాదర్ ద్వారా కేసి వేణుగోపాల్ కు ఫోన్ చేయించినట్టు సమాచారం. ఇలా పదవుల కోసం నాయకులు కొట్లాడుకుంటూ.. ఆయాచిత బలాన్ని అందించే సోషల్ మీడియా విభాగాన్ని పక్కనపెడుతున్నారు. దానిని బలోపేతం చేసుకోకుండా పరువు తీసుకుంటున్నారు. ఇలాగే అయితే కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం బలోపేతం కావడం కాదు కదా.. నానాటికి బలహీనమవుతుంది. ఇందులో ఏమాత్రం అనుమానం లేదు.

# గొప్ప స్ఫూర్తిప్రదాత ఆదర్శమూర్తి రమాబాయి అంబేద్కర్

## -నేడు ఆమె జయంతి



రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబెద్కర్. ఈమె ఫిబ్రవరి 7న,1898 లో జన్మించింది. మాత రమాబాయి ప్రపంచ మేధావిని తీర్చిదిద్ది దేశానికే దీపమయ్యారు. రమాభాయి బాబా సాహెబ్ ను గుర్తించినంతగా తన స్వంత జాతి ప్రజలు బాబా సాహెబ్ విజయాలకు కారణమైన రామబాయిని గుర్తించలేదనే చెప్పాలి. తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ ని ఒక మేను పర్వతంగా తాను నిలబెట్టింది. డాక్టర్ అంబేద్కర్ గారి ఒకొక్క మెట్టు వెనుక రమాబాయి అమ్మ పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయలున్నాయి. బాబా సాహెబ్ ఇదంతా గుర్తించారు. ఆమెకు గుర్తుగా 1941 ఆయన వ్రాసిన 'థాట్స్ ఆన్ పాకిస్తాన్' పుస్తకాన్ని అంకితమిచ్చారు. అతి తొందరగా "నా "అనుకునే వారిని పోగొట్టుకున్న రమాబాయితో బాబా సాహెబ్ వివాహం 1906 లో బైకుల్లా మార్కెట్ లో జరిగింది అప్పుడు బాబా సాహెబ్ కి పద్నాలుగు ఏళ్ళు, రమాబాయికి తొమ్మిది ఏళ్ళు. అతి చిన్నవయసులోనే వివాహం జరగడం వలన రమాబాయి చదువుకు దూరం అయ్యింది. బాబా సాహెబ్ తనకు చదువు చెప్పించాలని ప్రయత్నం చేయడం జరిగింది, ఈ ప్రయత్నంలో ఆమె కొద్దిగా వార్త పత్రికల హెడ్ లైన్ లు చదవవలగడం నేర్చుకుంది. తన పెళ్లి తరువాత బాబా సాహెబ్ మెట్రిక్యులేషన్ పాస్ అయ్యారు. డాక్టర్ అంబెద్కర్ గారికి ఎల్లవేళలా తోడుంటూ ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ జీవనం సాగించడం జరిగింది. ఉన్నత చదువులకు బరోడా రాజు ప్రోద్బలం తో బాబా సాహెబ్ లండన్ వెళ్లడం జరిగింది. ఆ సమయంలో ఇంటి బాధ్యతలు రమాబాయి ఒక్కరే నెరవేర్చుకున్నారు. బాబా సాహెబ్ ఉన్నత చదువులకోసం తాను ఎన్నో బాధలను అనుభవించింది. ఇల్లు గడవని స్థితిలో రమాబాయి పిడకలు చేసి అమ్మేవారు ఆ డబ్బులతో ఇల్లు గడిచేలా చూడటమే కాకుండా అందులో కొంత డబ్బు డాక్టర్ అంబెద్కర్ కి పంపించేవారు. ఆమె జీవిత కాల కష్టమే ఈ రోజున రాజ్యాంగం ద్వారా హక్కులు అణగారిన వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అనడంలో సందేహం లేదు.

ఈ విషయాలు స్వయంగా డాక్టర్ అంబెద్కర్ గారు 3 ఫిబ్రవరి 1928 న బహిష్కృత భారత్ పక్ష పత్రికలో తన సంపాదకీయంలో రాశారు. ఒకొక్కరుగా తన బిడ్డలు రాలి పోతున్నా మొక్కవోని ధైర్యం రమాబాయి సొంతం, ఎంతటి బాధనైన తన గుండెల్లోనే దాచుకుని బాబా సాహెబ్ కి ధైర్యాన్నీ నూరిపోసేవారు. 1907 నుండి మొదలయిన బాబా సాహెబ్ చదువు ప్రస్థానం 1953 ఉస్మానియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ తో ముగిసింది. ఇవి సాధించటానికి వాళ్ళు ఇద్దరూ కారణమే, ఈ ప్రతీ చదువు వెనుక రమాబాయి త్యాగం ఉంది. బాబా సాహెబ్ లండన్ కి వెళ్తున్నపుడు రమాబాయి గర్భవతిగా ఉంది. రమాబాయి అమ్మ యొక్క కుమారుడు 'రమేష్' చనిపోయారు, 'గంగాదర్' చనిపోయారు, ఒక్కగానొక్క ఆడ కూతురు 'ఇందు' చనిపోయారు, చివరివారు బాబా సాహెబ్ కి అత్యంత ఇష్టుడు చిన్నవాడు అయినా 'రాజ్ రతన్' కూడా చనిపోయాడు, యశ్వంత్ అంబేద్కర్ ఒక్కరే మిగిలాడు. బాబా సాహెబ్ జీవితం అంటే పోరాటం ఆ పోరాటంలో తనతో పాటు రమాబాయి అమ్మకూడా తన వంతు పనిచేసింది. రమాబాయికి చదువు విషయంలో బాబా సాహెబ్ ని చూసి గర్వపడేది.

అసమాన ఆయన ప్రతిభను చూసి నివ్వెర పోయేది. సమానత్వం కోసం ఆయన పడుతున్న తపనకు చలించిపోయేది. ఇదంతా చేస్తూ ఆయన ఆరోగ్యనీ కాపాడుకోలేక పోతున్నారు అంటూ అనుక్షణం తపన పడేది. రమాబాయి అమ్మ అంటే త్యాగనీ, రమాబాయి అమ్మ అంటే ఒక పోరాటం, చివరకు 1935 మే 27న ఆమె తుదిశ్వాస విడిచారు.

ఆమె మరణించిన తర్వాత అంబేద్కర్ కన్నీరుమున్నీరుగా విలపించారు. చివరకు సన్యాసం తీసుకోవాలని భావించారు. ఎంతోమంది మిత్రులు నచ్చచెప్పి అంబేద్కర్‌ని మామూలు మనిషిగా మార్చారు. ఈవిధంగా కటికదారిద్ర్యంలో జీవితం కొనసాగించిన రమాబాయి ఏ రకమైన ప్రలోభాలనూ తన దరిదాపుల్లోకి రానివ్వలేదు. తన భర్త బారిష్టరైనా ఆమె పిడకలు వేసి సంసారాన్ని నడిపించారు. ఆమె ఇవన్నీ చూస్తూ కేవలం తన బాధ్యతలను నెరవేరుస్తున్నానని అనుకున్నాను.

కాని తనకు తెలియకుండానే ఆత్మగౌరవంతో, మానసిక నిబ్బరంతో జీవించారు. ప్రపంచమేధావి అయిన అంబేద్కర్ జీవన గమనంలో రహదారిగా మారారు. ఇలాంటి ధన్యజీవి రమాబాయి అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం.

# లోకల్ బాడీ ఎన్నికల అడుగులు

హైదారాబాద్, ఫిబ్రవరి 6, తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతోంది. రెండువారాల్లో నోటిఫికేషన్ వస్తుందన్న వార్తలు హంగామా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార పార్టీ వేగంగా అడుగులు వేస్తోంది. ఎమ్మెల్యేలతో సమావేశం కావాలని పార్టీ నిర్ణయించింది. ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ కూడా హాజరుకానున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ చేసింది అధికార కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీ నేతలు భావించిన మాదిరిగానే ముందుగా కులగణన రిపోర్టును అసెంబ్లీ పెట్టి చర్చించింది ప్రభుత్వం. రాజ్యాంగం ప్రకారం తెలంగాణ ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని కేంద్రం ఆమోద ముద్ర వేయాలి. లేకుంటే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కేటాయిస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు పార్టీ ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్‌రెడ్డి, ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమావేశం కానున్నారు. ఎమ్మెల్యేలను జిల్లాల వారీగా నాలుగు గ్రూపులుగా విభజించనున్నారు. ఆ తర్వాత వారితో సమావేశం కానున్నారు. వీలైతే ఒక్కొక్కరితో ఇండివిడ్యువల్‌గా మాట్లాడే అవకాశమున్నట్లు గాంధీ భవన్ వర్గాల మాట.తొలుత జిల్లాలు, నియోజకవర్గాల వారీగావున్న సమస్యలపై తొలుత చర్చించనున్నారు. ఎమ్మెల్యేల సమస్యలను తెలుసుకోనున్నారు. ఇదిలావుండగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది ఎమ్మెల్యేలు దానం ఇంట్లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో దానిపై కూడా చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. వీలైతే బుధవారం లేదంటే గురువారం దీపాదాస్ మున్షీ హైదరాబాద్‌కు రానున్నట్లు పార్టీ వర్గాల మాట.ఎమ్మెల్యేలతో సమావేశం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలపై క్లారిటీ రావచ్చని అంటున్నారు కొందరు నేతలు. అదే జరిగితే రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికలపై నగారా మోగడం ఖాయమని అంటున్నారు. ఇవేకాకుండా పార్టీ పరంగా ఉన్న అంశాలను సైతం చర్చించనున్నట్లు అంతర్గత సమాచారం.

# తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీస్



హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 6, కాంగ్రెస్ పార్టీపై ఎమ్మెల్సీ మల్లన్న తిరుగుబాటు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. కొన్ని సామాజికవర్గాలపై ఆయన చేస్తున్న వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పడుతోంది. కులగణన నివేదికకు ఆయన నిప్పు పెట్టడంతో దుమారం రేగింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ప్రారంభమయింది. కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంది. ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వివరణ ఇచ్చిన వెంటనే ఆయనపై సస్పెన్షన్ వేటు వేసేందుకు సిద్దమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సంకేతాలు పంపుతోంది. అయితే తనకు నోటీసులు జారీ చేయడంపై తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బీసీలదని.. బీసీలను బయటకు పంపుతారా అని ఆయన ప్రశ్నించారు. తనను సస్పెండ్ చేస్తే కాంగ్రెస్ పార్టీని బీసీలు పండబెట్టి తొక్కుతారని హెచ్చరించారు.షోకాజ్ నో టీసులు జారీ చేసినా ఆయన ఇలా మాట్లాడుతూండటంతో కాంగ్రెస్ హైకమాండ్ ఇక చర్యలు తీసుకోక తప్పని పరిస్థితుల్లో పడింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఉండి ఇష్టం వచ్చినట్లుగా ముఖ్యమంత్రిని, సొంత ప్రభుత్వాన్ని, సొంత పార్టీని విమర్శిస్తున్నారు తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ . ఇటీవల బీసీ వర్గాల సమావేశాలు పెట్టుకుంటూ కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారు. మిర్యాలగూడలో నిర్వహించిన బీసీ గర్జన సభలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టార్గె?ట చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఆఖరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డని మల్లన్న జోస్యం చెప్పారు. వరంగల్ బీసీ సభకు ఆయన హెలికాప్టర్ లో హాజరయ్యారు. అక్కడ ఘోరమైన బాషతో విరుచుకుపడ్డారు. రెడ్లు, వెలమలు అసలు తెలంగాణ వారే కాదన్నారు. ఇతర కులాల్ని టార్గెట్ చేసి ఆయన ఘాటు భాషను వాడారు. ఈ ఒక్క విషయంలోనే కాదు.. కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ ప్రకటించింది. అయితే తీన్మార్ మల్లన్న వ్యతిరేకించారు. బీసీ సంఘాల ఓట్లు అడగకుండా నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని కాంగ్రెస్ కు సవాల్ విసిరారు. బీసీల ఓట్లు మాకు వద్దని చెప్పే దమ్ము రెడ్లకు ఉందా అని ప్రశ్నించారు. అంతకు ముందు గ్రూప్ వన్ విషయంలోనూ ప్రభుత్వాన్ని విమర్శించారు. కులగణన రిపోర్టుపై ఘోరమైన వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ శ్రేణుల్ని కూడా అసంతృప్తికి గురి చేస్తోంది. తీన్మార్ మల్లన్నకు సీఎం కావాలన్న లక్ష్యం ఉంది. అందుకే తాను బీసీ కావడమే ప్లస్ పాయింట్ గా పెట్టుకున్నారని చెబుతున్నారు.ఈ క్రమంలో ఆయనను భరిస్తే కాంగ్రెస్ పార్టీకే నష్టమని అగ్రనేతలు భావిస్తున్నారు.

# నో ... నెవర్...వద్దు

హైదారాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 6, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలతో పాటు ఖమ్మం, వరంగల్, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి . రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాల్లో , ఒక పట్ట భద్రుల స్థానానికి నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలైంది. ఆ ఎన్నికల్లో గులాబీ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందా? లేక ఎవరికైనా మద్దతు ఇస్తుందా అనేది చర్చగా మారింది. ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో అసలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తుందా లేదా అనే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో నడుస్తోంది. ఇంతకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వ్యూహం ఏంటి అనేది రాజకీయ వర్గాలకు అంతుపట్టకుండా తయారైంది.అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలకే పరిమితమై అధికారం కోల్పోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోవడంతో పాటు ఏకంగా సగం స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడంతో గులాబీ కేడర్ పూర్తిగా ఢీలపడిపోయింది.ఆ తర్వాత జరిగిన ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఉప ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోలేకపోయింది. అందుకే త్వరలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టేందుకు పార్టీ పెద్దలు సంకోచిస్తున్నారంట. నాలుగు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కాంగ్రెస్ పార్టీకి సిట్టింగ్ స్థానంగా ఉంది. గత ఎన్నికల్లో జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిచారు. అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉంది.అయితే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారికంగా అభ్యర్థిని నిలబెట్టలేదు. అప్పట్లో వేరే అభ్యర్థికి మద్దతు ఇచ్చింది. ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తుంది అనేది చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ టికెట్ కోసం నేతలు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ చిలుముల రాకేష్ కుమార్, టీఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దేవీప్రసాద్, ప్రయివేటు విద్యాసంస్థల సంఘం నేత శేఖర్‌రావు టిక్కెట్ ఆశిస్తున్నారు. వారు కేసీఆర్ ను కలిసి తమకు పోటీ చేసే అవకాశం కల్పించాలని ఇప్పటికే కోరారు.ఇక కరీంనగర్, నిజామాబాద్ , మెదక్, ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి గతంలో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున పాతూరి సుధాకర్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. అధికారంలో ఉన్నప్పుడే ఓడిపోయిన ఆ స్థానం నుంచి ఇప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థి రంగంలోకి దిగడం అనుమానమే అంటున్నారు. ఖమ్మం, వరంగల్ , నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో పిఆర్‌టియూ నుండి గెలిచిన పూల రవీందర్ బీఆర్ఎస్‌లో చేరారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసిన పూల రవీందర్ పరాజయం పాలయ్యారు. దాంతో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారికంగా అభ్యర్థులను నిలబెడుతుందా లేదా అన్నది క్లారిటీ లేకుండా పోయింది.ఎన్నికల్లో పోటీపై గులాబీ పార్టీ ముఖ్య నేతలు సైలెంట్ గా ఉంటున్నారు. బీజేపీ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో తమ అభ్యర్థులను ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ సైతం తమ అభ్యర్థులపై కసరత్తులు చేస్తోంది. మెదక్ , కరీంనగర్ , నిజామాబాద్ , ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ అభ్యర్థిని ప్రకటించింది .. ఇక కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం పరిధిలోనే కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. కవిత ఎమ్మెల్సీగా అక్కడ నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయినా ఈ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ సంశయిస్తుండటం ఆ పార్టీ దైన్య స్థితికి అద్దం పడుతోందంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏడాదిలోనే ప్రజల్లో వ్యతిరేకత పెరిగిపోయిందని బీఆర్ఎస్ ఉదరగొడుతుంది. అయినా ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండటంతో.. కేసీఆర్ వ్యవహా శైలిలో ఇంక మర్పురాలేదని, అదే ఒంటెద్దు పోకడ పోతున్నారని గులాబీ శ్రేణులు గుర్రుగా కనిపిస్తున్నాయి.

# 5 లక్షల మంది గులాబీ



హైదారాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 6,ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు ఇటీవల జనగామ బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు వచ్చినప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రదర్శించిన ఉత్సాహమిది. అధికారం కోల్పోయాక ఇలాంటి స్టేట్‌మెంట్లు వివిధ సందర్భాల్లో ఇచ్చారు కేసీఆర్. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆయన బయటకు రాకపోయినా కేటీఆర్, హరీశ్ రావులు ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నా.. వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా.. బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.ఆ క్రమంలో అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే కేసీఆర్‌పై చిర్రుబుర్రు లాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనైపోయింది. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. అయితే వారి అనుమానాలు పటాపంచలు చేస్తూ గులాబీబాస్ నిజంగానే ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చే పనిలో పడ్డారంట.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వం కోల్పోయాక తొలిసారి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టబోతున్నట్లు పార్టీ వర్గాలు నమ్మకంగా చెప్తున్నాయి. ఏడాది పాలన తర్వాత కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యాలపై నిలదీసేందుకు ఆయన బయటకు వస్తున్నారంట. బహిరంగసభను తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లోనే నిర్వహించాలని కేసీఆర్ ఫిక్స్ అయ్యారంట. అందుకు తగిన ప్రాంగణం చూడాలని పార్టీ శ్రేణులకు ఆదిశించినట్టు తెలుస్తుంది.అధికారం కోల్పోయాక మాజీ ముఖ్యమంత్రి పాల్గొననున్న గజ్వేలు బహిరంగ సభకు 5 లక్షల మందిని సమీకరించాలి గులాబీపార్టీ టార్గెట్‌గా పెట్టుకుందంట. మెదక్ జిల్లాలోని గజ్వేలు నియోజకవర్గంలో అంతమంది పట్టే సభా స్థలి కోసం పార్టీ వర్గాలు అన్వేషిస్తున్నాయంట. ఇక గజ్వేలులోనే సభ పెట్టడానికి కారణముందంటున్నారు. 5 లక్షల మందిని సభకు తరలించడం అంటే వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారమే. అదీ ఎలాంటి పొలిటికల్ హడావుడి లేని తరుణంలో అంత మందిని సమీకరించాలంటే తడిసిమోపెడవుతుంది.వేరే చోట ఎక్కడైనా సభ పెడితే జనసమీకరణ కష్ట సాధ్యమవుతుంది కాబట్టి గజ్వేలునే సెలెక్ట్ చేశారంట. గజ్వేలు ఎమ్మెల్యేగా కేసీఆర్ మూడో సారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అది కాక గజ్వేలుని ఆనుకొని ఉన్ని సిద్దిపేట ఎమ్మెల్యేగా మాజీ మంత్రి హరీష్‌రావు ఉన్నారు. దాంతో మామాఅల్లుళ్లు ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్ల నుంచే మెజార్టీ జనాన్ని సమీకరిస్తే .. మిగిలిన ప్రాంతాల నేతలు అటు ఇటుగా వ్యవహరించినా పెద్దగా ఫరక్ పడదన్న ముందుచూపుతోనే గజ్వేలును ఎంపిక చేశారంటఅందుకు అనుగుణంగానే సభ నిర్వహణకు గులాబీ పార్టీ కసరత్తు చేస్తోందట. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యమే అజెండాగా ఈ సభను నిర్వహించాలని కారు పార్టీ భావిస్తోంది. ఇటీవల ఫాంహౌస్‌లో మాట్లాడినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం తీరును తాను ఇన్ని రోజులు మౌనంగా, గంభీరంగా చూస్తున్నానని.. తాను కొడితే మామూలుగా ఉండదని, గట్టిగా కొట్టడం తనకున్న అలవాటని డైలాగ్ వేశారు. తాను పదేళ్లు అధికారంలో ఉండి కూడా పూర్తి చేయలేని ప్రాజెక్టుల గురించి వదిలేసి సంగమేశ్వర, బసవేశ్వర పనులు ఆగిపోయాయన్నారు. ౫ాఒఃఅ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, కూలిన కాళేశ్వరం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారు. దాంతో గజ్వేలు సభలో ఆయన ఏ సబ్జెక్టులపై ఫోకస్ పెడతారన్నది ఆసక్తి రేపుతోంది.అదలా ఉంటే ఉన్నట్టుండి కేసీఆర్ బయటకు రావడం. బహిరంగ సభ పెడతాను అనడం వెనక ఉన్న వ్యూహం ఏంటన్నది చర్చనీయాంశంగా మారింది. ఓవైపు పార్టీ ముఖ్యనేతలను కేసులు వెంటాడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలు, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలకు సంబంధించి కేసీఆర్‌కు ఉచ్చు బిగుసుకునే పరిస్థితి కనిపిస్తుంది ? ఇప్పటికే ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఢిల్లీ లిక్కర్ కేసు విచారణలో ఉండగానే.. మరో లిక్కర్ స్కామ్‌లో కవిత పేరు వినిపిస్తుంది.. కేరళలో మద్యం కుంభకోణంలో సైతం కవిత ప్రమేయం ఉందని కేరళ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.పార్టీని నడిపిస్తున్న ముఖ్యనేతలు కేసులు, ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దాంతో అసలే వరుస ఓటముల భారంతో కుంగి పోతున్న కారు పార్టీ క్యాడర్ మరింత ఢీలా పడిపోతుంది. మరోవైపు బ్రేకులు లేకుండా కొనసాగుతున్న వలసలు కార్యకర్తలను మరింత గందరగోళంలోకి నెడుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థులు కరువైనా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు. అది దృష్టిలో పెట్టుకునే కేసీఆర్ కాస్త లేట్ అయినా యాక్టివ్ అవ్వాలని చూస్తున్నారంట. పార్టీ లీడర్స్‌ను, క్యాడర్‌ను యాక్టివ్ చేయడానికే కేసీఆర్ బహిరంగసభ ప్లాన్ అనే చర్చ నడుస్తోంది. ఎలాగైనా సరే బహిరంగ సభను సక్సెస్ చేసి పార్టీ శ్రేణుల్లో భరోసా నింపాలని కేసీఆర్ పట్టుదలతో ఉన్నారంట. మరి చూడాలి గజ్వేలు సభతో ఆయనేం సాధిస్తారో?

# పదవ తరగతి విద్యార్థి ఇంటికి వెళ్లిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు వేకప్ కాల్ చేసి విద్యార్థి ఇంటి డోర్ కొట్టి విద్యార్థిని నిద్రలేపారు. భరత్ చంద్ర చారి అంటూ విద్యార్థిని పిలుచుకుంటూ విద్యార్థి ఇంటికి వెళ్లారు కలెక్టర్. విద్యార్థికి నా సొంత ఖర్చులతో పదవ తరగతి ఎగ్జామ్స్ వరకు ప్రతి నెల 5000=00 రూపాయలు చొప్పున ఇస్తా అని హామీ ఇచ్చారు. ఫిబ్రవరి నెలకు గారు ఐదు వేలరూపాయలు ఇచ్చారు. విద్యార్థికి చదవడానికి ఒక చైర్ మరియు రైటింగ్ పాడ్ ఇచ్చారు. నేను జిల్లా కలెక్టర్ ని వచ్చాను. ఎలా చదువుతున్నారు అంటూ విద్యార్థితో మాట్లాడారు. పదవ తరగతి అనేది విద్యార్థికి మైలు రాయి లాంటిది. మీ అమ్మ నిన్ను ఇంత కష్టపడి చదివిస్తునందుకు నువ్వు పదవ తరగతిలో మంచి మార్క్స్ సాధించి మీ అమ్మ కి సంతోషాన్ని ఇవ్వాలని సూచించారు. పదవ తరగతిలో కష్టపడి చదివి పాస్ అయితే జీవితంలో విజయానికి తొలి మెట్టు అవుతుంది. కష్టపడి చదివి తల్లితండ్రులకు , గురువులకు, మరియు జిల్లా కి మంచి పేరు తీసుకరావాలని సూచించారు.

# రేషన్ కార్డులకు నిబంధనల కిరికిరి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 6** తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది.తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. పిల్లల పేర్లు జోడింపు, మరణించిన వారి పేర్లు తొలగింపు..ఇలా రేషన్ కార్డులో మార్పు చేర్పుల కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణతో పాటు జారీ ప్రక్రియ ప్రారంభించింది. జనవరి 26న మండలానికి ఒక గ్రామం చొప్పున కొత్త రేషన్ కార్డులు జారీ చేశారు. ఇక కొత్త రేషన్ కార్డులకు మార్గం సుగుమం అయ్యిందని దరఖాస్తుదారులు భావించారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది.కొత్త రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వం నూతన నిబంధనలను అమలులోకి తెచ్చింది. 360 డిగ్రీ సాఫ్ట్వేర్ తో రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న వారి ఆదాయ వివరాలను ఆధార్ కార్డు సాయంతో స్కాన్ చేస్తున్నారు. దీంతో దరఖాస్తుల ఆదాయ వివరాలు, వారికి కారు ఉన్నా, ప్లాట్లు, ఇళ్లు ఉన్నా స్పష్టంగా తెలుస్తుంది. ఎక్కువ ఆదాయ వనరులు ఉన్న వారి దరఖాస్తులను అధికారులు తిరస్కరణ జాబితాలో పెడుతున్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు... ఆదాయ లెక్కింపు విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు మార్చి అందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇటీవల మండలానికి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా వంటి పథకాలు అమలుచేశారు. కొత్త కార్డులు పొందిన వారికి వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల్లో బియ్యం, ఇతర సరకులు పంపిణీ చేయనున్నారు. పదేళ్ల నుంచి కొత్త కార్డులు, మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ప్రజాపాలన, కుటుంబ సర్వేలో అనేక మంది కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఎంత మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తుందోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తం అవుతోంది

# కులగణనలో శాస్త్రీయత ఎక్కడ

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 6** ,మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫోన్ చేశారని.. మళ్లీ కలిసి పని చేయాలని పిలిచారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై ఈటల రాజేందర్ స్పందిస్తూ.. ఫుల్ క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఈటల తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ తనకు ఫోన్ చేసి పిలిచారంటూ చక్కర్లు కొడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. తానంటే గిట్టని వారు.. సోషల్ మీడియాలో ఉండే కొందరు సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని ఈటల ఘాటుగా స్పందించారు. ఇందులో ఎలాంటి నిజం లేదని ఈటల రాజేందర్ ఖండించారు.తాను చాలా కాలంగా బీఆర్ఎస్, కేసీఆర్ విషయంలో తన స్పష్టమైన అభిప్రాయాన్ని చెబుతూనే ఉన్నప్పటికీ.. కొంతమంది కావాలనే పనిగట్టుకుని మరీ.. తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది పూర్తిగా బాధ్యత లేని వ్యక్తుల శాడిజమని అభిప్రాయపడ్డారు. తనపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనే త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటనని ఈటల రాజేందర్ హెచ్చరించారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈటల రాజేందర్.. కీలక విషయాలు వెల్లడించారు. మళ్లీ కేసీఆర్ పిలిస్తే వెళ్తారా అంటూ.. జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు ఈటల తనదైన శైలిలో స్పందించారు. తామంతా బాధ్యత ఉన్న రాజకీయ నేతలుగా చెప్పుకొచ్చిన ఈటల.. ఇదేమీ పిల్లల ఆట కాదన్నారు. వాళ్ల పార్టీ వాళ్లది, తమ పార్టీ తమదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావటమే తన లక్ష్యమని ఈటల స్పష్టం చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రోజులో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సరైన సమాచారం లేదని పేర్కొన్న ఈటల రాజేందర్.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ జరిపిన కులగణనలో కూడా శాస్త్రీయత లేదంటూ విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీసీ–ఈ గ్రూప్ తీసుకొచ్చారన్నది తప్పుడు వాదన అని.. నిజానికి ఆతకుముందే కొన్ని ముస్లిం కులాలు బీసీ–బీ గ్రూప్‌లో ఉన్నాయని ఈటల వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిష్పక్షపాత దృష్టి, చిత్తశుద్ధి, సరైన ప్రణాళిక ఏమీ లేదన్నారు.ఒక కమిషన్ ఏర్పాటు చేసి..దానికిచట్టబద్ధతకల్పించి, రాష్ట్రంలో ప్రస్తుతంఉన్నకులాలనుగుర్తించాకే జనగణన చేయాలనిఈటలరాజేందర్ సూచించారు. ఇలాంటివేవీ చేయకుండా కులగణన పేరిట ప్రజలను కాంగ్రెస్ సర్కార్ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. అవగాహన లేనివారు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని.. ఇది ప్రజలకు ఎటువంటి మేలు చేసే కార్యక్రమం కాదని ఈటల రాజేందర్

# న్యూడ్ వీడియోల కోసం యాప్.. మస్తాన్ సాయి దగ్గర పెద్ద ఎత్తున అమ్మాయిల క్లిప్స్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 6** యువతులను ట్రాప్ చేసి.. ప్రైవేటు వీడియోలతో బెదిరింపులకు పాల్పడుతున్న వ్యవహారంలో అరెస్టయిన మస్తాన్ సాయి భాగోతాలు హార్డ్ డిస్కుల కొద్దీ బయటపడుతున్నాయి. హీరో రాజ్ తరుణ్ మాజీ ప్రియురాలు లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మస్తాన్ సాయిని అరెస్టు చేసిన బాచుపల్లి పోలీసులు.. రిమాండ్ రిపోర్టు సమర్పించారు. ఈ రిపోర్టులో మస్తాన్ సాయి అరాచకాల చిట్టా మొత్తం బయటపెట్టారు పోలీసులు. లావణ్య ఫిర్యాదు చేసినట్టుగా ఆమెను హతమార్చేందుకు మస్తాన్ సాయి ప్లాన్ చేసినట్టుగా పోలీసులు నిర్ధారించారు. మస్తాన్ సాయి, అతడి స్నేహితుడు ఖాజాకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్టుగా రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. డ్రగ్స్ తీసుకుని ఆ మత్తులోనే లావణ్య ఇంటికి వెళ్లిన మస్తాన్ సాయి.. వివాదం సృష్టించినట్టు పేర్కొన్న పోలీసులు.. ఎన్డీపీఎస్ సెక్షన్‌ను కూడా జోడించారు.మస్తాన్ సాయి ల్యాప్‌టాప్‌లో ఉన్న లావణ్య వ్యక్తిగత వీడియోలను నటుడు రాజ్‌తరుణ్ గతంలోనే తొలగించగా.. అంతకు ముందే ఆ వీడియోలను ఇతర డివైస్‌లలోకి మస్తాన్ సాయి కాపీ చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. లావణ్యను పలుమార్లు మర్డర్ చేయడానికి మస్తాన్ సాయి యత్నించినట్టుగా విచారణలో వెల్లడైంది. లావణ్య వద్ద ఉన్న హార్డ్ డిస్క్ కోసం ఆమెను చంపేందుకు మస్తాన్ సాయి ప్లాన్ చేసినట్లు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే జనవరి 30వ తేదీన లావణ్య ఇంటికి వెళ్లి చంపేందుకు ప్రయత్నించినట్టు వెల్లడించారు.పోలీసుల దర్యాప్తులో మస్తాన్ సాయి భాగోతాలు బాగానే బయటపడ్డాయి. వీకెండ్స్‌ల్లో తన విల్లాలో భారీగా డ్రగ్స్ పార్టీలు నిర్వహించేవాడు. ఆ పార్టీలకు అమ్మాయిలను పిలిచి.. వారికి డ్రగ్స్ ఇచ్చేవాడు. అమ్మాయిలు డ్రగ్స్, గంజాయిలాంటి మత్తు పదార్థాలు తీసుకుంటున్న సమయంలోనే వీడియోలు రికార్డ్ చేసేవాడు. అమ్మాయిలు మత్తులోకి జారుకున్న తరువాత వారిపై మస్తాన్ సాయి లైంగిక దాడి చేసేవాడు. ఆ సమయంలో వీడియోలు రికార్డు చేసేవాడు. పోలీసులకు అలాంటి వీడియోలు సెల్‌ఫోన్లు, హార్డ్ డిస్కుల్లో కుప్పలు తెప్పలుగా దొరికాయి. మస్తాన్ సాయి సెల్ ఫోన్, హార్డ్ డిస్కులపై ఎఫ్ఎస్ఎల్ బృందం ఇంకా దర్యాప్తు చేస్తోంది.ఫిబ్రవరి 3వ తేదీన లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి మస్తాన్ సాయిని అదుపులోకి తీసుకున్నారు. నటుడు రాజ్‌తరుణ్ తనతో విడిపోవడానికి మస్తాన్ సాయి ప్రధాన కారణమని లావణ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మస్తాన్ సాయి పలువురు అమ్మాయిల వ్యక్తిగత వీడియోలు చిత్రీకరించినట్టు ఆరోపించగా.. విచారించిన పోలీసులు.. గుట్టలుగుట్టలుగా అమ్మాయిల నగ్న వీడియోలను గుర్తించారు. ఇందులో లావణ్యకు చెందిన వీడియోలు కూడా సుమారు 40 వరకు ఉన్నట్టు సమాచారం. మస్తాన్ సాయి సోదరి వివాహానికి వెళ్లిన సమయంలో లావణ్య బట్టలు మార్చుకుంటున్న సమయంలో సీక్రెట్‌గా వీడియో తీయగా.. దాన్ని అడ్డం పెట్టుకుని శారీరకంగా మానసికంగా చాలా ఇబ్బందులు పెట్టినట్టు లావణ్య ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయాన్ని రాజ్ తరుణ్‌కు కూడా చెప్పినట్టు సమాచారం. స్వయంగా సాఫ్ట్ వేర్ అయిన మస్తాన్ సాయి.. ఈ వీడియోల కోసం ప్రత్యేకంగా ఓ యాప్‌నే క్రియేట్ చేసినట్టుగా తెలుస్తోంది. మరోవైపు.. లావణ్యతో సహా పలువురు అమ్మాయి ఈమెయిల్స్ హ్యాక్ చేసి.. వారి సీక్రెట్‌లను తెలుసుకుని.. వాటిని అడ్డం పెట్టుకుని అరాచకాలు చేసినట్టుగా తెలుస్తోంది. కాగా.. మస్తాన్ సాయి భాగోతాలు ఇంకా చాలా ఉన్నాయని.. అవన్నీ తానే స్వయంగా చెప్తానంటూ లావణ్య ఇప్పటికే స్టేట్ మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే.

## అనాథ బాలికల కోసం ప్రభుత్వ బాల సదనం ప్రారంభం

పెద్దపల్లి జిల్లాలోని ఆనాథ బాలికలు, తల్లి, తండ్రిని కోల్పోయిన బాలికలు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదురుకుంటున్న బాలికల కోసం ప్రభుత్వ బాల సదనంను ప్రారంభించినట్లు మహిళ వికలాంగులు వయోవృద్ధుల శాఖ అధికారి పి.వేణుగోపాల్ రావు తెలిపారు. ఇందులో 6 నుండి 18 ఏళ్ల వయస్సు మధ్యలో ఉన్న పిల్లలకు అడ్మిషన్ ఇవ్వనున్నామని తెలిపారు. పూర్తిగా ఉచిత వసతి, భోజనం, బట్టలు అన్ని ఉంటాయని, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి చదివించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి అనాథ బాలికలకు వివాహ వయస్సు వచ్చిన తరువాత సరైన వరున్నిచూసి వివాహం కూడా చేసేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎవరైనా ఉంటే కార్యాలయానికి సమాచారం తెలిపితే, సి.పి.ఎస్ సిబ్బంది వారి వద్దకు వెళ్లి వారిని తీసుకొని వచ్చి బాల సదనంలో చేర్పించి వారి బాగోగులు చుసుకుంటారన్నారు.

## వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

### –మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం

వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కి మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం కృతజ్ఞతలు తెలిపింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం అధ్యక్షులు ఆరేపల్లి రాజేందర్. ప్రొఫెసర్ కాసిం వెంకటేష్, తదితరులు మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని ఆశించారని అన్నారు. దళితుల్లోని అన్ని ఉపకులాలకు సమన్యాయం జరగాలన్న లక్ష్యంతోనే మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటం జరిపారని అన్నారు. ఏళ్ల తరబడి సాగిన పోరాటం అనంతరం సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటిన ఇచ్చిన తీర్పుతో అడ్డంకి తొలగిందని అన్నారు. తీర్పు వెలువడిన మొదటి రోజే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ అమలు చేసే మొదటి రాష్ట్రం తెలంగాణ అవుతుందని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన ప్రకటనకు కట్టుబడి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ప్రక్రియలను కొనసాగింపుగా జస్టిస్ షమీం అఖ్తర్ నేతృతంలో ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేశారని అన్నారు. రిజర్వేషన్ వ్యతిరేక శక్తులు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించిన వాటన్నిటిని అధిగమించి ఇచ్చిన బాట నిలబెట్టుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా అసెంబ్లీ ఆమోదం పొంది బిల్లు చట్ట రూపం దాల్చే ప్రక్రియ మిగిలే ఉందని అన్నారు. వారం రోజుల్లోపు ఈ ప్రక్రియను పూర్తి చేసి కార్యరూపం తీసుకురావాలని అన్నారు. తక్షణమే జీవోను తీసుకొచ్చి ఇప్పటికే ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్ లకి ఈ జీవనం అన్వయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు పురుషోత్తం, మల్లేశం, నటానియల్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాల నుంచి రక్షణ

# పెద్దపల్లి ఏసిపి కృష్ణ




**పెద్దపల్లి ప్రతినిధి:** జిల్లా కేంద్రంలోని రంగంపల్లి వద్దగల జిల్లా కోర్టు పక్క గల్లీలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 6 సీసీ కెమెరాలను పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి గజ్జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి వద్ద 6 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన కాలనీ ప్రజలకు వారు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు అవగాహన కల్పించి, ఇతర ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత పట్టణంలో దొంగతనాలు విపరీతంగా పెరిగాయని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు తగ్గిపోయే అవకాశం ఉంటుందన్నారు. ఇన్స్టాల్ చేసిన సీసీ కెమెరాలను, పనిచేసే విధంగా మెయింటెనెన్స్ చేయాలని, సీసీ కెమెరాలను మొబైల్ కు కనెక్ట్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లేష్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## అడవి దున్న హల్ చల్





యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక అడవి దున్నల అటవీ అధికారులను ముప్పు తిప్పలు ల పెడుతోంది. తాజాగా చౌటుప్పల్ మండలంలో అడవి దున్న ప్రత్యక్షం అయింది. చిన్న కొండూరు, పెద్ద కొండూరు గ్రామాల మధ్య పొలాల్లో అడవి దున్నను స్థానిక రైతులు గుర్తించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో.. అడవి దున్న కోసం అటవీ శాఖ అధికారులు వెతుకుతున్నారు.

# మంథని మహనీయుల చరిత్రను చాటుదాం

### –విగ్రహాలు,వీధులకు పేర్లు, స్వాగత అర్చీలు పెట్టి గౌరవిద్దాం

### –మంథని మాజీ ఉపసర్పంచ్, న్యాయవాది ఇనుముల సత్యనారాయణ



మంథనిపెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో ప్రజా ప్రతినిధులుగా, స్వాతంత్ర సమర యోధులుగా, నిజాం నవాబు పాలనపై పోరాటం చేసిన వీరులుగా తెలంగాణ ఉద్యమ కారులుగా ఉండి మంథని ప్రాంతానికి సేవ చేసి, మంథని కీర్తిని విశ్వవ్యాప్తం చేసి అమరులైన వారిని పార్టీలకు అతీతంగా పలువురు మహనీయులకు విగ్రహాలు, వారి పేర్లపై పట్టణంలోని పలు వీధులకు, రోడ్లకు నామ పలక బోర్డులు ఏర్పాటు చేసి, వారిని నిత్యం స్మరించే విధంగా మంథని మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలని కోరుతూ మంథని మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి,స్థానిక సంస్థలు అడిషనల్ కలెక్టర్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి మంథని మాజీ ఉపసర్పంచ్, న్యాయవాది ఇనుముల సత్యనారాయణ వినతిపత్రం అందించారు.

సందర్భంగా ఇనుముల సత్యనారాయణ మాట్లాడుతూ

ఈ మేరకు చారిత్రక నేపథ్యం కలిగిన మంథని పట్టణం ఎందరో మహనీయులను ప్రజలకు అందించిన చరిత్ర ఉందని కాగా గత పాలకులు,స్థానిక సంస్థల పాలకులు ఈ ప్రాంతానికి సంభందం లేనివారిని, మంథని పట్టణానికి సేవలు చేయని వారిని, ఏనాడు ఇక్కడ ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కాని వారి విగ్రహాలు, పలు వీధులకు వారి పేర్లను పెట్టి ఇదే చరిత్ర అని మంథని ప్రజలపై రుద్ది అసలైన మంథని మహనీయుల చరిత్రను మరుగున పడేసిన పరిస్థితి ఇక్కడ నెలకొందని అన్నారు.

ప్రస్తుతం మంథని నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధతో మంథని పట్టణ అభివృద్ధి కోసం,సుందరీకరణ కోసం మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ పరిధిలోని పలు రోడ్లకు, వీధులకు, పలు కూడళ్ళలో మంథనికి సేవ చేసి, పట్టణ చరిత్రను విశ్వ వ్యాప్తం చేసి అమరులైన మహనీయుల చరిత్రను గుర్తు చేసుకొనే విధంగా వారి విగ్రహాలు, వారి పేర్లపై మున్సిపల్ రికార్ధులలో నమోదు చేసి, మున్సిపాలిటీ నిధుల ఖర్చుతో స్వాగత ఆర్చీలు, బోర్డులు ఏర్పాటు చేయాలని మెజారిటీ ప్రజలు కోరుతున్నట్లు అయిన తెలిపారు.

అందుకు గాను మొదటగా మంథని ప్రాంతానికి అనేక ఏండ్లు ప్రాతినిధ్యం వహించి, ప్రజలు మరవని ప్రజానేతగా, అజాత శత్రువుగా పేరుగాంచిన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు చరిత్రను భావితరాలకు తెలిసే విధంగానే కాకుండా మంథని నియోజకవర్గం ప్రధాన మండలాలకు, కాళేశ్వరం, మహారాష్ట్ర, ఛత్తిస్ ఘడ్ వంటి రాష్టాలకు వెళ్లే వారికి ప్రధాన రహదారిగా ఉన్న మంథని పాత పెట్రోల్ బంక్ కూడలిలో ప్రజానేత చరిత్రను అందరూ తెలుసుకొనే విధంగా,ప్రస్తుతం నాలుగు లైన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్, డివైడర్లతో కూడిన పనులు జరుగుతున్న అట్టి కూడలిని అభివృద్ధి చేసి, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసి, అసెంబ్లీ ఎదురుగా ఉన్న జాతిపిత గాంధీ విగ్రహం మాదిరిగా మహనీయుడు స్వర్గీయ శ్రీపాద రావు పెద్ద విగ్రహాన్ని పాత పెట్రోల్ బంక్ కూడలిలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

మంథని మున్సిపల్ పరిధిలో ఉండి ఎమ్మెల్యేగా ఎన్నికయిన స్వర్గీయ గడిపెల్లి రాములు , సిఎన్. రెడ్డి, ఎమ్మెల్సీ గా ఎన్నికైన స్వర్గీయ గీట్ల జనార్ధన్ రెడ్డి, స్వాతంత్ర సమర యోధులుగా ఉండి, నిజాం నిరంకుశత్వంపై పోరాటం చేసిన మహనీయులు స్వర్గీయ గులుకోట శ్రీరాములు , పనకంటి కిషన్ రావు, సువర్ణ ప్రభాకర్, చొప్పకట్ల చంటయ్య, రఘునాథ్ కాచే, మురళీధర్ కాచే, తమ్మనబట్ల దామోదర్ , రాంపెల్లి కిష్టయ్య,మోతేరామ్ గారి రాజేశ్వర్ రావు,సంజీవ్ రావు,ఎలిశెట్టి సీతారామ్, అవధానుల కిష్టయ్య , దేవళ్ళ రాజేశ్వర్ రావు, ఎం. గణపతి , సి. గణపతి రావు,గట్టు రామన్న, ఎస్. నరసింహులు, వెంకట రాజన్న,నరహరి వంటి మహనీయులను గౌరవించుకోవాలన్నారు.

మంథని పట్టణంలో ప్రజా ప్రతినిధులు గా ఎన్నికయిన బయ్యగారి విఠల్, ముక్కా వీర రాఘవులు, కొమురవెల్లి మహాదేవ్, దొంతుల రాజలింగయ్య ,అంబేద్కర్ నగర్ కు చెందిన వేల్పుల రాజయ్య, విశ్వ బ్రాహ్మణ వీధికి చెందిన జంబోజు రాజయ్య, పట్టాణానికి చెందిన గొబ్బూరి సత్యం రాజ్ , మాదాసి రాములు , సిలివేరి రాజయ్య , కవి తాటికొండ రాజయ్య గౌడ్ , తాటి వెంకటి , వొడ్నాల సమ్మయ్య, బోయిని శంకరయ్య , నక్క బలరామ్,తెలంగాణ అమరుడు గుండా నాగరాజు ,మంథని మాజీ వార్డుసభ్యులు వినోద్ కుమార్ జావర్ (లడ్డు బాయ్ ), ఉప్పట్ల సత్యం,సామాజికవేత్తలు అశోక్ కుమార్ నాయుడు,బాపు గౌడ్ వంటి వారి చరిత్రలు మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంథని పట్టణ మహనీయుల చరిత్రను మనం మననం చేసుకొనే విధంగా, భావి తరాలకు అందించే విధంగా చర్యలు తీసుకొని అమరులైన వారిని నిత్యం స్మరించే విధంగా పలు వీధులకు, కొత్తగా నిర్మాణం అవుతున్న రోడ్లకు వారి పేర్లు పెట్టే విధంగా మున్సిపల్ రికార్డుల్లో నమోదు చేయాలని, అదేవిధంగా మున్సిపాలిటీ నిధులతో అవసరం ఉన్న చోట, పరిస్థితి బట్టి మంథని మహనీయుల చరిత్ర పేరిట వారు పుట్టి,పెరిగిన చోట విగ్రహాలు, వీధుల్లో, రోడ్లకు మహనీయుల పేరిట బోర్డులు, స్వాగత అర్చీలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని మంథని మహనీయుల గౌరవం పేరిట మంథని మెజారిటీ ప్రజల మనోభావాలను గౌరవించి పైన పేర్కొన్న పనులు చేపట్టాలని వినతిపత్రంలో అధికారులను కోరడం జరిగిందని ఆయన తెలిపారు.

## హరీష్ రావును కలిసిన సత్యవతి రాథోడ్, వివేకానంద



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** శాసన మండలి, శాసన సభలో బిఆర్ఎస్ పార్టీ విప్ లుగా నియమితులైన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ గురువారం కోకాపేటలోని నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా హరీష్ రావు వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప అవకాశం కల్పించిన కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వర్తించాలని హరీష్ రావు సూచించారు.

# వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజల పాలిట అభయహస్తం కాదు, భస్మాసుర హస్తం.
– మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేదని గ్రామసభలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ములుగు జిల్లా, బుట్టాయిగూడెంకు చెందిన కుమ్మరి నాగయ్య (నాగేశ్వర్ రావు) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖం చాటేస్తే, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పింది బిఆర్ఎస్ పార్టీ. నాగయ్యకు మంచి వైద్యం అందించి, ప్రాణాలు కాపాడేందుకు ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ ఎంతో ప్రయత్నించింది. కానీ దురదృష్టవశాత్తు నాగయ్య ప్రాణాలు వదిలారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన నాగయ్య దుస్థితికి ప్రభుత్వమే కారణం. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య. ఉన్నదాంతో కుటుంబాన్ని పోషిస్తూ జీవితం గడుపుతున్న నాగయ్య కుటుంబంలో గ్రామ సభల పేరిట నిప్పులు పోసింది కాంగ్రెస్ ప్రభుత్వం. భర్తను, తండ్రిని కోల్పోయి కన్నీరు మున్నీరు అవుతున్న భార్య, ముగ్గురు ఆడబిడ్డలను ఎవరు ఆదుకోవాలని అన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితా విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేపింది కాంగ్రెస్ పార్టీ. దీంతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందోళన మొదలైంది. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, ఏడాది పాలనలో మీరు చేసిందేముంది. గ్రామ సభల సాక్షిగా తిరగబడ్డ జనం, ఎక్కడిక్కడ నిలదీసిన దృశ్యాలు.. మీ 14 నెలల పాలన వైఫల్యాన్ని ఎత్తి చూపాయి.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట అభయహస్తం కాదు, భస్మాసుర హస్తం. రోడ్డున పడ్డ నాగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదాం. హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందాం. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నామని అన్నారు.

# ఈసారి ఆప్ ఆధిపత్యానికి బిజెపి గండి..?



న్యూఢిల్లీ, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు గెలవబోతున్నారనే అంశంపై ఎగ్జిట్ పోల్ అంచనాలు వెలువడ్డాయి. 70 సీట్లున్న ఢిల్లీ అసెంబ్లీలో అత్యధిక సీట్లు గెలువబో తున్న పార్టీ, ఇతర పార్టీలకు ఎన్ని సీట్లు వస్తాయనే దానిపై ఎగ్జిట్ పోల్ తన అంచనాలను ప్రకటించింది.ఇందులో ఈసారి కేంద్రంలో బీజేపీ ఢిల్లీలో ఆప్ ఆధిప త్యానికి గండి కొట్టబోతున్నట్లు తెలిపింది. ఎగ్జిట్ పోల్ ప్రకారం 70 సీట్ల ఢిల్లీ అసెంబ్లీలో బీజేపీ ఈసారి ఏకంగా 35 నుంచి 40 సీట్లు దక్కించు కోబోతున్నట్లు తెలిపింది.అలాగే అధికార ఆప్ కు 32 నుంచి 37 సీట్లు లభించబో తున్నట్లు వెల్లడించింది. కాంగ్రెస్ పార్టీకి 0 నుంచి 1 సీటు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీంతో గత మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఊపుమీ వున్న ఆప్ ఆధిపత్యానికి గండిపడటం ఖాయమని ఎగ్జిట్ పోల్ తేల్చేసింది.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి ఆప్, బీజేపీ మధ్య గట్టి పోరు సాగింది. ఇరు పార్టీలు విజయం కోసం తీవ్రంగా ప్రయత్నించారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ వరుసగా నాలుగోసారి డిల్లీలో అధికారం దక్కించు కునేందుకు శ్రమించారు.అయితే కేంద్రంలో మూడో సారి గెలిచినా ఢిల్లీని గెలవలేకపోతు న్నారన్న అపప్రదను పోగొట్టు కునేందుకు బీజేపీ నేతలు పక్కా వ్యూహాలు రచించారు. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్ అంచనాలు కాషాయ దళంలో ఊపుతెచ్చాయి.

## షెడ్యూలే తరువాయి.. పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు ముమ్మరం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** తెలంగాణలో త్వరలో ఎన్నికల నిర్వహణకు షెడ్యుల్ రిలీజ్ అయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే పూర్తి చేయడంతో ఇందుకు బలం చేకూరుస్తోంది. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలు నిర్వహించేందుకు ఆఫీసర్ల బృందం ఏర్పాట్లను స్పీడప్ చేస్తోంది.

12 విభాగాలుగా విభజన:

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలకు నోడల్ ఆఫీసర్లను నియమిస్తున్నారు. మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్, రవాణా, శిక్షణ, సామగ్రి మేనేజ్మెంట్, ఎంసీఎంసీ మేనేజ్మెంట్, ఎక్స్పెండీచర్ అకౌంట్స్, ఎక్స్పెండీచర్ మానిటరింగ్ మేనేజ్మెంట్, ఎన్నికల పరిశీలకులు, బ్యాలెట్ పేపర్ మేనేజ్మెంట్, మీడియా మేనేజ్మెంట్, హెల్ప్ లైన్ గ్రీవెన్స్, రిపోర్ట్స్ రిటన్స్ మేనేజ్మెంట్ అని 12 విభాగాలు పనిచేస్తాయి. ఒక్కొక్క విభాగానికో ఒక్కో జిల్లా ఆఫీసర్ను నియమించారు. ఇందులో డీపీవో, డీపీఆర్వో, డీటీవో, డీఈవో, డీఆర్డీవో తదితరులుఉన్నారు.

బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు:

జీపీ ఎలక్షన్లు బ్యాలెట్ పద్ధతిన నిర్వహించనుండటంతో ఆయా జిల్లాల్లో బ్యాలెట్ పేపర్లుముద్రణకు కలెక్టర్లు ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులకు టెండర్లుపిలవగా.. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే టెండర్లు పూర్తి అయి, ప్రింటింగ్ పూర్తి అయ్యింది. దీంతో ఆ జిల్లాల్లో ప్రస్తుతం బ్యాలెట్ పేపర్లను జీపీలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు గాను ఏ జీపీలో ఎంత మంది ఓటర్లు ఉన్నారో. అన్ని బ్యాలెట్ పేపర్లకు సీరియల్ వైజ్గా నంబరింగ్ వేస్తున్నారు. ఈ నంబరింగ్ పూర్తి కాగానే.. పోలింగ్ స్టేషన్ల వారీగా బ్యాలెట్ పేపర్లను పంపిణీ చేయనున్నారు.

మార్పులు.. చేర్పులు:

గతేడాది నంబరులో ఎలక్షన్ కమిషన్ పంచాయతీ ఓటర్ లిస్టును రిలీజ్ చేసింది. ఆ లిస్టును పంచాయతీ సిబ్బంది ఆయా జీపీ నోటీసు బోర్డుల వద్ద అతికించారు. అయితే మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడంతో చాలా మంది తమ ఓటు ఎక్కడుందనే విషయాలను తెలుసుకుంటున్నారు. ఓ వార్డులో నివాసం ఉండి మరో వార్డులో ఓటరు జాబితాలో పేరు వస్తే వాటికి సిబ్బంది సరి చేస్తున్నారు. ఇంటి పేర్లు, వయస్సు, తండ్రి పేర్లు తప్పుడగా పడితే, పంచాయతీ సిబ్బందికి చెప్పి వాటిని సరి చేయించుకుంటున్నారు. నోడల్ ఆఫీసర్లు కూడా గ్రామాలను విజిట్ చేస్తున్నారు.

## కులగణన ను రీ సర్వే చేయాలి... మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** పద్మారావు నగర్ లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కులగణను రీ సర్వే చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే తప్పులతడకగా ఉన్నది.... లెక్కలలో స్పష్టత లేదని అన్నారు. ప్రజలలో అనేక అనుమానాలు ఉన్నాయి. 2014 లో కేసీఆర్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కంటే 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే లో 62 లక్షల మంది సంఖ్య తగ్గింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికల లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఉన్న అయోమయాన్ని తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.

# తెలంగాణ కి 176.5 కోట్లు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం మైల్ స్టోన్ 1, మరియు మైల్ స్టోన్ 2 పథకాలలో రూ: 125 కోట్లు, మరియు రూ 51.5 కోట్లు అర్హత సాధించింది. తెలంగాణ రాష్ట్రం మోటార్ వెహికల్ టాక్స్ కన్సెషన్ ఇచ్చినందుకు అర్హత రూ: 50 కోట్లు . మైల్ స్టోన్ 2 లో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం 15 ఏండ్లు పైబడి ఉన్న రవాణా వాహనాలు తొలగించడానికి స్క్రాప్ చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళిక ను పంపినది. ఈ పథకం కింద రూ 75 కోట్లు అర్హత సాధించింది. తెలంగాణ రాష్ట్రం మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రయారిటీ గా తీసుకున్నందుకు రూ 31.5 కోట్లు అర్హత సాధించింది, రూ 20 కోట్లు ప్రాధాన్యత లేని జిల్లాల కోసం. మొత్తం రూ 50.5 కోట్లు ప్రోత్సాహకం అందిస్తుంది.

## ఫ్లిక్స్ బస్ ఏసీ ఎలక్ట్రిక్ బస్సును ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం నాడు ఐటీసీ కాకతీయ లో ఈటో మోటార్స్ నుండి ఫ్లిక్స్ బస్ ఏసీ ఎలక్ట్రిక్ బస్సును ప్రారంభించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది. దీని ద్వారా రోడ్ టాక్స్ ,రిజిస్ట్రేషన్ టాక్స్ 2026 డిసెంబర్ 31 వరకు మినహాయింపు ఇవ్వడం జరిగింది. కాలుష్యాన్ని తగ్గించడానికి నగరంలో ఆర్టీసీ బస్సులు ..ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆటోలు ఇతర వాహనాలు కూడా ఎలక్ట్రిక్ వాహనాల గా మార్చడానికి వారికి సహకారాలు అందిస్తున్నాం. తెలంగాణ లో ఈటో మోటర్స్ ఫ్లిక్స్ బస్ ఎలక్ట్రిక్ బస్సు మొదటి సారి ప్రారంభించడం పట్ల వారికి శుభాకాంక్షలు ,అభినందనలు. రవాణా శాఖ కి సంబంధించిన అన్ని నిబంధనలు పాటించండి. కాలుష్యాన్ని తగ్గించడానికి రాబోయే భవిషత్ తరాలకు మరిన్ని రకాల ఈవి బస్సులు రావాలని అన్నారు.

## కుల్లిపోయిన యువకుడి మృతదేహం లభ్యం



**మేడ్చల్ ప్రజాబలం ప్రతినిధి:** మేడ్చల్ కుల్లిపోయిన యువకుడి మృత దేహం లభించిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. .మేడ్చల్ మున్సిపల్ పరిధిలో అత్వెల్లిలో నిర్మాణంలో ఉన్న నూతన భవనంలో కుల్లిపోయిన యువకుడి మృత దేహం గుర్తించిన స్థానికులు మేడ్చల్ పోలీసు లకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొని మేడ్చల్ పోలీసులు చేరుకొని మృతుడు అత్వెల్లి గ్రామానికి చెందిన షేక్ దావత్ (22) గా గుర్తించారు. హత్య నా లేక ఆత్మహత్య అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

## శేరిలింగంపల్లిలో హైడ్రా కూల్చివేతలు

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిది** రంగారెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డులోని హోలిస్టిక్ ఆసుపత్రి వెనుక ప్రభుత్వ స్థలం చుట్టూ నిర్మించిన ప్రహరీని హైడ్రా అధికారులు తొలగించారు. 300ల గజాల ఇంటి స్థలం కబ్జాకు గురైందని ఓ మాజీ సైనికుడు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన అధికారులు దాదాపు 1253 గజాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు తేల్చారు. దీంతో కబ్జా స్థలం చుట్టూ నిర్మించిన ప్రహరీని హైడ్రా అధికారులు జెసిబి ల సహాయంతో వాటిని తొలగించారు

# రెసిడెన్షియల్ స్కూలు మరియు జూనియర్ కళాశాల సందర్శించిన జిల్లా కలెక్టర్



**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి** సిద్దిపేటకొండపాక మండలంలోని దుద్దెడ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల బాలురు.. కొండపాక లో ఉన్న జగదేవపూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్.. జూనియర్ కళాశాల బాలికలు.. మరియు కొండపాక మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని

జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

ఆకస్మికంగా సందర్శించి ఆయా హాస్టల్లో భోజనం, వసతి మరియు విద్యా సౌకర్యాలను పరిశీలించారు. ముందుగా దుద్దెడ టీజీడబ్ల్యూ ఆర్ఎస్ జెసి ని సందర్శించి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో వార్షిక పరీక్షల ప్రిపరేషన్ గురించి వాకబ్ చేశారు. మార్చి 6 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నందున 100% ఉత్తీర్ణత సాధించాలంటే అన్ని సబ్జెక్టులను రిపీటెడ్ గా చదవాలని అన్నారు. ముఖ్యంగా ఈజీగా అర్థమయ్యే సబ్జెక్టులను ప్రాక్టీస్ చేస్తూ కఠిన తరమైన సబ్జెక్టులను అర్థం చేసుకోవడంలో ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు మంచిగా రాసేలా స్లిప్ టెస్ట్ లు ఎక్కువ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంటగదిని హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆకుకూరలు అధికంగా ఉండేలా మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ కృష్ణను ఆదేశించారు.

టీజీడబ్ల్యూఆర్ఎస్,జేసీ బాలికల గురుకుల విద్యాలయంలో వంటగది, స్టోరేజ్ రూములను పరిశీలించి మెనూ ప్రకారం అందించాలని, ఎక్స్పైరీ దగ్గర పడ్డ వంట సరుకులను వాడ రాదని, ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని ప్రిన్సిపాల్ సవితను ఆదేశించారు.

అనంతరం బీసీ గర్ల్స్ హాస్టల్ లో విద్యార్థినిల లివింగ్ రూమ్స్ పరిశీలించి పైకప్పుకు పెయింట్స్ వేయించుకోవాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, విద్యార్థులు వివిధ స్కూళ్లకు చదువుకోవడానికి వెళు తున్నందున వారి సెక్యూరిటీగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గురుకుల విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించుటకు మరియు పెంచిన డైట్ చార్జీలు మరియు కాస్మెటిక్ చార్జీల ప్రకారం విద్యార్థులకు అవి సక్రమంగా అందుతున్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని అన్నారు. ఎక్స్పైరీ డేట్ దాటిన సరుకులను వాడ రాదని వాటి స్థానంలో ఫ్రెష్ సరుకులను వాడాలని చెప్పడం జరిగింది, బియ్యం కు సంబంధించి అవసరమైతే సివిల్ సప్లై ద్వారా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పించిన కనీస అవసరాలు అన్ని గురుకులాలు, హాస్టల్లో విద్యార్థులకు లభించేలా పర్యవేక్షణ చేస్తున్నామని, పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత 10/10 జీపి సాధించేలా ఫోకస్ పెట్టేలా పర్యవేక్షణ చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించడం జరిగింది అని అన్నారు.

కలెక్టర్ వెంటా తాసిల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# ఆదర్శ ఉద్యోగమే సంస్థ అభివృద్ధికి మూలం

## బద్వేలు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు..





బద్వేల్ ఆర్టీసీ డిపో ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రోడ్డు భద్రతా ఉత్సవాల సందర్భంగా ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ జరిగినది ఈ కార్యక్రమం బద్వేలు డిపో మేనేజర్ ఆర్ సి నిరంజన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్యోగులను గూర్చి మాట్లాడడం జరిగింది. ఆదర్శంగా ఉద్యోగం చేయడం వలనే సమస్త అభివృద్ధి పథంలో పయనిస్తుందని భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని సమస్త మనుగడ కోసం ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తద్వారా సంస్థఅభివృద్ధి బాటలో పయణినించిభవిష్యత్ తరాలకు ఉద్యోగఅవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని తద్వారా కొంతవరకు నిరుద్యోగం తగ్గే అవకాశం ఉంటుందని అన్నారుసంస్థలో వారి వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడేసంస్థకుమనుగడ సాధ్యమని వ్యాఖ్యానించారు

డిపో మేనేజర్ నిరంజన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమే మనం ఈ పీకే లోను మరియు కేఎంపిఎల్ లోనూ అలాగే సంక్రాంతి స్పెషల్ బస్సులు తిప్పడంలోనూ రెండవ స్థానంలో ఉన్నామని ఆ కృషి ఫలితం ఉద్యోగులకే చెందుతుందని ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో బాధ్యతాయుతంగా నడుచుకోవడం మూలానే మనం ముందుకు పోతున్నామని అలాగే ఎప్పటికప్పుడు బస్సులను కండిషన్లలో ఉంచుతూ సహకరిస్తున్న మెకానిక్ లు ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్సులను ఏర్పాటు చేయడంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ బిఎస్ నాయక్ కృషి ఎనలేని దని అలాగే కంట్రోలర్లు సిస్టం సూపర్వైజర్ ఇందులో భాగస్వామ్యం కావడం స్వాగతించదగ్గ విషయం అన్నారు అనంతరం ఆదర్శ ఉద్యోగులుగా ఎంపిక కాబడిన ట్రిమ్ డ్రైవర్లు కండక్టర్లు మెకానికులు కంట్రోలర్ లు లీడింగ్ హ్యాండ్ సిస్టం సూపర్వైజర్ శ్రామిక్ లకు ఎం వి ఐచే ప్రశంసా పత్రాలు అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు అసోసియేషన్ నాయకులు కండక్టర్లు డ్రైవర్లు మెకానిక్లు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

# ఈ నెల 25న శ్రీకాళహస్తికి

## సీఎం చంద్రబాబు



అమరావతి శ్రీకాళహస్తిలో ఫిబ్రవరి 21 నుంచి 13 రోజుల పాటు మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 25వ తేదీన సీఎం చంద్రబాబు ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఏటా మహాశిరాత్రికి (ఫిబ్రవరి 26) ముందు రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇప్పటిదాకా మంత్రులు పట్టువస్త్రాలు సమర్పించేవారు. ఈసారి సీఎం హాజరుకానున్నారు.

## ఎస్ వి అగ్రికల్చర్ యూనివర్సిటీ కి బాంబు బెదిరింపు



తిరుపతి తిరుపతిలోని ఎస్వీ అగ్రికల్చర్ యూనివర్సిటీకి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. హ్యూమన్ ఐ ఈ డి బాంబు పేరుతో పేల్చేస్తామంటూ గురువారం ఉదయం కళాశాల మెయిల్ కు సందేశం వచ్చింది. అప్రమత్తత అయిన ఎస్ వి అగ్రికల్చర్ కళాశాల సిబ్బంది, కళాశాల అధికారులు తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేసారు. అగ్రికల్చర్ కళాశాలకు బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ తో చేరుకుని తనిఖీలు జరిపారు. కేరళ రాష్ట్రం నుండి మెయిల్ వచ్చినట్టు కళాశాల సిబ్బంది చెబుతున్నారు. గత రెండు నెలల క్రితం కూడా తమిళనాడు రాష్ట్రం నుండి మెయిల్ వచ్చింది. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు ఆధ్వర్యంలో కళాశాలలోని పలు ప్రాంగణాలలో తనిఖీలు కొనసాగాయి.

# బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలి

## దేశ జనగణలో కులగణన జరపాలి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** కరీంనగర్ పార్లమెంట్ సమావేశంలో బీసీలకు 50 శాతం చట్టసభలలో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, దేశ జన గణనలో కుల గణన దేశవ్యాప్తంగా జరపాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ భారత దేశములో ప్రజలందరికీ జాతి కుల, వర్గ,లింగ వివక్ష లేకుండా సమానత్వాన్ని సమాన హక్కులను కల్పిస్తామని హామీ ఇచ్చి కేంద్రంలో సగానికి పైగా ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను పెరగకుంటే ఎప్పటికీ అభివృద్ధి సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాల్లో సంపదలో వికేంద్రీకరణ జరగాలని దేశంలో జంతు గణనలతో పాటు అన్నింటిని లెక్కలు తీయాలని సగానికి పైగా ఉన్న బీసీ కులగణన లెక్కలు తీయమంటే కేంద్ర ప్రభుత్వనీ కుంటి సాకులుచెబుతూ సాంకేతిక లోపాలు వస్తాయని చెబుతుందని కానీ అది ఏ మాత్రం నిజం కాదని అన్నారు. బీసీ కుల గణన చేసి విద్య ఉపాధి రంగాలలో మేమెంతో మాకంత వాటా కల్పించాలని పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో వెంటనే నిధులు కేటాయించి బీసీలను ఆదుకోవాలని , కుల వృత్తి పని చేసుకునే బీసీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించాలని, జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బుచ్చన్న ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో గురువారం కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య కోశాధికారి పైడిపల్లి రాజు, నాయకులు గోదారి లక్ష్మణ్, అల్లపు రాజు, శ్రీనివాస్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మరో విద్యార్థిని ఆత్మహత్య



**మహేశ్వరం ప్రజాబలం ప్రతినిధి:** శంషాబాద్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని శాస్త్ర ది గ్లోబల్ స్కూల్ అనే ప్రైవేట్ పాఠశాల పై నుండి దూకి నీరజ్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువక ముందే మరో విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యా కు పాల్పడి మరణించింది.. మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రం లోని బాలికల రెసిడెన్షియల్ వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న ఆరాధ్య అనే విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని ఆత్మహత్య కి పాల్పడింది.. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నా తరుణం లో తాను పరీక్షల్లో ఫెయిల్ అవుతాను అనే భయం తో ఆత్మహత్యా కి పాల్పడి ఉండవచ్చని అక్కడి వారు భావిస్తున్నారు. ఆత్మహత్యా కి గల కారణాలు తెలిసేది ఉందని పోలీసులు తెలిపారు..ఈ ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బాలానగర్ పోలీసులు తెలిపారు.బాలిక మృతదేహం షాద్ నగర్ ప్రభత్వ ఆసుపత్రి మార్చురీ లో ఉన్నట్లు తెలిపారు..

# 2019కు ముందు నీరు చెట్టు కింద ఉన్న నిధులు సుమారు రూ. 900 కోట్లు క్లియర్

- × బోగస్ పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్లపై మంత్రులు, అధికారులు దృష్టి పెట్టాలీ
- × విద్యుత్ ఛార్జీలు పెంపు లేదు.. డీఆర్సీ మీటింగ్‌లు రెగ్యులర్‌గా పెట్టాలీ
- × కేబినెట్ సమావేశం లో ఉన్నతాధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు

అమరావతి, ఫిబ్రవరి 06 సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం గురువారం అమరావతిలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే పలు కీలక ఆదేశాలను ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సీఎం ఇచ్చినట్లు సమాచారం. 2019కు ముందు నీరు చెట్టు కింద ఉన్న నిధులు సుమారు రూ. 900 కోట్లు క్లియర్ చేయాలంటూ ఉన్నతాధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే 2019కి ముందున్న ఇళ్ళ బకాయిలు కూడా క్లియర్ చేయాలిని సూచించారు. ఈ బకాయిల కోసం పలువురు కార్యకర్తలు, నాయకులు మన చుట్టు తిరుగుతున్నారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అలాగే ఇన్‌ఛార్జ్ మంత్రులు.. జిల్లాలకు వెళ్ళినప్పుడు వీటిపై దృష్టి సారించాలని ఆదేశించారు.ఇక ఈ సమావేశం లో రెవిన్యూపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఎవరైనా పనుల కోసం వచ్చినప్పుడు వారికి తేలికగా పనులు అయ్యే విధంగా చూడాలని మంత్రులకు సూచించారు. అదే విధంగా బోగస్ పాస్ పుస్తకాలు, రిజిస్ట్రేషన్లపై మంత్రులు, అధికారులు దృష్టి పెట్టాల్సిన అవశ్యకతను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నొక్కి చెప్పారు. అలాగే రెనువబుల్ ఎనర్జీలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారన్ని చెప్పారు. ఈ నేపథ్యంలో మనం గ్రౌండింగ్ మీద దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. అనంతపురం జిల్లాలో కస్టమ్స్ విభాగం.. ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుపై దృష్టి పెట్టమని వెల్లడించారు?.మన అధికారులకు సైతం ట్రైనింగ్ అవసరం ఉందన్నారు. ఇక్కడ కూడా మనం ఒక ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం అయితే ఉందని చెప్పారు. అధికారులు సైతం ఎప్పటికప్పుడు అప్టేడ్ కావడానికి అవకాశం ఉంటుందన్నారు. సూర్య గర్, కుసుమ పథకాలు తీసుకొచ్చామన్నారు. వాటి ద్వారా మనకు కొంత వరకు విద్యుత్ వస్తుంది... మనం వీటిని బ్యాలెన్స్ చేసుకోవాల్సిన అవసరం అయితే ఉందని తెలిపారు.విద్యుత్ ఛార్జీలు ఒక్క పైసా కూడా పెంచడానికి వీలు లేదని స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా మనం పని చేయాల్సి ఉందన్నారు. డీఆర్సీ మీటింగ్‌లు రెగ్యులర్‌గా పెట్టాల్సి ఉందని చెప్పారు. మనకు రావాల్సిన నగదు ఏమిటో ఆ మీటింగుల్లో తెలుసుకోండన్నారు. లిక్కర్‌పై మనం14 శాతం కమిషన్‌పై చర్చ జరిగిందని.. దీనిపై వ్యాపారులకు కూడా నష్టం కలుగకుండా చూసేందుకు మంత్రి వర్గ ఉప సంఘం మరోసారి సమావేశం కావాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆదేశించారు.

# తల్లితండ్రులను పట్టించుకోని పిల్లలపై చట్టపరమైన చర్యలు,

## కుమారులు పట్టించుకోవడం లేదని సీపీ కి పిర్యాదు చేసిన తల్లితండ్రులు.




గోదావరిఖని : రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయానికి గురువారం నాడు పోతారం గ్రామం, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లాకి చెందిన గుజ్జుల సాయిలు, గుజ్జుల చిలకమ్మా అను ఇద్దరు వచ్చి తమకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. అందులో పెద్దకొడుకు మల్లికార్జున్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనిపై కి 2 ఎకరాల పొలం, చిన్న కొడుకు రమేష్ విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్నాడు. ఇతని పేరు పై 1 1/2 ఎకరాలు భూమిని తల్లితండ్రులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అట్టి పొలం కొనడానికి 10 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగింది అని ఇప్పుడు మేము అప్పు కట్టే పరిస్థితిలో లేము మరియు కుమారులు మా గురించి పట్టించుకోవడం లేదు. కనీసం నిత్య అవసరాల నిమిత్తం ఖర్చులు కూడా చూసుకోవడం లేదని సిపి కి ఫిర్యాదు చేయగా వాళ్ళ సమస్య తెలుసుకొన్న సీపీ , వారి కుమారులని పిలిపించి సమస్య తెలుసుకొని తొందరగా వారి సమస్య చట్ట ప్రకారంగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినాడు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించింది అని వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా వివిధ రాష్ట్రాల్లో నిబంధనలు రూపొందించారు అన్నారు.

# ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి

## జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషను వెలువడవడంతో జిల్లాలో ఎన్నికల కోడ్ను కఠినంగా అమలు చేయాలని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషను నోటిఫికేషను వెలువవడంతో ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ మార్చి 8వరకు అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు,

ప్రాంగణాల్లోను, పబ్లిక్ ప్రదేశాల్లో రాజకీయ నాయకులు ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలు లేకుండా చూడాలని, విగ్రహాలకు ముసుగులు వేసే విధంగా మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో తుపాకుల లైసెన్సులు వున్న వ్యక్తుల నుండి ఆయుధాలను డిపాజిట్ అయ్యే విధంగా చూడాలన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎగ్జిక్యూటివ్ చేయాలని, ఇందుకు బృందాలను

ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రామాల్లో బెల్టు షాపులు లేకుండా చూడాలని, విస్తృతంగా దాడులు నిర్వహించాలని, మద్యంను అక్రమంగా విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రాత్రి బీట్లును, పగటి బీట్లును వేయాలని, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను ముందుగా గుర్తించి, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. దత్తత గ్రామాల్లో పోలీసు సిబ్బంది వారంలో రెండుసార్లు సందర్శించి, క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించి, ఉన్నతాధికారులకుఎప్పటికప్పుడు అందించాలని పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

# తిరుమల హిల్స్ ఎగుడు దిగుడు రహదారులతో ఇక్కట్లు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 6** ఫిబ్రవరి 2025 మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ తిరుమల హిల్స్ రోడ్డు నంబర్ 12 కూడలిలో తీవ్ర రూపంలో ఉన్న దిగుడు కారణముగా స్థానిక ప్రజల కారులు దెబ్బ తింటున్నవని, అట్లాగే బయోత్ కాలనీ కూడలిలో ఎగుడు దిగుడుగా ఉన్న రోడ్డు వలన రాక పోకల వాహనాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, స్థానికంగా ఉన్న గోల్డెన్ టెంపుల్ వద్ద రహదారి మరమ్మత్తులు చేయనందు వలన, జలమండలి వారు త్రవ్విన తవ్వకాలను సరిచేయనందు వలన మందిరానికి వచ్చే భక్తులు పడే భాదలు వర్ణణాతీతమని, ఇట్టి ఇబ్బందికర పరిస్థితిలో ఉన్న రోడ్డుల వలన వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక ప్రజల పిర్యాదు మేరకు భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు తిరుమల హిల్స్ ప్రాంతంలో పాదయాత్ర చేయడం జరిగినది, ఇట్టి ప్రజాభిప్రాయ సేకరణలో సేకరించిన సమాచారం మేరకు సదరు మునిసిపల్ అధికారులు, జలమండలి అధికారులు స్పందించి ప్రజల బాగోగులు కోరుతూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, కార్యక్రమంలో చంద్రకాంత్ గౌడ్, బుద్దోల్ బాబు, మాల్యాద్రి నాయుడు, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంఘం శ్రీకాంత్, మొహమ్మద్ అక్రమ్, షేక్ ఆరిఫ్, ఆరిఫ్ మొహమ్మద్, శ్రీనివాస్ చారి, సురేందర్ రాజు, భాషా, శ్రీధర్, చంద్రశేఖర్, సుమనళిని, భాను చందర్ తది తరులు పాల్గొన్నారు.



## ప్రియాంక గాంధీని కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ –బడ్జెట్ కేటాయింపులపై కీలక చర్చ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 6** :పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత వాయానాడ్ ఎం. పి శ్రీమతి ప్రియాంక గాంధీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, ప్రజల సమస్యలు, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలతో పాటు కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తక్కువ కేటాయింపులు, పెద్దపల్లి నియోజకవర్గానికి రావాల్సిన నిధులపై ప్రత్యేకంగా చర్చించారు. తెలంగాణకు ప్రాముఖ్యత ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందని, ముఖ్యంగా సింగరేణి, వ్యవసాయ రంగం, పరిశ్రమల అభివృద్ధి, రోడ్లు, రైలు ప్రాజెక్టుల కోసం అవసరమైన నిధులను తగినంతగా కేటాయించకపోవడం తీవ్రంగా బాధించిందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రాజెక్టులు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక నిధుల కేటాయింపుల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ తెలంగాణకు అన్యాయం జరుగకుండా, రాష్ట్రానికి సరైన నిధులు రావడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పోరాడుతుందని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పార్టీ స్థాయిలో ప్రయత్నాలు జరుగుతాయని ఆమె స్పష్టం చేశారు.

# చెస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా డింగరి శ్రీకాంత్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 6 :** మంచిర్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగ నందమూరి పట్టణానికి చెందిన డింకర్ శ్రీకాంత్ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా డింగరి శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్ కి ఉమ్మడి ఆదిలాబాద్ మంచిర్యాల చదరంగం అసోషియేషన్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో చదరంగం క్రీడను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చదరంగం క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.


# ఫెర్టిలైజర్ ఇన్పుట్ డీలర్స్ కి వివిధ పంటల పై నానో ఎరువుల అవగాహన సదస్సు




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 06 :** రైతుల సహకార సంస్థ ఇఫ్కో మంచిర్యాల జిల్లాలో సహకార సంఘాల సిబ్బందికి ఫెర్టిలైజర్ ఇన్పుట్ డీలర్స్ కి వివిధ పంటల పై నానో ఎరువులు యాజమాన్యం గురించి అవగాహన సదస్సును ఇఫ్కో సంస్థ నిర్వహించింది.గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇఫ్కోతెలంగాణ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ కపా శంకర్,డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ బి సంజీవ రెడ్డి,కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శివ కృష్ణ,మంచిర్యాల్ ఏ డి ఏ అనిత,ఇఫ్కో మంచిర్యాల జిల్లా మేనేజర్ శ్రీధర్ కోరె కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారతదేశంలో 35,000 కు పైగా ప్రాథమిక సహకార సంఘాలతో భాగస్వామ్యం పొంది ప్రపంచంలోనే అతిపెద్ద సహకార సంస్థగా రూపొందింది,వ్యవసాయంలో అధిక రసాయన ఎరువులు వినియోగించడం వలన నేల సారం తగ్గడమే కాకుండా సమస్యాత్మక నేలలుగా మారుతున్నాయని,దీనికి ప్రత్యామ్నాయంగా ఇఫ్కో సంస్థ నానో యూరియా,నానో డీఏపీ ఎరువులను వాడాలని, రైతులకు సూచించాలని తెలిపారు.నానో టెక్నాలజీ అన్ని రంగాల్లో అభివృద్ధి చిందిందని,మొట్ట మొదటి సారిగా ఇఫ్కో సంస్థ నానో టెక్నాలజీని ఎరువుల తయారీకి ఆపాదించి దని తెలిపారు.నానో ఎరువులు వాతావరణానికి హాని చేయకుండా మొక్కలకు కావలసిన పోషకాలను అందిస్తుంది.రసాయనికి ఎరువులు అధిక వినియోగం వలన నేల,గాలి,నీరు కాలుష్యం అవుతుంది. రసాయనిక యూరియా డిఏపి ఎరువులను తగ్గించి వాటికి బదులుగా నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను వాడాలని సూచించారు. మంచిర్యాల జిల్లా డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్ సంజీవ రెడ్డి మాట్లాడుతూ...సహకార సంఘాలను బలోపేతం చేయడం వలన రైతులకు మేలు కలుగుతుందని తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కూడా నానో యూరియా మరియు నానో డి ఏ పి ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.మంచిర్యాల ఏ డి ఏ అనిత వివిధ రకాల పంటలలో నేరుగా యూరియా డి ఎ పి ఎరువులను కాకుండా సూక్ష్మ పోషక ఎరువులను కూడా అందిస్తేనే మొక్కలు ఆరోగ్యంగా ఎదిగి మంచి దిగుబడిలను అందిస్తాయని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి శాస్త్రవేత్తలు వివిధ రకాల పంటలలో సేంద్రియ ఎరువుల యాజమాన్యం గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు,డీలర్స్,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన బూటకపు సర్వే.

## మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్.



**తూప్రాన్, ఫిబ్రవరి, 6.ప్రాజబలం ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన బీసీ కులగణన సర్వే రిపోర్టు పూర్తిగా బూటకపు సర్వేగా అభివర్ణిస్తున్నామని, బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ ఈ సర్వేలో గత 2014 సమగ్ర కుటుంబ సర్వే లో 51 శాతం గా ఉన్న బీసీల సంఖ్యను
ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిన సర్వేలు 46 శాతానికి కుదిరించటం పట్ల దుర్మార్గమైన చర్య దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం%ొ
%అగ్రకులాల సంఖ్యను రెట్టింపు చేసి బీసీ,ఎస్సీ,ఎస్టీ లా సంఖ్యను గణనీయంగా తగ్గించి చూపడం హేయమైన చర్యగా అభివర్ణిస్తున్నాం..
తెలంగాణలో సమగ్రంగా చేయని సర్వే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సర్వే చేస్తా అంటే నమ్మడం ఎలా అని ప్రశ్నిస్తున్నాం%ొ%మొత్తం బీసీల సంఖ్య గత పది సంవత్సరాల నుండి పెరగాలి కాని తగ్గుతుందా%ొ%ఈ సంఖ్యని తగ్గించి రిజర్వేషన్లు కుదించి అగ్రకులాల సంఖ్యను ఎక్కువ చూయించి రిజర్వేషన్లు బీసీలకు రాకుండా చేసే కుట్ర దాగుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు%ొ
%అసలు హైదరాబాద్ లో సర్వే చేయలేదన్నారు%ొ
%ప్రస్తుతం నడుస్తున్నది ప్రజా పాలన కాదని “రెడ్డి పాలనని అగ్రకుల పాలనని మొత్తం రెడ్లతో అసెంబ్లీ,శాసనమండలి నిండిపోయిందని బీసిలకి స్థానం లేదని విమర్శించారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్వే రిపోర్ట్ కాపీలని రాష్ట్రవ్యాప్తంగా తగలబెడతామని తక్షణమే తిరిగి హైదరాబాద్ తో సహా రీ సర్వే చేసి అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# విద్యార్థిని చిదిమేసిన టీచర్లు

చెన్నై, ఫిబ్రవరి 6 నిర్భయ.. ఓ అభయ, ఓ దిశ.. ఇలా చెప్పుకుంటూ పోతే కామంతో కళ్ళు మూసుకుపోయిన కొందరు చేసిన అరాచకాలెన్నో. శిక్షలు సంగతి దేవుడెరుగు.. బాధితులు జీవితాంతం బాధితుల పడే ఆవేదన.. ఆక్రందన ఈకొడుకులకు తెలుసునా?సమాజం ఓదార్చునా.. ఇప్పుడు కూడా.. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే కామపిశాచుల్లా రెచ్చిపోయారు. విద్యా వనంలో ఓ విద్యార్థిని దారుణంగా చిదిమేసిందో తోడేళ్ల మంద. మదమెక్కి ఆదమరిచి చిన్నారిపై తమ రాక్షసవాంఛను తీర్చుకుంది. తమిళనాట వెలుగు చూసిన ఈ ఘటన సభ్య సమాజం తలదించుకునేలా చేసిందికృష్ణగిరి జిల్లాలో 13 ఏళ్ల బాలికను లైంగికంగా వేధించినందుకు ముగ్గురు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను అరెస్టు చేశారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అరుముగం, చిన్నస్వామి, ప్రకాష్‌లను పోక్సో చట్టం కింద అరెస్టు చేసి, సస్పెండ్ చేశారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కృష్ణగిరి జిల్లాలోని పోచంపల్లి సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోగ్భ్రాంతికరమైన సంఘటన జరిగింది. ఆ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థి గత నెల రోజులుగా పాఠశాలకు వెళ్లడం లేదు. ఆమె పాఠశాలకు ఎందుకు హాజరు కావడం లేదో తెలుసుకోవడానికి ప్రధానోపాధ్యాయుడు విద్యార్థిని ఇంటికి వెళ్లాడు. దీంతో అసలు విషయం తెలిసిన ప్రిన్సిపల్ షాక్ అయ్యారు.ఆ విద్యార్థిని గర్భవతి అయి గర్భస్రావం చేయించుకున్న షాకింగ్ సంఘటనను వెల్లడించింది. విద్యార్థి ప్రకటనతో షాక్ అయిన పాఠశాల ప్రిన్సిపాల్ పోలీసులకు సమాచారం అందించారు. ప్రిన్సిపల్ ఫిర్యాదు ఆధారంగా మరుకూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. విద్యార్థి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చిన్నస్వామి, ఆరుముగం, ప్రకాష్‌లపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు. విషయం ఉన్నతాధికారులకు చేరడంతో ముగ్గురిపై వేటు వేశారు.అనంతరం బాలికను కృష్ణగిరిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన పోలీసులు చికిత్స అందిస్తున్నారు. విద్యార్థినిపై లైంగిక వేధింపుల అంశం తీవ్ర ఉద్రిక్తంగా మారింది. విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు పాఠశాలను చుట్టుముట్టి నిరసన తెలిపారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇదిలా ఉండగా, విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన ఉపాధ్యాయులు అరుముగం, చిన్నస్వామి, ప్రకాష్‌లను సస్పెండ్ చేయాలని కృష్ణగిరి జిల్లా ముఖ్య విద్యాశాఖాధికారి ఆదేశించారు

### నేరాలు నియంత్రణలో సీసీ కెమెరా పాత్ర కీలకం::
### కోరుట్ల ఎస్సై శ్రీకాంత్

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, వీటి ఏర్పాటుతో నేరాలను కట్టడి చేయవచ్చు అని కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ అన్నారు.గురువారం పట్టణానికి చెందిన చింత చంద్రశేఖర్ ఇంట్లో నుండి ఒక బ్యాగులో సుమారు ఒక తులం బంగారం తోపాటు ఇతర వస్తువులు తీసుకుని బైక్ పై వెళ్తుండగా అట్టి బ్యాగ్ మార్గమధ్యలోపడిపోయిందని, అతను వెంటనే పోలీసులకు సమాచారం అందించగా బ్లూకోల్ట్ సిబ్బంది సంజీవ్, శ్రీను వెంటనే స్పందించి ఘటన స్థలానికి వెళ్లి అక్కడ ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించారు.స్థానిక మున్సిపాలిటీ లో పని చేసే వాటర్ లైన్మెన్లు ఎండి. సలీం శనిగారపు సురేష్ లకు అటు వైపు వెళ్తుండగా వారికి అట్టి బ్యాగు దొరకగా వారు అక్కడ ఉన్న లతీఫ్ హోటల్లో ఇచ్చినారని తెలుసుకొని బ్లూకోల్ట్ సిబ్బంది అట్టి బ్యాగును పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చిఎస్సై శ్రీకాంత్ అప్పగించారని తెలిపారు. అట్టి బ్యాగ్ లో సుమారు 1 లక్ష విలువ గల బంగారం ను పోగొట్టుకున్న వ్యక్తి చింత చంద్రశేఖర్ అప్పగించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.. బ్యాగ్ ను అప్పగించిన మున్సిపాలిటీ లోపని చేసే వాటర్ లైన్మెన్లు ఎండి. సలీం ,శనిగారపు సురేష్ తోపాటు బ్లూకోల్ట్ సిబ్బంది సంజీవ్, శ్రీనులను ఎస్సై శ్రీకాంత్ అభినందించారు.తమది కానీ వస్తువులు ఎవరికైనా దొరికితే పోలీస్ స్టేషన్ లో అప్పగిస్తే బాధితులను గుర్తించి ఇస్తామని,నేరాలు నియంత్రణలో సీసీ కెమెరా పాత్ర కీలకం అన్నారు.

# యాదవుల ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి

## పాలేరు నియోజకవర్గ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**పాలేరు ప్రతినిది ఫిబ్రవరి 06 (ప్రజాబలం)** పాలేరు నియోజకవర్గం యాదవులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సమస్యలను పరిష్కరించుకోవాలని, కావాలని తమ వ్యక్తిగత స్వార్థం కోసం యాదవులను వాడుకోవద్దని, మనమంతా ఐక్యంగా ఉంటేనే రాజకీయాలు మన దగ్గరకు వస్తాయని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ముఖ్య అతిథులు అఖిల భారత యాదవ మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులుయాదవ్ టీపీసీసీ మెంబర్లు నాగ సీతారాములు, యాదవ్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ డా వాకదాని పుల్లారావు లింగమంతుల పెద్దగట్టు జాతర అధ్యక్షులు పోలేపల్లి నరసయ్య పేర్కొన్నారు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కూసుమంచిలో పాలేరు నియోజకవర్గస్థాయి సమావేశం జరిగింది. వందలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభ నీడన ఉత్తర భారత దేశంలో యాదవులు ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, ఎంపీలుగా పనిచేశారని, ప్రస్తుతం దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని, యాదవ మహాసభ చేపట్టిన కార్యక్రమం ద్వారానే 1992 -93 లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గొర్రెల సంఘాలు ఏర్పడ్డాయని, 2006లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఫెడరేషన్ ఏర్పాటయిందని, గత ప్రభుత్వం గొర్రెలకు డీడీలు కట్టించుకుని గొర్రెలు ఇవ్వకుండా మోసం చేసిందని, అవినీతి అధికారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వమే మోసం చేయించిందని ఆరోపించారు. అప్పుడు అడగలేని కొందరు పెద్దలు తమ వ్యక్తిగత స్వలాభం కోసం యాదవులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, అవి మానుకోవాల్సిందిగా హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కడ యాదవులు పోటీ చేసినా, ఐక్యంగా ఇతర బీసీ వర్గాలను కలుపుకొని గెలిపించు కోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గొర్రెల పెంపకం దారుల యాదవుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు విన్నవించడం జరిగిందని, భవిష్యత్తులో భారీ



కార్యక్రమం చేపట్టి మన డిమాండ్లను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాల్సిందిగా వక్తలు పిలుపు నిచ్చారు ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాల ని ఎన్ఎల్ఎం స్కీం లో బ్యాంకు గ్యారంటీ లేకుండా గొర్రెల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని, మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ పార్టీ యాదవులకు నిధులు మంజూరు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సముచితమైన ప్రాధాన్యత నివ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం అఖిల భారత యాదవ మహాసభ కూసుమంచి మండల అధ్యక్షులు కార్యదర్శులు గా భారీ నాగేశ్వరరావు, కాకర్ల రాము నేలకొండపల్లి మండలం మల్లెబోయిన శ్రీనివాస్ మన్నె కృష్ణ ఖమ్మం రూరల్ మండలం నడికొప్పుల గోపరాజును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి సతీష, డిసిసిబి డైరెక్టర్ నూకల సైదులు యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య యాదవ్ మొరిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు భారీ సురేష్. పుట్ట ఉపేందర్. సత్తి వెంకన్న.చంద్రకాని రమణ,లిక్కి కృష్ణారావు యాదవ్, మారుతి ఎట్టయ్యశీలం రవి, చెన్ను వెంకటరమణ జక్కుల యాదగిరి వేల్పుల సుశీల దాసరి వెంకన్న మన్నె కృష్ణయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు

# డిల్లీ పీఠం ఆప్ పార్టీదే !!

## ప్రముఖ రాజకీయ జ్యోతిష పండితులు ఆచార్య రాఘవేంద్ర

**అత్యధిక సీట్లను సాధించి భారీగా పుంజుకోనున్న బిజెపి.**
**బిజెపి కి 2013 ఫలితాలను జ్ఞప్తికి తేనున్న 2025 ఎన్నికల ఫలితాలు.**
**బిజెపి కి తృటిలో చేజారనున్న అధికారం .**
**28 నుండి 34 సీట్లు సాధించనున్న బిజెపి**
**గతంతో పోలిస్తే భారీగా తగ్గనున్న ఆప్ పార్టీ సీట్లు.**
**2015 లో 67, 2020 లో 62 సీట్లను సాధించిన ఆప్ పార్టీ**
**ఈ ఎన్నికలలో 36 నుండి 42 సీట్లను కైవసం చేసుకోనున్న ఆప్ పార్టీ**
**ఒక్క సీటులోనూ తన ప్రభావం చూపలేక ఘోర పరాజయం దిశగా కాంగ్రెస్ పార్టీ**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిది** ప్రముఖ రాజకీయ జ్యోతిష పండితులు ఆచార్య రాఘవేంద్ర, డిల్లీ ఎన్నికల ఫలితాల గురించి జోష్యం చెబుతూ ఇలా అన్నారు. 2013వ సంవత్సరం లో రాజకీయ రంగ ప్రవేశం చెయ్యడం ద్వారా ఆప్ పార్టీ డిల్లీ రాజకీయాలలో తనదైన ముద్ర వేసే ప్రయత్నం చేస్తూ అత్యల్ప సీట్లను గెలిచినప్పటికి మిత్ర పార్టీల సహకారంతో అధికారాన్ని చేపట్టింది.అటు తర్వాత 2015వ సంవత్సరం లో 67, 2020వ సంవత్సరం లో లో 62 సీట్లను సాధిస్తు రాజకీయ జైత్రయాత్ర సాగించిన ఆప్ పార్టీ ఈ 2025వ సంవత్సరం లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తన ప్రభావాన్ని గత ఎన్నికల స్థాయిలో చూపలేకపోతుంది.అతి కష్టం మీద 36 నుండి 42 సీట్లను సాధించడం ద్వారా అధికారం లోకి రాబోతుంది.ఈ ఎన్నికలలో ఆప్ పార్టీకి చెందిన కొందరు ప్రముఖులు అత్తెసురు ఓట్ల తేడాతో గెలవనుండగా మరికొందరు ప్రముఖులు ఎవరు ఊహించని విదంగా ఓటమిపాలు అవనున్నారని ఆచార్య రాఘవేంద్ర చెప్పారు.

2013వ సంవత్సరం లో 32 సీట్లను గెలిచిన బిజెపి పార్టీ ఆ తర్వాత ఎన్నడూ ఆస్తాయిలో సీట్లను పొందలేక పోయింది.మరీ ముఖ్యంగా 2015 లో జరిగిన ఎన్నికలలో బిజెపి పార్టీ కేవలం 3 సీట్లతో సరిపెట్టుకోగా,2020లో జరిగిన ఎన్నికలలో 8 సీట్లలో విజయం సాధించిన బిజెపి పార్టీ ఈ సారి భారీగా పుంజుకొని సుమారుగా 28 నుండి 34 సీట్లలలో విజయాన్ని సాధించబోతుందని,మరియు ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాకపోవచ్చునని ప్రముఖ రాజకీయ జ్యోతిష పండితులు ఆచార్య రాఘవేంద్ర జోష్యం చెప్పారు.

గతం లో ఆచార్య రాఘవేంద్ర ఆంధ్ర,తెలంగాణ అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలతో పాటుగా బ్రిటన్,ఫ్రాన్స్,అమెరికా ఎన్నికల ఫలితాల గురించి కొన్ని నెలల ముందే చెప్పిన జోష్యం వాస్తవంగా మారడం తో పాటు ఈ మధ్యనే జరిగిన మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల గురించి సీట్లతో సహా వారు చెప్పిన జోష్యం మన పాఠకులకు విదితమే.

## చెప్పినట్టే ఉద్యోగాలు ఇస్తాం

విజయవాడ, ఫిబ్రవరి 6ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించానన్నారు. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించామని, విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలనికోరినట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీసినట్లు తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారుతమ ప్రభుత్వం 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పలువురిని కలుస్తామని అన్నారు. ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిశామని, గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు భారీగా తగ్గారని మంత్రి లోకేష్ అన్నారు. ఐదేళ్లలో పాఠశాలల్లో చదివే విద్యార్థులు 45 లక్షల నుంచి 32 లక్షలకు తగ్గినట్లు లోకేశ్ మీడియాకు వివరించారు

# సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## రోగులకు స్వాంతన కలిగించేలా వైద్యులు సేవలు అందించాలి

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిది ఫిబ్రవరి 06 (ప్రజాబలం)** ఖమ్మం సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు జిల్లా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్.సి.డి. విభాగాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు కిడ్నీ కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్ మధుమేహం గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్.సి.డి. క్లినిక్ ద్వారా గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్), రొమ్ము, నోటి క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, గుండెపోటుకు ఎటువంటి చికిత్స తీసుకోవాలి, వ్యాధి గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారించి పని చేస్తుందని అన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ వార్డు ఫిజియోథెరపీ, మందులు అందించే గది, క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డు, గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడ ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్



అధికారులతో కలిసి కలెక్టర్ ఆసుపత్రి మొత్తం తిరిగి భవనాలను పరిశీలించారు. కావాలసిన వసతి ఏర్పాట్లపై పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. హాస్పిటల్ వద్ద ప్రధాన గెట్ ప్రక్కన పార్కింగ్ స్థలం, సఖి కేంద్రం ప్రక్కన విశాలమైన పార్కింగ్ తో ఇన్, అవుట్ గేట్లతో నిర్మాణాలకు అధికారులకు కలెక్టర్ మ్యాపింగ్ చూపెట్టారు అనంతరం హస్పిటల్ ప్రాగంణంలో సఖి కేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. కోర్టు కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ రాంబాబు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 06 :** వేసవి కాలం సమీపిస్తున్నందున జిల్లాలో త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నిరంతరంగా నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి,గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి,మిషన్ భగీరథ అధికారి లతో కలిసి ఎ.ఈ.లు,మున్సిపల్ కమీషనర్లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో వేసవిలో త్రాగునీటి సరఫరా నిర్వహణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు.మిషన్ భగీరథ పథకంలోని మంచిర్యాల,నస్పూర్ మున్సిపాలిటీలలోని వార్డులకు అవసరమైన మేరకు త్రాగునీటిని అందించాలని, పైప్లైన్ల మరమ్మత్తులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేసి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో పైప్లైన్ల లీకేజీ కారణంగా కలుషిత నీరు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,అనుమానిత నీటిని పరీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి వేసవి కాలంలో నీటిని అందించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, త్రాగునీటిని అందించే ఓవర్హెడ్ ట్యాంక్లను సమయానుసారంగా శుభ్రపరచాలని,మున్సిపల్ పరిధిలోని వార్డులలో ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త,పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు.గత 3-4 సంవత్సరాలుగా జిల్లాలో త్రాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు శిక్షణ తరగతులు

**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి:-** జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి 3వ తేది నుండి 6 వ తేది వరకు సిద్దిపేట్ జిల్లా రాజ్ గోపాలపేట్ లో ఉన్న ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది.వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. అందులో జిల్లా ఎస్పీ గారు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినదించారు.

ఈ శిక్షణలో బాగంగా జిల్లా అదనపు ఎస్పీ. శ్రీ.ఎస్. మహేందర్ మరియు తూప్రాన్ డీస్పీ. శ్రీ. ఎస్. వెంకట్ రెడ్డ్ మరియు మెదక్ డీస్పీ. శ్రీ. ప్రసన్న మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి మరియు డీసీఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీ.మధు సుధన్ గౌడ్ , మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ. నాగరాజు మరియు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ శేఖర్ రెడ్డి , మరియు అల్లదుర్గ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి.రేణుక రెడ్డి మరియు తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ , మరియు రామాయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకట రాజా గౌడ్ , మరియు నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జనా రెడ్డి గారు ఆర్ ఐ శ్రీ శైలందర్ , మరియు జిల్లాకు చెందిన ఎస్ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం మహాజన సంఘం ఎన్నికలు ఏకగ్రీవం, అధ్యక్ష కార్యదర్శులుగా కొల్లు రఘు సత్యనారాయణ చావా రాము

### ఎన్నికల అధికారి నల్లమల నవీన్ చైతన్య, సహాయ ఎన్నికల అధికారి మేదరమెట్ల సుబ్బయ్య




**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 06 (ప్రజాబలం)** ఖమ్మం స్వర్ణ భారతి కమ్మవారి కల్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో కమ్మ మహాజన సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి అని ఎన్నికల అధికారులు ప్రకటించారు . సంఘం అధ్యక్షునిగా కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా చావారాము, వైస్ ప్రెసిడెంట్ గా కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీగా వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారిగా తుళ్లూరు నిర్మల కుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి నల్లమల నవీన్ చైతన్య, సహాయ ఎన్నికల అధికారి మేదర మెట్ల సుబ్బయ్య గురువారం ప్రకటించారు. ఎన్నికలకు నామినేషన్ల పర్వం ఈనెల 4వ తేదీన జరగగా గురువారం ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత అన్ని పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే ఉండటంతో అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు కార్యవర్గ సభ్యులుగా మోతుకూరి సత్యనారాయణ తుమ్మలపల్లి నాగేశ్వరరావు మేదరమెట్ల స్వరూపారాణి పోతినేని భూమేశ్వరరావు నల్లమల ఆనందు,కోలేటి నవీన్ కుమార్లు వేదగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ ప్రతిష్టను మరింత ఇనుమడుంప చేస్తామని, సభ్యులు తమపై ఉంచిన నమ్మకాన్ని వ మ్ము చేయకుండా సమాజ అభివృద్ధిలో సంఘం కీలకంగా ఉండేలా పని చేస్తామని ఈ సందర్భంగా సభ్యులు తెలిపారు

## భారత్ బౌలింగ్ లో మార్పు

ముంబై, ఫిబ్రవరి 5, భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ పోరు ప్రారంభమైంది. దాదాపు ఆరునెలల తర్వాత మరో వన్డే సిరీస్ ను టీమిండియా ఆడుతోంది. గతేడాది శ్రీలంకతో ఆడిన తర్వాత తొలిసారిగా భారత్ వన్డేలు ఆడబోతంది. నాగపూర్ లో జరుగుతున్న తొలి వన్డేలో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. దీంతో భారత్ బౌలింగ్ చేయనుంది. టీ20 జట్టుతో పోలిస్తే వన్డే జట్టులో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. కొత్త కెప్టెన్, కొత్త ఓపెనర్లు, కొత్త మిడిలార్డర్ తో భారత్ ఫ్రెష్ గా కనిపిస్తోంది. ఈ మ్యాచ్ లో నెగ్గి మూడు వన్డేల సిరీస్ లో శుభారంభం చేయాలని భావిస్తోంది. భారత జట్టులో రోహిత్, శుభమాన్ గిల్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ తదితర స్టార్లతో బలంగా కనిపిస్తోంది. గాయం కారణంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్ ఆడటం లేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్, పేసర్ హర్షిత్ రాణా డెబ్యూ చేశారు. ఇక ఇంగ్లాండ్ జట్టులో వెటరన్ స్టార్ జో రూట్ జట్టులోకి వచ్చాడు. బ్యాటింగ్ కు స్వర్గధామంగా పిచ్ ను రూపొందించారు. రాత్రి పూట మంచు కురుస్తుందని అంచనా ఉంది. ఇక ఈ మ్యాచ్ లో భారత్ తరపున ఇద్దరు ఆటగాళ్లు డెబ్యూ చేయనున్నారు. ఇప్పటికే టెస్టులు, టీ20లు ఆడిన యశస్వి జైస్వాల్ వన్డేల్లో అరంగేట్రం చేయబోతున్నాడు. కెప్టెన్ రోహిత్ తో కలిసి తను ఓపెనింగ్ చేయబోతున్నాడు. తర్వాత శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలతో బ్యాటింగ్ బాగా పటిష్టంగా కనిపిస్తోంది. ఇక బౌలింగ్ విభాగంలో పేసర్ హర్షిత్ రాణా కూడా డెబ్యూ చేశాడు. వెటరన్ పేసర్ మహ్మద్ షమితో కలిసి తను కొత్త బంతిని పంచుకోనున్నాడు. స్పెషలిస్టు స్పిన్నర్ గా కుల్దీప్ యాదవ్ గా ఆడుతున్నాడు. టీ20 సిరీస్ లో అద్భుతంగా రాణించిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్క్వాడ్ లోకి వచ్చినా, తుది జట్టులో స్థానం సంపాదించుకోలేకపోయాడు. ఇక స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మోకాలి గాయంతో ఈ మ్యాచ్ కు దూరమయ్యాడు.

# ఆరు లేదు,,ఏడు రాదు

విజయవాడ, ఫిబ్రవరి 6, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా హామీల అమలు చేయలేకపోతున్నారని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారంటీ అని ప్రచారం చేశారని ఇప్పుడు అది బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అన్నట్టు మారిందని ఎద్దేవా చేశారు. ఇంటింటికీ వెళ్లి పథకాలు ఇస్తామని ఊదరగొట్టారని బాండ్లు కూడా ఇచ్చారని అన్నారు. అవన్నీ ఇప్పుడు ఏమయ్యాయని ప్రశ్నించారు. అప్పుల విషయంలో కూటమి ప్రభుత్వం కొత్త రికార్డులు సృష్టించిందన్నారు జగన్. అమరావతి పేరుతో 52 వేల కోట్లు అప్పులు చేశారని అన్నారు. ఇప్పుడు తీసుకొచ్చినవే కాకుండా తీసుకురాబోతున్న అప్పులు కలుపుకుంటే లక్షా 45వేల కోట్ల పైమాటే అన్నారు. ఇంత అప్పులు తీసుకొచ్చి పేదలకు ఏమైనా బటన్ నొక్కారా అని ప్రశ్నించారు. గతంలో తాము అమలు చేసిన పథకాలు ఏమైనా కొనసాగుతున్నాయా అని నిలదీశారు. సూపర్ 6 లేదు సూపర్ 7 లేవని అన్నారు. ఇంకా జగన్ ఏమన్నారంటే" హామీలకు గ్యారంటీ అంటూ బాండ్లు కూడా పంచారు. అమలు చేయలేకపోతే చొక్కాపట్టుకోండని అన్నారు. నిలదీయమని చెప్పారు. ఇప్పుడు మీరు ఇచ్చిన బాండ్‌లు ఏమయ్యాయి. ఎవరి చొక్కా పట్టుకోవాలి. 9 నెలల కాలంలో చంద్రబాబు పాలనలో చూస్తున్నది ఇది. మరోవైపు చూస్తే రాష్ట్రానికి చెందిన అప్పులు 9నెలల కాలంలోనే బడ్జెటరీ అప్పులే 80,825కోట్లు. ఇవి కాకుండా అమరావతి పేరు చెప్పి ఇప్పటికే తెచ్చిన అప్పులు, తేబోతున్న అప్పులు 52 వేల కోట్లలు. అన్నీ కలిపితే ఏకంగా లక్షా 45 వేల కోట్ల పైమాటే. ఇది నిజంగా రికార్డే. ఇన్ని అప్పులు చేసినా పేదలకు ఏమైనా బటన్ నొక్కారా. సూపర్ 6 పథకాలు ఇచ్చారు. అందరూ ఆలోచన చేయాలి. గతంలో మా ప్రభుత్వం పెట్టిన పథకాలు ఏమైనా కొనసాగించారా. అమ్మఒడి పాయే, రైతభరోసా పాయే, వసతి దీవెన పాయే, విద్యాదీవెన అరకొర, చేయూత లేదు ఆసరా లేదు. సున్న వడ్డీ, ఆరోగ్య శ్రీ ఎగనామమే.ఇలా గతంలో ఉన్న పథకాలన్నీ కూడా పాయే, పిల్లలకు ట్యాబ్‌లు ఇచ్చే కార్యక్రమం పాయే. లక్షా 45 వేల కోట్ల రూపాయల అప్పులు ఎవరు జేబులోకి పోతున్నాయి.

9 నెలల కాలంలో కొత్త ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవు కానీ, వలంటీర్ ఉద్యోగాలు తీసేశారు. 18 వేల మంది బ్రేవరీస్ కార్పొరేషన్‌లో ఉద్యోగాలు పాయే, ఫైబర్, వైద్యారోగ్యశాఖ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఇలా వేల సంఖ్యలో ఉద్యోగాలు తీసేశారు. సచివాలయాల్లో పని చేస్తున్న వారిని డిస్‌లొకేట్ చేసి ఇతర విభాగాల్లో సర్దుబాటు చేస్తున్నారు. వలంటీర్లను ఎలా మోసం చేశారో చూశాం. పదివేలు అన్నారు పూర్తిగా వారిని తొలగించారు. ఉద్యోగస్తులలను కూడా మోసం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్ అన్నారు. ఇంత వరకు రూపాయి ఇచ్చింది లేదు. మెరుగైనా పీఆర్సీ అన్నారు. ఉన్న పీఆర్సీ చైర్మన్‌ను రాజీనామా చేయించారు. కొత్తది వేయలేదు. మొదటి నెల 1తేదీని జీతాలు ఇచ్చారు. మిగతా నెలల్లో ఇవ్వడం లేదు. డీఏలు పెండింగ్, ఇతర అలెవెన్స్‌లు పెండింగ్. ఉద్యోగుల డబ్బులు కూడా తానే వాడుకుంటున్నారు. ఇవాళ రాష్ట్రంలో జరుగుతోంది ఇది. ఆర్థిక విధ్వంసం అంటే ఇది. ఏపీని సుస్థిర రాష్ట్రంగా మార్చేందుకు పోర్టులను అభివృద్ధి చేశాం. నాలుగు పోర్టులను కట్టడం జరిగింది. రామయ్యపట్నం 80 శాతం పూర్తి అయింది. మూలపేట, మచిలీపట్నం పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పది పిషింగ్ హార్బర్లు పనులు జరుగుతున్నాయి. భవిష్యత్‌లో వీటి విలువ లక్షల కోట్లు. ఇలాంటివి స్కామ్‌లు చేస్తూ అమ్మకానికి పెట్టారు. ఆర్థిక టై అప్‌లు చేసి ఉంచాం. డబ్బులు డ్రా చేసుకొని పోర్టులు పూర్తి చేయచ్చు. 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేశాం. దీని వల్ల పేదల జీవితాలు మెరుగుపడతాయి. ఆ మెడికల్ కాలేజీలను తమ వాళ్లకు అమ్మేయబోతోంది. కేంద్రం మెడికల్ సీట్లు ఇస్తామంటే వద్దని లేఖ రాసిన ప్రభుత్వం ఏపీ. చంద్రబాబు దృష్టిలో సంపద దృష్టి అంటే తన వాళ్ల ఆస్తులు పెంచుకోవడమే.. ఇవాళ రాష్ట్రంలో జరగని స్కామ్ లేదు. ఇసుక స్కామ్, ఉచితమని చెప్పి గతం కంటే డబుల్ రేట్‌కు అమ్ముతున్నారు. ప్రభుత్వ రంగంలో నడిచే మద్యం షాపులను ప్రవేటికరణ చేశారు. ఇదే కారణంలో కేజ్రీవాల్‌ను జైల్లో పెట్టారు. తన వాళ్లకు షాపులన్నీ ఇప్పించుకున్నారు. అవి ఎలా జరిగాయో అందరికీ తెలుసు. మళ్లీ ఎమ్మెల్యేలు బెల్ట్ షాపులకు వేలం పిలుస్తున్నారు. చంద్రబాబు, చిన్నబాబు ఆధ్వర్యంలో స్కామ్‌లు నడిపిస్తున్నారు.. ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్‌లు ఉన్నాయి. ప్రతి నియోజకవర్గంలో ఏదైనా వ్యాపారం నడవాలంటే ఎమ్మెల్యేకు ఎంతోకొంత ఇస్తే సాగేది. ఆయన పెద్దబాబుకు, చిన్నబాబుకు, దత్తపుత్రుడికి సమర్పించుకుంటున్నారు. పది శాతం మొబలైజేషన్ ఇస్తున్నారు. అందులో 8 శాతం తీసుకుంటున్నారు. మా హయాంలో జ్యుడీషియల్ ప్రివ్యూకు వెళ్లేవాళ్లం. రివర్స్ టెండర్ల ప్రక్రియ కూడా రద్దు చేశారు. ఇవన్నీ చేస్తున్నారు కాబట్టే సంపద సృష్టి జరగడం లేదు. చంద్రబాబును కృశ్చన్ చేస్తారని రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తున్నారు. ఎవరైనా అడిగితే చాలా వాళ్లనను హింసిస్తున్నారు. చీటింగ్‌లో పీహెచ్‌డీ తీసుకున్నచంద్రబాబు నటన ఏ స్థాయిలో ఉంటుంది అంటే తాను ఇచ్చిన హామీలను తానే ఎగ్గొట్టి బాధగా ఉంటుందని అంటారు. ఇవన్నీ ఎన్నికల ప్రచారంలో చెప్పాను. చెప్పినా ప్రజలు పొరపాటు పడ్డారు. ఇప్పుడు బాధపడుతున్నారు. మోసం చేసే పద్ధతిలో మెల్లిగా ప్రజల్లోకి ఎక్కిస్తున్నారు." అని జగన్ అన్నారు.

### రాచకొండ కమిషనరేట్ పరిధిలో మూడు కోట్లు విలువచేసి 1016 మొబైల్ ఫోన్స్ రికవరీ చేసిన పోలీసులు

రాచకొండ కమిస్నరేట్ పరిధిలో నెల రోజులలో సీఆఐఆర్ పోర్టల్ ద్వారా సుమారు 1400 మొబైల్ ఫోన్స్ రికవరీ చేసినట్లు రాచకొండ సిపి సుధీర్ బాబు తెలిపారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే అఇఎఖీ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా మొబైల్ లొకేషన్ ట్రేస్ చేసి వాటిని రికవరీ చేయడం జరుగుతుందని సుధీర్ బాబు తెలిపారు. మొబైల్ రికవరీ చేయడం కోసం కమిస్నరేట్ పరిధిలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ బి నగర్ 655 , మల్కాజిగిరి 290 , భువనగిరి 71 రికవర్ చేసినట్లు సిపి తెలిపారు.

## అసెంబ్లీకి రాను...ఏం చేసుకుంటారో చేసుకోండి

విజయవాడ, ఫిబ్రవరి 6, కూటమి ప్రభుత్వం హయాంలో అప్పులు పెరుగుతున్నాయే తప్ప ప్రజలకు జరిగిన మేలు ఏం లేదని చెబుతూ ప్రెస్‌మీట్ పెట్టిన జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు చేస్తున్న అప్పులు, తప్పులు కారణంగా రాష్ట్రం ప్రతిష్ట దిగజారుతుందని అన్నారు. ఈ అప్పులతో తన సంపద పెంచుకుంటున్న చంద్రబాబు ప్రజలను గాలికి వదిలేశారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తికి మళ్లీ ప్రజలు ఎందుకు ఓటు వేస్తారని ప్రశ్నించారు. అందుకే తాము అధికారంలోకి వస్తున్నామని చెప్పానని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేకపోయానని ఈసారి కచ్చితంగా కార్యకర్తలనను పట్టించుకుంటామని జగన్ హామీ ఇచ్చారు. వారిని చంద్రబాబు పెడుతున్న బాధలు చూసిన తర్వాత అండగా ఉండాలని నిర్ణయించామన్నారు. ఎలాంటి తప్పులు లేకపోయిన వారిపై కేసులు పెట్టి జైల్లో పెడుతున్న వారితో కార్యకర్తలకు సెల్యూట్ చేయించడంలో తప్పేముందని ప్రశ్నించారు. అలా చేయకుండా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మధ్య కాలంలో పార్టీ మారుతున్న వారిపై అడిగిన ప్రశ్నకు జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సాయి రెడ్డి కావచ్చు వెళ్లిపోయిన వాళ్లు కావచ్చు. వెళ్లబోయే వాళ్లు కావచ్చు. ఎవరికైనా వ్యక్తిత్వం ముఖ్యమని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరింపులు, ప్రలోభాలు కామన్‌గా ఉంటాయని వాటికి నిలబడిన వాళ్లనే ప్రజలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. అలా కాకుండా వాటికి భయపడి వెళ్లిపోయిన వాళ్లను పట్టించుకోరని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓపిక అవసరమని అన్నారు జగన్. ఇలా దేనికో ఒకదానికి లొంగిపోయి పార్టీలు వీడితే గౌరవం ఉంటుందా అని ప్రశ్నించారు. క్యారెక్టర్, క్రెడిబిలిటీ ఉండాలని అన్నారు. ఐదేళ్లు కళ్లు మూసుకుంటే గడిచిపోతాయని తర్వాత మంచి రోజులు వస్తాయన్నారు. కచ్చితంగా ఈ ప్రభుత్వం పోతుందని ధీమా వ్యక్తం చేశారు.

అసెంబ్లీకి వెళ్లకపోతే ఏం చేసుకుంటారో చేసుకోండి

అసెంబ్లీలో ఉన్నవి రెండు పార్టీలేనని ఒకటి అధికార పక్షం రెండోది ప్రతిపక్షం. ప్రతిపక్షంలో ఉన్నది ఒకటే పార్టీ. అలాంటి పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు జగన్. ఈ వివాదం కోర్టులో ఉందని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చినా స్పందించడం లేదని అన్నారు. ముందు ఆయన స్పందిస్తే తమ నిర్ణయం చెబుతామని అన్నారు. సభలో తగినంత సమయం ఇవ్వబోరని అందుకే వెళ్లడం లేదని అన్నారు. ప్రెస్‌మీట్‌లో కావాల్సినంత టైం ఉన్నది కాబట్టే పూర్తి వివరాలు ప్రజల ముందు ఉంచామని అన్నారు. 9 నెలల పాటు జరిగిన తప్పులు ప్రజల ముందు ఉంచామని వాటిపై అటు నుంచి సమాధానం చెప్పాలని అన్నారు. ఇలాంటి అంశాలపై చర్చలు జరగాలంటే ఎదురెదురుగా ఉంటేనే సాధ్యం అవుతుందని అనుకోవద్దని అన్నార జగన్. అసెంబ్లీకి వెళ్లకపోతే వేటు వేస్తారు కదా అన్న మాటకు ఏం చేసుకుంటారో చేసుకోమని అన్నారు జగన్. తాము అసెంబ్లీని బహిష్కరించడం లేదని వాళ్లే రావద్దని చెబుతున్నారని కొత్త పాయింట్ తీసుకొచ్చారు.

# అన్యమత ఉద్యోగస్తులకు బై బై..

తిరుమల, ఫిబ్రవరి6, అన్యమత ఉద్యోగులపై టీటీడీ చర్యలు ప్రారంభించింది. పద్దెనిమిది మందిని బదిలీ చేస్తూ నిర్ణయంతీసుకున్నారు. టీటీడీ మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ అయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్, టీటీడీ అనుబంధ విద్యాసంస్థల్లోని లెక్చరర్లు, వసతి గృహ వార్డెన్లు, తదితరులు మొత్తం 18 మందిని బదిలీ చేశారు.టీటీడీలో ఉన్నత స్థాయిలో అన్యమతాలకు చెందిన వారు ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొండపై మాంసాహారం, గంజాయి, మద్యం దొరుకుతున్నాయని, దీనివల్ల తిరుమల క్షేత్రం పవిత్రత దెబ్బతింటోందని, అన్యమత ప్రచారం చాపకింద నీరులా విస్తరిస్తోందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన వెంటనే అన్య మత ఉద్యోగుల్ని బదిలీ చేస్తామని ప్రకటించారు. వెంటనే ఇతర మతాలకు చెందిన వారి వివరాల్ని సేకరించారు.ఇప్పుడు టీటీడీలో పని చేస్తూ అన్యమత ప్రచారం చేస్తూ తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్న వారిని గుర్తించి 69 మందితో కూడిన ఓ జాబితాను టీటీడీ రూపొందించింది. వీరిలో టీటీడీ ఉద్యోగులతో పాటు రిటైర్ అయిన ఉద్యోగులు కూడా వున్నట్టు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు గుర్తించారు. దీంతో ఉద్యోగులను బదిలీ చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ప్రస్తుతం మరో 300 మంది అన్యమతస్తులు వివిధ విభాగాల్లో పని చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. నేరుగా క్రైస్తవులు గా ఉన్న వారిని గుర్తించడం సులువే కానీ మతం మారిన వారిని గుర్తించడం టీటీడీ వర్గాలకు సవాల్ గా మారింది. మతం మారిన వారు గుట్టుగా అన్యమత ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. శ్రీవారి ఆదాయాన్ని జీతంగా తీసుకుంటూ శ్రీవారిపై నమ్మకం లేకుండా వ్యవహరించే వారిని పట్టుకోవడం పెద్ద టాస్క్ గా మారింది. గతంలో చీఫ్ సెక్రటరిగా ఎల్వీ సుబ్రహ్మణ్యం ఉన్నప్పుడు ఆయన అనుమానం ఉన్న ఉద్యోగుల ఇంటికి నేరుగా వెళ్లి పరిశీలన చేసేవారు. అప్పట్లో పలువురు ఇలా మతం మారిన ఉద్యోగుల్ని పట్టుకున్నవారు. తర్వాత ఆయన హఠాత్తుగా బదిలీ అయ్యారు. నవంబర్ 18, 2024 టీటీడీ బోర్డు తీర్మానం, ఎండోమెంట్ యాక్ట్ 1060, 1989 ప్రకారం హిందూమత సంప్రదాయాన్ని అనుసరిస్తామని ప్రమాణం చేసి టీటీడీలో ఉద్యోగం పొందిన కొందరు ఉద్యోగులు నేడు అన్యమతాన్ని అభ్యసిస్తూ? భక్తుల మనోభావాలను, టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్నారని టీటీడీ బోర్డు ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. హిందూ మతేతర కార్యక్రమాల్లో పాల్గొంటూనే, టీటీడీ ఉత్సవాల్లోనూ పాల్గొంటే ఇక కఠిన చర్యలు తీసుకుంటారు. అన్యమత ఉద్యోగుల్లో ఎవరైనా తిరుమల, టీటీడీ అనుబంధ ఆలయాల్లో, ఆలయ అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్నట్లయితే వెంటనే బదిలిలో చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై సదరు ఉద్యోగులను టీటీడీ ఆలయాల్లో ఉత్సవాలు, ఊరేగింపులు ఇతర హిందూ కార్యక్రమాల విధులకు నియమించకూడదని ఆదేశించారు. అన్యమత ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు బదిలీ లేదా విఆర్ఎస్ ఇచ్చి బయటకు పంపాలని ఇటీవల టీటీడీ బోర్డు తీర్మానం చేసింది.

## తండేల్ పై వివాదం

విశాఖపట్నం ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్న తండేల్ మూవీ మరో వివాదం చుట్టుకుంది.మత్స్యకారుల జీవితం ఆధారంగా మూవీ తెరకెక్కబోతున్న సమయంలో కల్పితాలను చిత్రీకరించి మత్స్యకారుల మనోబావాలను దెబ్బతీశారంటూ విశాఖలో మత్స్యకారులు నిరసనకు దిగారు.యూత్ ఫుల్ లవ్ స్టోరీగా చిత్ర నిర్మాణం పూర్తి చేసుకున్న మూవీలో వాస్తవాలను కాకుండా కల్పితాలను చూపించేలా మూవీ యూనిట్ ప్రయత్నించిందని,దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మత్స్యకార నాయుడు జానకిరాం మండిపడ్డారు.మూవీని తిలకించిన అనంతరం దీనిపై మరోసారి స్పందిస్తామని,చిత్ర నిర్మాణ సంస్థలు వాస్తవాలను చూపించాలని,కానీ కమర్షియల్ హిట్ కోసం మనోబావాలను దెబ్బతీసేలా వ్యవహరించకూడదని అన్నారు.

## ఏఆర్ ఎస్సై ఆత్మహత్య

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రాలో ఏఆర్ ఎస్సై స్వర్ణపాక లక్ష్మీ నర్సు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రస్తుతం తను ఉండే నివాసంలోనే ఉరి వేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం పోలీస్ స్టేషన్లో ఏఆర్ ఎస్సైగా పనిచేస్తున్న స్వర్ణపాక లక్ష్మీ నర్సు స్వస్థలం అదే జిల్లా ఇల్లందు మండలం మాణిక్యపురం.మృతుడి భార్య సునీత గోవిందరావుపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు చెబుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్

విజయవాడ, ఫిబ్రవరి 6, ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉదయం 11 గంటలకు చంద్రబాబు అధ్యక్షత సమావేశమైన ఏపీ మంత్రిమండలి వివిధ అంశాలపై చర్చించింది. వచ్చే బడ్జెట్ సమావేశాలు, అమలులోకి తీసుకురాబోతున్న పథకాలపై కూడా చర్చించింది. ఈ సమావేశంలోనే నామినేటెడ్ పదవుల అంశంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ కేబినెట్ నిర్ణయించింది. అందులో భాగంగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. దీనిపై కేబినెట్‌లో చర్చించి మంత్రులు ఆమోద ముద్ర వేశారు. దీంతోపాటు మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన రూ.44,776 కోట్ల పారిశ్రామిక ప్రతిపాదనలకు మంత్రిమండలి ఓకే చెప్పింది. పంప్డ్ స్టోరేజి, సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై కూడా చర్చ జరుగుతోంది. సవరించిన రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా కేబినెట్ ఆమోదించింది. ఉగాది నుంచి పీ4 విధానం అమలు అంశంపై కూడా మంత్రిమండలి చర్చించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై కూడా చర్చ జరుగుతోంది.

## దారిలో పెట్టాల్సిందే పోయి ఉపాధ్యాయులు దారి తప్పి కామకీచకులుగా మారారు

## ఎనిమిదో తరగతి విద్యార్థినిపై టీచర్లు అత్యాచారం

చెన్నై ఫిబ్రవరి 6 తప్పు దారిపట్టిన విద్యార్థులను సరైన దారిలో పెట్టాల్సిందే పోయి ఓ ఉపాధ్యాయులు దారి తప్పి కామకీచకులుగా మారారు. విద్యాబుద్ధులు నేర్పి భావి పౌరులను ఉత్తములుగా తీర్చిదిద్దాల్సిన గురువులు దారి తప్పారు. ఎనిమిదో తరగతి విద్యార్థినిపై టీచర్లు అత్యాచారం చేశారు. దీంతో బాలిక గర్భం దాల్చింది. ఈ సంఘటన తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం? కృష్ణగిరి మండలంలోని ఓ గ్రామంలో 13 ఏళ్ల బాలిక ఎనిమిదో తరగతి చదువుతోంది. అదే పాఠశాలలో చదువుచెబుతున్న ముగ్గురు ఉపాధ్యాయులు బాలికపై కన్నేశారు. ముగ్గురు ఉపాధ్యాయులు బాలికపై అత్యాచారం చేశారు.తరువాత బాలిక నెల రోజుల నుంచి బడికి రాకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు వాళ్ల ఇంటికి వెళ్లాడు. తన కూతురు గర్భం దాల్చిందని తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడికి చెప్పడంతో షాక్‌కు గురయ్యాడు. అబార్షన్ చేయించడానికవ వెళ్తున్నామని చెప్పాడు. వెంటనే ప్రధానోపాధ్యాయుడు బాలల భద్రతా అధికారులకు సమాచారం ఇచ్చాడు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com